# అన్నమయ్య
# శృంగార సంకీర్తనల్లో స్త్రీధర్మాలు

## The Moral Values of Woman in the Musical Compositions of Annamayya

డా. పొన్నా లీలావతమ్మ
ఎం. ఎ., పిహెచ్. డి.

Acc no 19631

పొన్నా పబ్లికేషన్స్
పానకం - 517 503
1994

అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు

పొన్నా పబ్లికేషన్స్ - 8

ప్రథమ ముద్రణ - 1994

ప్రతులు - 1000

వెల రూ. 40/-

894.8131
PON

అన్ని హక్కులు రచయితవి

ప్రతులకు :


పి. పార్వతి
పానకం గ్రామం – 517 503
తిరుచానూరు (వయా)
తిరుపతి (మండలం)
చిత్తూరు జిల్లా

డా. పొన్నా లీలావతమ్మ
లెక్చరర్
దేశి సాహిత్యశాఖ
తెలుగు విశ్వవిద్యాలయం
రాజమండ్రి ప్రాంగణం
బొమ్మూరు – 533 124

ముద్రణ :
మణికంఠ కళా ప్రింటర్స్ & బైండర్స్
రాజేంద్రనగర్,
రాజమండ్రి - 3.

ముఖపత్ర చిత్రణ : శ్రీ దత్

ముఖపత్ర ముద్రణ :
బాక్స్ ప్రెస్
రాజమండ్రి.



Acc
19

THIS BOOK IS PUBLISHED WITH THE FINANCIAL ASSISTANCE OF TIRUMALA TIRUPATHI DEVASTHANAMAS UNDER THE SCHEME " AID TO PUBLISH RELIGIOUS BOOKS "

# అంకితం



ఏ దైవం ఊహా తెలిసింది మొదలు
ఊపిరై నిలిచాడో

ఏ దైవం తనను మరచినా విడువక
వెన్నంటి ఉంటాడో

ఏ దైవం కర్మపాశాలను ఛేదించి
దుఃఖ విదూరం చేస్తాడో

ఏ దైవం దిక్కులన్నీ కూలినప్పుడు
తుది దిక్కై మిగులుతాడో

అట్టి దైవానికి
కోమల నీల సుందర గాత్రునికి
రాజీవ నేత్రునికి
రాఘవునికి......

# విన్నపం

మన ఆంధ్రదేశంలో రాయలసీమ ప్రాంతంలో ఒక దివ్య రత్నమై ప్రభవించిన పదకవితా పితామహుడు ఆచార్య తాళ్ళపాక అన్నమయ్యనుగూర్చి తెలియని తెలుగు వారెవ్వరు ఉండరు. కలి పాపహరణుడైన శ్రీ వేంకటరమణుని నందకావతారమైన అన్నమయ్యస్వామి అనుగ్రహంతో ముప్పైరెండువేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు రచించి ఆ స్వామికే అంకితమిచ్చిన సుకృతి.

పదిహేనవ శతాబ్దంలో అన్నమయ్య రచించిన సంకీర్తనలను అతని కుమారుడు, మనుమలు రాగిరేకులపై లిఖింపజేసి తిరుమల శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలోను, ఆ ప్రాంతంలోని వైష్ణవ పుణ్య క్షేత్రాల్లోను పాతిపెట్టారు. అంతవరకు నిధులవలె భూనిక్షిప్తమై వున్న అన్నమయ్య సంకీర్తనలు ఇంతకాలానికి దైవసంకల్పవల్ల, తిరుమల తిరుపతి దేవస్థానం వారి సేవా భాగ్యంవల్ల, అవిరళకృషివల్ల వెలుగులోకి వచ్చాయి. తత్ఫలితంగా నేడు అన్నమయ్యకీర్తి, సంకీర్తనల గానలహరి, సంకీర్తనల సాహిత్యామృత ఝరి ఒక్క రాష్ట్ర స్థాయిలో నేగాక, దేశవిదేశాల్లో కూడా బహుముఖాలుగా ప్రసరిస్తోంది.

అన్నమయ్య సంకీర్తనల్లోని భక్తి సంగీత విశేషాలకు, లోక హితబోధలకు, అద్భుత శృంగార వర్ణనలకు ముగ్ధులైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖ మాజీ అధ్యక్షులు, మాజీ ప్రిన్సిపాల్, మాజీ వైస్ చాన్సిలర్, దయాహృదయులు కీ. శే. ఆచార్య జి. యన్. రెడ్డిగారు మొట్టమొదటగా 1977 సం॥ నుండి 1979 సం॥ వరకు మూడు సంవత్సరాలు అన్నమయ్య

శృంగార సంకీర్తనల-12వ సంపుటాన్ని ఎం. ఎ. విద్యార్థులకు ఐచ్ఛిక పాఠ్యాంశంగా నిర్ణయించారు. అప్పటి నుండి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోను, ఆ తర్వాత దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లోను అన్నమయ్య సంకీర్తనల్లో వివిధాంశాల్లో విరివిగా పరిశోధనలు జరుగుతున్నాయి.

1980-83 లో అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ పణితులు అనే అంశంపై పద్యపద సాహిత్యాల్లో, వివిధ భాషల్లో పరిశోధనా నిష్ణాతులు, వాత్సల్యహృదయులు అయిన ఆచార్య కె. సర్వోత్తమరావుగారి పర్యవేక్షణలో పరిశోధన చేస్తున్న రోజుల్లో శృంగార సంకీర్తనలను చదువుతున్నప్పుడు అందులో గుట్టుతో నుండుటే మేలు గుణవంతురాలికి, ఆడుదనము అంగడి వేయదగునా, స్త్రీకి సిగ్గేసింగారము వంటి నీతులు కొన్ని నాకు కనిపించాయి. అప్పుడే వీటిని శోధించి, విశ్లేషించి ఒక్కచోట చేర్చితే స్త్రీ జాతికి ఉపయోగకరంగా ఉంటుందనే భావన నాకు కల్గింది. అందువల్ల ఈ అంశాన్ని ప్రాజెక్ట్‌వర్కుగా చేపట్టడం జరిగింది.

అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనల్లో వైరాగ్య భక్తి తత్త్వాన్ని, శృంగార సంకీర్తనల్లో మధుర భక్తితత్త్వాన్ని ప్రతిపాదించాడు. సాధారణంగా వైరాగ్య భక్తి మార్గాన్ని జ్ఞానులు, విబుధులు మాత్రమే అనుసరిస్తారు. సామాన్య ప్రజలు, శృంగార రసప్రియులు వైరాగ్య భక్తి మార్గాన్ని ఇష్టపడరు. రాధ, గోపికలు, గోదాదేవి, మీరా మొదలైన భక్తురాండ్రు కూడా ఈ మధుర భక్తి మార్గంలోనే పరమాత్మను ఆరాధించి తరించారు. అన్నమయ్య ప్రజల మనస్తత్త్వాల్ని బాగా అవగాహన చేసుకొన్న సహృదయుడు జ్ఞాని, మనస్తత్త్వవేత్త. కాబట్టి ప్రజలందరు సమాదరించే మధుర భక్తి ధోరణిలో శృంగార సంకీర్తనలనే ఎక్కువగా రచించాడు. ఈ

శృంగార సంకీర్తనల్లో దివ్య నాయికా నాయికులు లక్ష్మీనారాయణులు. కొన్ని సంకీర్తనల్లో అలమేల్మంగా శ్రీనివాసులు. వీరి అందచందాలు, సంయోగ వియోగాలు, ప్రణయకలహాలు, అలకలు, సాధింపులు, చెలికత్తెల ఉపచారాలు, ఊరడింపులు, పరిహాసాలు, నీతిబోధలు, సూచనలు ఈ శృంగార సంకీర్తనల్లో సామాన్య మానవులకు వలె ద్యోతకమవుతాయి.

వైష్ణవ మధుర భక్తి సంప్రదాయం ప్రకారం 'పుమాన్ విష్ణురితిఖ్యాతః స్త్రీ ప్రాయమితరం జగత్' అన్నట్లు భగవంతు డొక్కడే పురుషుడు. తక్కిన లోకమంతా స్త్రీ ప్రాయమే. ప్రకృతికి లోబడక అతీతంగా వుండేవాడు ఒక్క పరమాత్ముడే. ప్రకృతికి లోబడి బ్రతికే జీవ జాలమంతా స్త్రీ ప్రాయమని అర్థం. భక్తునికి భగవంతునికి లేదా ప్రకృతికి పరమాత్మునికి మధ్య ప్రేయసీ ప్రియ సంబంధం కల్పించి చెప్పడం ఇందులో కనిపిస్తుంది. అన్నమయ్య కూడా ఒక్కోసారి తానే ప్రేయసిగామారి పరమాత్మకోసం పరితపించడం కనిపిస్తోంది. ఒక్కోసారి తానే చెలికత్తెగామారి నాయికా నాయకుల్లో ఎవరిలో దోషాలు కనిపిస్తే వారిని దండించి నీతులు చెప్పడం, అలకపోగొట్టడం, నాయికా నాయకులను ఐక్యం చేయడం కనిపిస్తుంది. ఈ శృంగార సంకీర్తనల్లో చెలికత్తె నాయికకు చేసిన హితబోధలను మాత్రమే గ్రహించడం జరిగింది.

అన్నమయ్య శృంగార సంకీర్తనలో పక్క అప్పల నరసయ్య కుమారీశతకంలో స్త్రీలకు బోధించిన సనాతన ధర్మాలు, మనుధర్మ శాస్త్రంలో చెప్పబడిన స్త్రీ ధర్మాలు మొదలైనవాటితో పాటు ఆధునిక సంఘ సంస్కర్తలు ప్రతిపాదించిన స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ ప్రాముఖ్యం, స్త్రీ విముక్తి మొదలైన అభ్యుదయ

భావాలు కూడా ఉన్నాయి. పొలతులు జీవులే పురుషులు జీవులే, ఆటది రాజ్యమేలితే మంచిదేకాదా వంటి ఈ నాటి స్త్రీవాద దృక్ప థంతో కూడిన అంశాలు ఉండటం విశేషం. ప్రస్తుతం అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో కనిపించే సనాతన ధర్మాల్ని పేర్కొనడం జరిగింది.

ఈ గ్రంథంలోని స్త్రీ నీతులు వర్ణాశ్రమ ధర్మాలు పాటించే ఆనాటి సమాజంలోని స్త్రీలకు పూర్తిగా యోగ్యమైనవేకానీ, కాలానుగుణంగా వేషభాషల్లో, ఆచారవ్యవహారాల్లో, మనస్తత్వాల్లో మార్పు చెందుతూ వస్తున్న నేటి సమాజంలోని అధునాతన నాగరిక స్త్రీలకు, ప్రగతిపథంలో పయనించే ప్రమదలకు పూర్తిగా ఆచరణీయమైనవికావు. అయినా స్త్రీ ఎంత చదువుకున్నా, ఎన్ని పదవులు ఏలినా, రాజ్యాలు పాలించినా, ఎన్ని ఘనకార్యాలు సాధించినా మౌలికమైన స్త్రీత్వంలో మాత్రం మార్పురాదు కదా. కాబట్టి స్త్రీకి విద్య, కళలు, క్రీడలు, కర్తవ్యం మొదలైన అభ్యాస, ప్రదర్శనల్లో తప్ప మిగతా విషయాల్లో సిగ్గు, బిడియం, అణకువ, ప్రియవాక్కు, ఓర్పు, దయవంటి సుగుణాలే సొగసైన సువర్ణాభరణాలు. ఇలాంటి సద్గుణాభరణాలలో ప్రకాశించే స్త్రీలకే ఎన్ని కాలాలు మారినా సమాజంలో శాశ్వతంగా గౌరవం నిలుస్తుంది.

ఈనాటి స్త్రీకి పాతకాలపు గుణగణాలు వుండనవసరం లేదని, అభ్యుదయమే ముఖ్యమని తమ రచనల్లో, ఉపన్యాసాల్లో నీతులు చెప్పే కొందరు పురుషులు కూడా తమ ఆచరణ వరకు వచ్చే సరికి ఇలాంటి గుణగణాలున్న స్త్రీలనే గౌరవించడం, తమకు భార్యలుగా కావాలని కోరుకోవడం గమనిస్తుంటాం. మాట, మనసు, చేష్ట ఒకదానికొకటి పొంతన లేకుండా ప్రవర్తించడం ఈ రోజుల్లో వింతేమీకాదు. కాబట్టి అన్నమయ్య ఆనాడు శృంగార సంకీర్తనల్లో

నాయికా పరంగా పొందుపరచిన హితోక్తులు నేటి స్త్రీలకు కూడా ఉపయోగపడతాయి. అవసరమైనంత వరకు వాటిని గ్రహించి ఆచరించవచ్చు. ఆచరణకు వీలుపడని వాటిని చదివి ఆనందించవచ్చు. అంతరార్థంగా చూస్తే ఇదంతా * క్షుడికి భగవంతునికి మధ్య సాగే అవ్యాజ అనుబంధంగా గుర్తించవచ్చు.

1988 లో 'అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు' అనే అంశాన్ని ప్రాజెక్ట్ వర్కుగా చేపట్టడానికి నిండు మనస్సుతో సంప్రీతులై సమ్మతించి, తమ అమూల్యమైన దీవెన లందించి ఎప్పుడూ చిరునవ్వుతో పలకరిస్తూ వినయ సౌశీల్యాలను ప్రశంసిస్తూ ప్రోత్సాహపరచిన తెలుగు విశ్వవిద్యాలయం, తొలి సాహిత్య పీఠాధిపతి, సుప్రసిద్ధ పండిత పరిశోధకులు, వాగ్మి, భక్తి హృదయులు, సౌజన్యమూర్తులు, ప్రస్తుతం జ్యోతిష్యశాఖాచార్యులుగా పనిచేస్తున్న ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారికి,

ఈ పరిశోధన చేపట్టడానికి తమ ఆమోదం తెల్పిన అవిరళ సాహితీ పరిశోధకులు, ఉత్తమ అధ్యాపకులు, సదసద్వివేకవంతులు, పరిపాలనా దక్షులు, తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపాధ్యక్షులు ఆచార్య తూమాటి దొణప్పగారికి, అప్పటి రిజిష్ట్రార్ డా॥ టి. డి. ప్రసాదరావుగారికి,

1989 లో ఈ అంశంపై పరిశోధన ముగిసే సమయంలో నాకు కల్గిన కొన్ని సందేహాలను నివృత్తి చేసి ప్రోత్సహించిన ప్రఖ్యాత కవిపండిత పరిశోధకులు, అష్టావధాని, ఆర్ద్రహృదయులు అప్పటి సాహిత్య పీఠాధిపతి, ఇప్పటి సంప్రదాయ సాహిత్య శాఖాధిపతి ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారికి, అప్పటి ఉపాధ్యక్షులు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ ఆచార్య సి. నారాయణ

రెడ్డిగారికి, అప్పటి రిజిస్ట్రార్, వాత్సల్య హృదయులు ఆచార్య బి. రామకృష్ణరెడ్డిగారికి,

ఈ ప్రాజెక్ట్ వర్క్ విషయంలో విషయసేకరణలో తోడ్పడి సహాయకుడుగా పనిచేసిన అప్పటి ప్రాజెక్ట్ అసిస్టెంటు డా॥ కె. రామచంద్రుడిగారికి, సకాలంలో శుద్ధప్రతిని వ్రాసిచ్చిన పరిశోధక విద్యార్థి ఆర్. శివప్రసాద్ కి,

ఈ గ్రంథాన్ని ముద్రించడానికి ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించిన టి. టి. డి. అధికారులకు.

ముద్రణ విషయంలో అవసరమైనవన్నీ సరిచూస్తూ ఓర్పుతో అహర్నిశలు శ్రమించి తోడ్పడిన నా సోదరుడు వి. కృష్ణమూర్తికి, నా సోదరీలు పార్వతి, భారతీయులకు, చేస్తున్న పనిని గూర్చి ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకుంటూ; ఇలాంటి రచనలు మరిన్ని చేయమంటూ, చిట్టి చేతులతో వీపు తట్టుతూ ప్రోత్సహించే నా చిన్నారి సోదరీలు వాణి కరుణలకు, నా జీవన ప్రగతిని, సుఖశాంతులను కాంక్షించే అభ్యుదయవాదులు, నా తల్లిదండ్రులకు, ఇంకా నా శ్రేయస్సును కోరేవారికి,

ఈ గ్రంథాన్ని అచ్చువేసిన శ్రీ మణికంఠ కళా ప్రింటర్స్ వారికి, ముఖపత్రాన్ని చిత్రించిన చిత్రకారుడు, సహృదయుడు శ్రీ దత్ (తిరుపతి) గారికి, ముఖపత్రాన్ని ముద్రించిన బాక్స్ ప్రెస్ వారికి,

అభిలషించగానే అధికారికమైన ఎన్నో కార్యాల్లో నిమగ్నమైవున్నా వాత్సల్యహృదయంతో 'అభినందన' అందించిన జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, సార్వత్రిక, తెలుగు విశ్వవిద్యాలయాల మాజీ

ఉపాధ్యక్షులు, విద్వత్కవి పండిత పరిశోధకులు, రసార్ద్ర జనరంజక కవి ఆచార్య డా॥ సి. నారాయణశాస్త్రి గారికి,

సుహృద్భావంతో, సౌమ్యమనస్సుతో 'స్పందన' తెలిపిన విదుషీమణి డా॥ ఎస్. శమంతకమణిగారికి, అందరికీ కృతజ్ఞతాంజలి.

## గమనిక

ఇప్పటికి 580 సం॥ల క్రితం నాటి అన్నమయ్య సంకీర్తనల భాషను అర్థం చేసుకోవడం కష్టతరమయింది. వాడుకలో లేని కొన్ని పదాలకు అచ్చతెనుగు నిఘంటువుల్లో అర్థాలు దొరుకుతాయి. అన్నమయ్య రాయలసీమవాసి కావడంవల్ల ఆయన భాషకూడా రాయలసీమ ప్రాంతానికి చెందింది. అందులోనూ ఆయన పుట్టి పెరిగిన కడపమండలం మాండలిక పదాలు ఎక్కువ. ఆ ప్రాంతంలో పుట్టి పెరిగిన వారికే అన్నమయ్య కాలంనాటి భాషాతీరు తెన్నులు సంపూర్ణంగా బోధపడటంలేదు. అలాంటిది ఆనాటి జనవ్యవహారంలోని ఆ మాండలిక పదాలను అర్థం చేసుకోవడం వేరే ప్రాంతీయులకు చాలా కష్టం. పైగా అన్నమయ్య సంకీర్తనల్లో ఉన్న పదాలను తమ ప్రాంతానికి, ఈ కాలానికి, తమకున్న పరిజ్ఞానానికి తగిన విధంగా మలచుకొని ఈ పదం ఫలానా అయివుండవచ్చని భావించుకొని అచ్చొత్తడం వల్లను, వ్రాతప్రతిలోని అక్షరాలు స్పష్టపడకపోవడం వల్లను చాలా తప్పులు దొర్లాయి.

అన్నమయ్య 'ఆటది' అని ప్రయోగిస్తే 'ఆడది' అని క్రియాపదాల్ని చెప్పీని, చేసీని, వేసీని అని వాడితే అచ్చువేసే టప్పుడు కొన్నిచోట్ల చెప్పెను, వేసెను, చేసెను అని మార్చడం

జరిగింది. అన్నమయ్య పండితులకోసం గ్రాంథిక భాషతో పాటు సామాన్యులకోసం లక్షణ విరుద్ధమైన గ్రామ్యభాషను యథేచ్ఛగా వాడారు. అందువల్ల కొన్ని సంకీర్తనల్లో బుద్ది, గందము, సాదించు, బావించు మొదలైన పదాలల్లో మహాప్రాణాక్షరాలకు బదులు అల్ప ప్రాణాక్షరాలు కనిపిస్తాయి. ఇవి అన్నమయ్య వాడినవేగానీ అచ్చు తప్పులుకావు.

ఇలాంటివి మినహాయించి తక్కినచోట్ల కనిపించే అసలైన అర్థభంగం, భాషాభంగం కలిగించే అచ్చు దోషాలను ఎప్పటికప్పుడు కళ్ళలో వత్తులేసుకొని ఎంతో జాగ్రత్తగా ప్రూఫ్‌సరిదిద్దినా పాఠకుల పఠనా వేగానికి అడ్డుతగులుతూ పానకంలో పుడకల్లాగా అచ్చు తప్పులు వచ్చిపడినందుకు చింతిస్తున్నాను. అందుకే సవరణ పట్టికను తయారుచేసి జతపరచాను. పాఠకులు సహృదయంతో, చల్లని మనస్సుతో గ్రహించగలరు.

—రచయిత.

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్
**డా॥ సి. నారాయణరెడ్డి,** ఎం. ఏ.,
పిహెచ్., డి. లిట్.
రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక, భాషా
వ్యవహారాల సలహాదారు
కార్యాలయం : 243082
గృహం : 248451
కళాభవన్, హైదరాబాద్-500 004.

## అభినందన

తెలుగునాట ప్రథమ వాగ్గేయకారుడు అన్నమయ్య. ఆయన కృతులు ధాతుమాతువుల సంగమతీర్థాలు. కీర్తనలన్నీ రమణీయ కవితారాసులే. వస్తుపరంగాకూడా అన్నమయ్య సంకీర్తనల్లో అపారవైవిధ్యముంది. రక్తి, భక్తి, ముక్తి, ప్రబోధం, అధిక్షేపం, తత్వనిర్దేశం-ఇలా ఎన్నెన్నో అంచుల్ని స్పృశించిన సముదాత్త రచనలవి.

డా॥ లీలావతి అన్నమయ్య శృంగార సంకీర్తనలను క్షుణ్ణంగా పరిశోధించి, వాటిలోని స్త్రీ పరమైన ధర్మాలను గురించి విశ్లేషించింది. ఈ గ్రంథరూపంలో. ఆవిడ ఎన్నుకున్న రచనా పరిధిలో విభిన్న సంకీర్తనల్లోని భావజాలాన్ని అందంగా ఆవిష్కరించింది. చక్కని విమర్శన వ్యాసాలు రచించి లబ్ధప్రతిష్ఠమైన డా॥ పొన్నా లీలావతి తన రచనా వ్యాసంగాన్ని నిరంతరం కొనసాగిస్తున్నందుకు అభినందిస్తున్నాను.

హైదరాబాదు —ఆచార్య డా॥ సి. నారాయణరెడ్డి.
9-9-1994

# స్పందన

డా॥ ఎస్. శమంతకమణి
రీడర్, తెలుగుశాఖ
మద్రాసు విశ్వవిద్యాలయం
మద్రాసు - 600 005.

" అలమేలు మంగవునీవు
అతడు శ్రీ వేంకటేశుడు "

—అన్నమయ్య

"అన్నం బ్రహ్మేతివ్యజానాత్" అని శ్రుతి. "అన్నమన్నాదఏవచ" అని శ్రీ విష్ణుసహస్రనామస్మృతి. పరబ్రహ్మ వాచకమైన 'అన్న' శబ్దాన్ని నామధేయంగా పొంది, తెలుగు భాషని వాచోవిధేయంగా చేసుకొని, పదకవితాపితామహులుగా మహనీయ యశస్సుని సంతరించుకొన్న శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలు భక్తికాంతా నర్తనలు, భక్తుడికీ, భగవంతుడికీ ఉండే సంబంధాన్ని నాయికా నాయకుల అనుబంధంగా, విప్రలంభ శృంగార బంధురంగా, అనుసంధించి తరించిన మహాత్ముడు అన్నమయ్య. పురుషుడు కూడా తననొక నాయికగాను, పరమాత్ముణ్ణి నాయకుడిగాను భావించుకొని తన్మయత్వాన్ని చెందడం శ్రీ వైష్ణవ సంప్రదాయంలో తరచు కనబడుతుంది. నమ్మాళ్వారు, తిరుమంగైయాళ్వార్ల పాశురాల్లో ఈ మధుర భక్తి పరాకాష్ఠనందుకొంది.

"భక్తిః శృంగార వృత్త్యా పరిణమతిమునేః
భవబంధ ప్రథిమ్నా" అన్నారు శ్రీ వేదాంత దేశికులు

అహోబిల మఠ ప్రతిష్ఠాపకులు, ప్రప్రథమ పీఠాధిపతులైన శ్రీ ఆదివణ్ శఠకోపయతీశ్వరుల శిష్యరికం చేసిన అన్నమయ్య ఈ మధుర భక్తితత్వాన్ని బాగా ఆకళింపుచేసుకొన్నాడు. తత్ఫలితంగా తన కీర్తనల్లోకూడా ఆళ్వార్ల విరహాభక్తిని ప్రవేశపెట్టి క్రొత్త అందాలని గుబాళింపుజేశాడు.

ఆళ్వార్ల పాశురాల్లో కొన్ని స్వయంగా తామే నాయికగా చెప్పుకొన్నవి; మరికొన్ని చెలికత్తెగా పలికినవి; మఱికొన్ని నాయిక తల్లిగా చెప్పినవి. మన అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో చాల వాక్యాలు సఖీవాక్యాలుగానే (చెలికత్తెమాటలు) ఉండటం గమనించ దగ్గది. తల్లి తన కుమార్తె విరహాన్ని నాయకుడికి చెప్పడమో, నాయిక తనకు తానుగా సిగ్గు విడిచి తన దుర్దశనిగూర్చి వెల్లడించు కోవడమో సరైన పద్ధతి కాదు, కాబట్టి నాయిక విరహాన్ని చెలికత్తె ద్వారానే వెల్లడించి అన్నమయ్య ఔచిత్యాన్ని చక్కగా పోషించాడు. శృంగార రసాన్ని భూషించాడు. ఇది అన్నమయ్య శృంగార సంకీర్తనలకున్న ప్రత్యేకత.

అన్నమయ్య శృంగార కీర్తనల్లో కనవచ్చే స్త్రీధర్మాలని విమర్శనాత్మకంగా పరిశోధించి, విశ్లేషించి, చక్కని వివరణ గ్రంథాన్ని రచించిన ఘనత శ్రీమతి డా॥ పొన్నా లీలావతిగారికి దక్కింది. కొండంత అన్నమయ్య శృంగార కీర్తన ప్రపంచానికి యీ చిన్న పుస్తకం అద్దం పడుతోంది.

ఈ చిన్ని పొత్తంలో మొత్తం 5 అధ్యాయాలున్నాయి. మొదటి రెండూ ఉపోద్ఘాత ప్రాయాలు. మూడవ అధ్యాయంలో చెలికత్తె నాయికకు చేసిన శాంతి, భక్తి, శీలం, అనురాగం మొదలైన అంశాల గూర్చిన ఉపదేశాలున్నాయి. నాల్గవ అధ్యాయంలో స్త్రీ

ధర్మాలు, వారి వేష భాషాదులని గురించిన వివరణలున్నాయి. ఇక ఐదవ అధ్యాయంలో స్త్రీలకే ప్రత్యేకమని చెప్పదగిన వస్త్ర, పుష్ప, కేశాలంకరణాది విశేషాలు పొందుపరుపబడి ఉన్నాయి. ప్రతి అధ్యాయంలోను విషయానుగుణమైన కీర్తనలు సోదాహరణంగా పేర్కొనబడటం ఈ గ్రంథంలోని ప్రత్యేకత.

చాలా కాలం అజ్ఞాతంగా ఉండిపోయిన అన్నమయ్య కీర్తన నిక్షేపాలు ఇటీవలి కాలంలోనే వెలుగులోకి వచ్చాయి. ఆయన కీర్తనలు సామాన్యంగా అందరికీ అర్థం కావు. వాటి భాష, శైలి, జాతీయం, నుడికారం, పదసంపద కొంత విలక్షణమైనవి. అటువంటి కీర్తనలని విశ్లేషించి చూపడం చాలా క్లిష్టమైనపని. ఆ కష్టమైన పనిని కూడా శ్రీమతి డా॥ లీలావతిగారు అవలీలగా నిర్వహించడం చాలా ముదావహం. ఈమె శైలి సరళ వ్యావహారికంలో ఉండి, సర్వజన సులభంగా వెలుగొందుతుంది. ఇటువంటి చక్కని రచనలు శ్రీమతి లీలావతిగారి లేఖినిద్వారా యింకా అధికంగా రాగలవని ఆశిస్తున్నాను.

ఈ సుందర గ్రంథాన్ని తెలుగు పాఠకలోకానికి అందించినందుకు ఈమెను మనసారా అభినందిస్తున్నాను.

మద్రాసు
28-8-1994

డా॥ ఎస్. శమంతకమణి.

# విషయ సూచిక

## అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు


| | | పుట |
|---|---|---|
| 1. | ప్రస్తావన | 1-9 |
| 1.1 | అన్నమయ్య పరిచయ సంగ్రహం | 2-4 |
| 1.2 | అన్నమయ్య మధుర భక్తితత్త్వం | 5-7 |
| 1.3 | కుటుంబంలో స్త్రీ స్థానం | 7-8 |
| 1.4 | భార్యగా స్త్రీ ప్రాధాన్యం | 8-9 |
| 2. | స్త్రీ స్వభావం – గుణగణాలు | 9-16 |
| 2.1 | స్త్రీ ప్రవర్తన | 15-16 |
| 3. | అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు | 16-117 |
| 3.1 | వినయవిధేయతల్లో చెలికత్తె హితవు | 16-48 |
| 3.2 | శాంతి, భక్తిభావాల్లో నాయిక హితవు | 48-63 |
| 3.3 | మంకుతనంలో చెలికత్తె మందలింపు | 63-84 |
| 3.4 | గుట్టుగోప్యం, శీలసంపదలో చెలికత్తెబోధ | 84-94 |
| 3.5 | అనురాగవిషయంలో చెలికత్తె హితవు | 95-106 |
| 3 6 | నాయక వశీకరణలో చెలికత్తె ఉపాయోక్తులు | 107-116 |
| 4. | అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు ప్రయోజనం–పరామర్శ | 117-120 |
| 5. | అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో వేష భూషణాలంకరణలు | 120-127 |

| | | |
|---|---|---|
| 5.1 | వేషాలంకరణలు–వస్త్రాలు | 120-121 |
| 5.2 | ఆభరణాలు | 121-123 |
| 5.3 | మైపూతలు | 123-124 |
| 5.4 | పువ్వులు | 124-125 |
| 5.5 | కేశాలంకరణలు | 125-126 |
| 5.6 | అద్దము | 126 |
| 5.7 | తాంబూల విశేషాలు | 126-127 |
| అనుబంధం – 1 | | 128-138 |
| అనుబంధం – 2 | | 138-142 |
| ఉపయుక్త గ్రంథ సూచిక | | 143-146 |


—o—

# అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో - స్త్రీ ధర్మాలు

ప్రస్తావన :- నిరంతరమైన సృష్టి కొనసాగడానికి దాంపత్య జీవితం తప్పనిసరి. నాయికా నాయకుల సంసార జీవితంలోనూ, విలాస జీవితంలోనూ, శృంగార చేష్టల్లోనూ స్త్రీపురుషులకు సమ ప్రాధాన్యం ఉన్నప్పటికి సాంఘిక పరంగా గమనించినట్లైతే స్త్రీకి కొన్ని ప్రత్యేక విధులు, నీతులు, ధర్మాలు ఆచరణీయాలుగా కనిపిస్తాయి.

ఈ సంప్రదాయాలను ఆచరించే స్త్రీ ఉత్తమ ఇల్లాలుగా, సహధర్మచారిణిగా, పతిభక్తి పరాయణిగా, పతివ్రతగా కనిపిస్తుంది. పురాణాలు, అందలి పాత్రలు తరువాతి తరాలవారికి మార్గదర్శకాలయ్యాయి. అయితే అన్నమయ్య సంకీర్తనల్లో పురాణస్త్రీల ప్రస్తావన లేకనే నాయిక, ప్రేయసి, భార్య, చెలికత్తె మొదలైన పాత్రలకు సంకీర్తనలలో చోటు కల్పించి వాటిద్వారా స్త్రీ ధర్మాలను తెలియజేశాడు.

పదకవితా పితామహుడైన అన్నమయ్య శృంగార సంకీర్తనలు-26, 27, 28, 30, 31 సంపుటాల్లో స్త్రీ ధర్మాలకు సంబంధించిన హితవు, నీతిబోధ, భర్త పట్ల భార్య మెలగవలసినతీరు, పురుషునితో స్త్రీ ఎలా ప్రవర్తించాలి, పర స్త్రీ వ్యామోహితుడైన నాయకుని నాయిక ఏ విధంగా తన అదుపులోకి తీసుకోవాలి, సవతులు ఎలా ఉంటారు, వారి ఎత్తి పొడుపులు, ఒద్దికలు, ప్రియుని ప్రియురాలు ఎలా ప్రసన్నం చేసుకోవాలి, అలిగిన నాయిక తీరు, ఆమె అలుక మాన్ప

డానికి నాయకుడు చేసే ప్రయత్నాలు మొదలైన విషయాలను తెలియజేయడం ఇందలి విశేషలు.

ఈ స్త్రీ ధర్మాల్లో ఎక్కువగా నాయికకు చెలికత్తె వివిధ రకాలైన హితవులు చెప్పడం అన్నమయ్య శృంగార సంకీర్తనలలో కనిపిస్తుంది.

చెలికత్తె నాయిక పక్షాన ఉంటూ మందలింపులతోను మంతనాలతోనూ, పరిహాసంతోను, సున్నితంగానూ అవసరమైన చోట్ల కఠినంగాను నాయికకు హితబోధ చెయ్యడం విశేషం. అంతే గాక శృంగార పరంగా నాయకుని ఎలా అనునయించాలి, ఆకట్టుకోవాలి, ఆదేశించాలన్న నేర్పును చెలికత్తె నాయికకు ఓర్పుగా తెలుపుతుంది. అందులో భాగంగా అలకపూనడం, ద్వేషించడం, సాధించడం, తన మార్గంలోనికి నడిపించుకోవడం మొదలైనవి ఉన్నాయి.

ఈ వ్యాసంలో అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోని స్త్రీ ధర్మాలే కాకుండా స్త్రీ సౌందర్యాన్ని ఇనుమడింప జేసే వస్త్రాభరణాలు, మైపూతలు, తాంబూలసేవన, పుష్పాదుల ప్రసక్తి మొదలైన పదప్రయోగాలను ఏయే సంకీర్తనల్లో అన్నమయ్య ప్రస్తావించాడో ఒకే పదాన్ని ఎన్ని కీర్తనల్లో ఉపయోగించాడో అనే విషయాలను ప్రస్తావించడం జరిగింది.

## 1. 1 అన్నమయ్య పరిచయ సంగ్రహం :–

పదకవితా పితామహుడుగా ప్రసిద్ధికెక్కిన అన్నమయ్య క్రీ.శ. 1403–1503 సం॥ మధ్య జీవించాడు. అన్నమయ్య జన్మస్థలం కడపజిల్లా - రాజం పేట తాలూకాలోని తాళ్ళపాక అనే గ్రామం.

ఈ గ్రామం పేరే అన్నమయ్యకు, అతని వంశీయులకు ఇంటి పేరుగా నిలిచింది.

అన్నమయ్య క్రీ.శ. 1408 సం॥ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమనాడు విశాఖ నక్షత్రంలో లక్కమాంబ, నారాయణ సూరి అనే పుణ్యదంపతులకు వేంకటేశ్వరుని అనుగ్రహం వల్ల కలిగిన నోము పంట. బాల్యంలో అన్నమయ్యకు ఉపనయనం తరువాత విద్యాభ్యాసం సాగింది. ఇతడు చాలా చురుకైనవాడు. ఏక సంధాగ్రాహి. గురువు చెప్పిన పాఠాలను వెంటనే నేర్చుకొని అప్పగించేవాడు దైవానుగ్రహం వల్ల అన్నమయ్యకు చిన్న వయస్సులోనే విద్యలన్నీ ఒంటబట్టాయి. పాఠశాలలో విద్యాభ్యాసం నామ మాత్రంగానే సాగింది. తన ప్రజ్ఞా పాటవంతో అతడాడిన మాటెల్లా అమృత వాక్యంగానూ, పాడిన పాటెల్లా పరమగానంగాను మారింది.

దైవాంశ సంభూతుడైన అన్నమయ్యకు బాల్యం నుండి భక్తి భావం మెండు. అతడు ఉగ్గుపాలు త్రాగాలన్నా అతని తల్లి దండ్రులు వేంకటేశ్వర నామాన్ని చెప్పవలసిందే. అలాంటి అన్నమయ్య పెరిగి పెద్దవాడై వేంకటేశ్వరుని సేవించి తరించాలనే సంకల్పంతో తిరుపతి వెళ్లే పాదచారులైన భక్తులవెంట తానూ నడచి తిరుపతి చేరుకున్నాడు. అలమేలుమంగా శ్రీనివాసుల కరుణకు పాత్రుడై ఆశువుగా కృతులు పాడుకున్నాడు. తన్మయత్వం చెందాడు.

"సంగీతమపి సాహిత్యమ్ సారస్వత్యాః స్తనద్వయమ్
ఏకమాపాత మధురమ్ అన్యధాఽలోచనామృతమ్" !

అనే ఆర్యోక్తి సంగీత సాహిత్యాల ఉత్తరోత్తర ప్రకర్షకు నిదర్శనాలు. ఈ సంగీత సాహిత్యాల రెండింటిలో తాళ్ళపాక అన్నమయ్య

దిట్ట. తాను రచించిన పదాలను స్వరసహితంగా ఆలపించి, ఆనందించి, ప్రజలను ఆనందింపజేశాడు.

అన్నమయ్య పెద్దలమాట జవదాటక యుక్త వయస్సులో తిమ్మక్క, అక్కలమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహమాడి గృహస్థాశ్రమ ధర్మం నిర్వహించాడు. భగవదారాధన లోనే నానా దేశ సంచారం సాగించి శఠకోప మునీంద్రుని వద్ద సకల వేదాంత సారాన్ని అభ్యసించాడు. అన్నమయ్య తన కీర్తనల ద్వారా వైష్ణవ తత్వాన్ని లోక కల్యాణం కోసం ప్రచారం చేయసాగాడు.

కడప మండలంలోని టంగుటూరును పాలించే సాళ్వ నరసింగరాయులు అన్నమయ్య కవితాగానానికి ముగ్ధుడై సకల మర్యాదలతో రాజాశ్రయం కల్పించాడు. అన్నమయ్య వేంకటపతిమీద పాడిన కవితకు ఉప్పొంగిన నరసింగరాయులు తనమీద అలాంటి పాటొకటి పాడమన్నాడు. అన్నమయ్య రాజు కోర్కెను తిరస్కరించగా, రాజు కోపోద్రిక్తుడై అతన్ని శిక్షింపదలచి అన్నమయ్యకు సంకెళ్ళు వేసి చెరసాలలో బంధింపజేశాడు. అన్నమయ్య భగవన్నామ స్మరణ చేసి బంధ విముక్తుడయ్యాడు.

తాళ్ళపాక వంశానికే వెలలేని మాణిక్యం అయిన అన్నమాచార్యుడు శ్రీ వేంకటేశ్వర ముద్రాంకితంగా ముప్పై రెండు వేల శృంగార, అధ్యాత్మ సంకీర్తనలను, ద్విపద రామాయణం, సంస్కృత సంకీర్తన లక్షణం, సంస్కృత వేంకటాద్రిమహాత్మ్యం, శృంగారమంజరి, పన్నెండు శతకాలు రచించాడు. వీటిలో శృంగార మంజరి ఒక్క శతకం, 14 వేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు లభ్యాలు. తక్కినవి అలభ్యాలు.

## 1. 2. అన్నమయ్య మధుర భక్తి తత్త్వం :-

తాళ్ళపాక అన్నమయ్య సంగీత సాహిత్యాల్లో అపారమైన ప్రజ్ఞ కలిగినవాడు. వైష్ణవ భక్తిలో లీనమై తన పద కవిత్వానికి సంగీతం జోడించి ప్రజల మధ్యకు వెళ్ళి భక్తితత్త్వం ప్రచారం చేసిన మహానుభావుడు. భక్తితో ముక్తిని పొందాడానికి రక్తిని ఆశ్రయించి భక్తిలోరక్తిని సమ్మిళితం చేసి సంకీర్తనలను వెలువరించాడు.

"ధ్యానం, యజనం, అర్చనం, కీర్తనం" అనే నాలుగు పద్ధతులు యుగక్రమంగా భగవత్ప్రాప్తికి ప్రధాన సాధనాలుగా విష్ణుపురాణం చెబుతుంది. అన్నమయ్య పై నాలుగు సాధనాలలో కీర్తనం ఎన్నుకున్నాడు.

"శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్"

అని భక్తి తొమ్మిది విధాలుగా పేర్కొన బడింది. వీటిలో చివరిదైన ఆత్మవేదనా రూపమైన భక్తి అన్నమయ్యది. విరహాసక్తి భక్తికి ప్రధానంగా గోపికలే పాత్రులవుతున్నారు.

"శృంగార రసాకృష్ట చేతసః బహిర్ముఖానపి
స్వపరాన్ కర్తుమితి భావః" — అనే వివరణననుసరించి

భగవత్పరంగా బహిర్ముఖానందాన్ని చెంద దలచిన వారిని కూడా స్వామి తన వారినిగా చేసుకోవడానికి దయచూపుతున్నాడు. కాబట్టి అన్నమయ్య శృంగారం బాహ్యంగా శృంగారమైనా లోన భగవత్పరమైనందు వల్ల పవిత్రమే అని తెలుస్తుంది. ఏరు చాలా దూరం పరుగు లెత్తి సముద్రంలో కలసి తన రూపమే లేకుండా సముద్రమయంగా

మారిపోతుంది. ఇది ఆత్మార్పణ భక్తి. అల్లే - అన్నమయ్య పరమాత్మ యందు మనస్సు నిలిపి సంకీర్తన రూపంగా ప్రవహించి సముద్రమనే పరమాత్మలో కలిసిన భక్తుడు.

ఈతడు తన భక్తి తురంగాన్ని సంగీతమనే కళ్ళెంతో, సాహిత్య శ్వేత దీపాన తరిమి నడిపి వైకుంఠ ధామాన్ని అందుకొన్నాడు. గోపికలు కృష్ణునిపై విరహాసక్తితో కూడిన భక్తిని ప్రదర్శించారు. అన్నమయ్య శ్రీనివాసునిపై ప్రదర్శించిన భక్తి అలాంటిదే. ఈ భక్తినే మధుర భక్తి అని పేర్కొనవచ్చు.

గురువుల వద్ద చదివిన వేదాంతం, ఆళ్వారుల చరిత్రలు, భాగవత, విష్ణుపురాణాలు, నారద భక్తి సూత్రాలు మొదలైన వాటిలో వివరించబడిన గోపికా భక్తి అన్నమయ్యకు ఆదర్శాలుగా నిలిచి అతనిచే శృంగార సంకీర్తనలను రచింప జేశాయి. వైష్ణవ సంప్రదాయం ప్రకారం భగవంతుడొక్కడే పురుషుడు. తక్కిన జీవకోటి అంతా స్త్రీమయమే. అలాగే అనమయ్య కూడా భగవంతుని మాత్రమే నాయకునిగా మనస్సులో నిలుపుకొని తననూ నాయికగా భావించుకొని తన్మయీ భావంతో సంకీర్తనలను రచించాడు. ఇతని శృంగార సంకీర్తనల్లోని భక్తి మధుర భక్తియే.

జీవన్ముక్తి పొందడానికి మార్గాలెన్నైనా గమ్యం ఒక్కటే అని నమ్మిన భక్తాగ్రేసరుడు అన్నమయ్య. తాను ఆచరించే మధుర భక్తిని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే విధంగా పదకవితలలో తెలియజెప్పాడు. అన్నమయ్య రచించిన శృంగార, అధ్యాత్మ సంకీర్తనలలో శృంగార సంకీర్తనలే ఎక్కువ. నవరసాలలో శృంగారం జనాకర్షకంగా ఉంటుంది. శృంగారం ప్రకృతి రీత్యా చాలా

సహజమయింది. సృష్టికి కారణ భూతమయింది. ఈ సత్యాన్ని గ్రహించిన అన్నమయ్య శృంగార సంకీర్తనల ద్వారా ప్రజలకు భక్తిని తద్వారా ముక్తిని పొందే మార్గం చూపించాడు.

**1.3. కుటుంబంలో స్త్రీ స్థానం :-** కుటుంబమనేది సమాజ సౌధానికి మూల స్తంభం వంటిది. కుటుంబం అంటే— "శారీరకమైన సంబంధం, అన్యోన్యాశ్రయం, నిరంతర సంబంధాలు, సమానోద్దేశాలు కుటుంబ జీవన లక్షణాలుగా చెప్పుకోవచ్చు."

కుటుంబంలో తల్లిదండ్రులు, అవివాహితులైన బాల బాలికలు, వివాహితులైన కుమారులు వారి భార్యాబిడ్డలు కలిసి ఉంటారు. కుటుంబం అనేది వృద్ధులకు, అంగవైకల్యం గలవారికి, పసిపిల్లలకు రక్షణ నిస్తుంది. కుటుంబానికి స్త్రీకి అవినా భావసంబంధం ఉంటుంది. బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా వదినగా, మరదలుగా, తల్లిగా, అవ్వగా ఆయా పాత్రలలో స్త్రీ దర్శనమిస్తుంటుంది. బిడ్డలను కని, పెంచి, పోషించే మాతృమూర్తిగా, భర్తనుభక్తితో పూజించే ఇల్లాలుగా, అత్తమామలకు వొత్తిగిలి సేవలు చేసే వినయశీలిగా, ప్రేమికులకు ఆరాధ్య దేవతగా, పూజ పురస్కారాలు చేసే పరమ భక్తురాలుగా, ఇంటిల్లిపాదికి వంటా, వార్పు చేసిపెట్టే గృహిణిగా స్త్రీ గోచరిస్తుంది.

కుటుంబంలో మొట్టమొదటగా పూజింపబడే - వ్యక్తి స్త్రీ. అందుకే —

"నాస్తి వేదాత్ పరమ్ శాస్త్రమ్
నాస్తి మాతృసమోగురుః
నాస్తి మాతృసమః పూజ్యో
నాస్తి మాతృసమః సఖా"

అంటే వేదంకన్నా గొప్పదైన శాస్త్రం లేదు. తల్లితో సమానమైన గురువు లేడు. తల్లితో సమానమైన పూజ్యులు లేరు, మిత్రులు లేరని భావం. పై వాక్యాల్ని బట్టి స్త్రీకి ఎంత ప్రత్యేకత ఉందో తెలుసుకోవచ్చు. అదేవిధంగా స్త్రీకి పాతివ్రత్యం అనేది చెరగని భూషణం.

"కోకిలానాం స్వరోరూపం !

పాతివ్రత్యస్తు యోషితామ్" — అంటే కోకిలకు స్వరమే అందమని, స్త్రీలకు పాతివ్రత్యమే అందమని అర్థం. అలాగే "వేద మూల మిదం జ్ఞానం భార్యా మూల మిదం గృహమ్"

జ్ఞానానికి వేదం మూలమనీ అదే విధంగా గృహిణి ఇంటికి వెలుగు నిచ్చేదని స్త్రీని గూర్చి సంభాషితాలు తెలిపాయి. ఒకవైపున పురాణాలు, నీతిశాస్త్రాలు, ధర్మ శాస్త్రాలు స్త్రీకి ఉన్నత పీఠంవేస్తూ ఆ పీఠాన్ని నిలుపుకోడానికి కఠినమైన కట్టుబాట్లు కూడా ప్రతిపాదించాయి. కుటుంబ పరంగా స్త్రీ అత్యంత ప్రధానమయింది. ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి స్త్రీతోడ్పాటు ఉండాలి. పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు, పూజలు; పురస్కారాలు వీటన్నిటినీ నియమ నిష్ఠలతో, ఉపవాసాలతో కుటుంబ సౌఖ్యం కోసం స్త్రీ ఆచరిస్తుంది.

**1.4. భార్యగా స్త్రీ ప్రాధాన్యం :–** భర్త ఎలాంటి వాడైనా పతియే ప్రత్యక్షదైవంగా చూడాలి. సత్ప్రవర్తన కలిగి భర్తకు అనుకూలవతిగా, బదులు త్తరువు చెప్పకుండా ఉండాలి. భర్త కుంటి, కురూపియైనా సప్త వ్యసన లోలుడైనా, భర్తతో అతని మాటలు శిరోధార్యాలుగా పాటించాలి. భర్త దాంపత్య జీవితానికి పనికిరాక పోయిన పతినుండి విడిపోరాదు. ఇవన్నీ భార్యగా కుటుంబంలో ఆనాటి స్త్రీకున్న ఆచారాలు, ధర్మాలు.

స్త్రీ భర్తకు అన్ని వేళలా వివేకవంతంగా సలహా నిచ్చే దిగా ఉండాలి. భార్యగా స్త్రీ కున్న లక్షణాలను ఆర్యులు తెల్పుతూ—

"కార్యేషు దాసీ కరణేషుమంత్రీ
భుక్తేషు మాతా శయనేషురంభా
రూపేషు లక్ష్మి క్షమయాధరిత్రీ
షట్కర్మ యుక్తా కులధర్మపత్నీ"

ఆ ప్రకారంగా స్త్రీ వ్యవహరించాలని పద్మపురాణంలో చెప్ప బడింది.

ఇతిహాసాలు, పురాణాలలో స్త్రీ మూర్తులైన సీత, సావిత్రి, ద్రౌపది, అహల్య, సుమతి, అనసూయ లాంటి సాధ్వీమణు లగురించి వివరించడం వల్లా వాటిని చదివిన, విన్నట్టి స్త్రీలు పాతివ్ర త్యమహిమలను కొనియాడుతూ అనుసరిస్తూ వచ్చారు, పైన తెలిపిన స్త్రీ లందరు తమభర్తల మాట జవదాటక పతిసేవ చేస్తూ తరించారు. వారి పతివ్రతా ధర్మాలు లోకంలో నేటికీ కొనియాడబడు తున్నాయి.

## 2. స్త్రీ స్వభావం – గుణగణాలు

స్త్రీకి ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న గుణగణాలు ఉండడం సహజం. సంఘజీవి, సమాజంలో సగభాగం అయిన స్త్రీకి తన కుటుంబ పరిధి, పరిసరాలు, సమాజ పరిస్థితులవల్ల కొన్ని సహజ మైన గుణాలను కలిగి ఉంటుంది. అవి స్థూలంగా అనుమానం, అవ మానం, ఆడంబరం, ఆవేదన, ఆశ, ఈర్ష్య, ఓర్పు, కోపం, చపలత్వం, త్యాగం, దానం దుఃఖం, పరిహాసం, పశ్చాత్తాపం, భయం, వైరా గ్యం, సంతోషం, సాహసం మొదలైనవిగా చెప్పుకోవచ్చు. ఈ

గుణాలు స్త్రీలో సమయానుకూలంగా బహిర్గతం అవుతుంటాయి. పై గుణాలను సంక్షిప్తంగా వివరించడం జరిగింది.

**అనుమానం :-** అనుమానం ముందుపుట్టి ఆపది తరువాత పుట్టిందనడం లోకవ్యవహారం. భార్య భర్తపైన, అత్త కోడలిపైన అనుమానపడడం సహజం. భర్త పరస్త్రీ వ్యామోహితుడయ్యాడనే అనుమానం భార్యకు, కోడలు సంసారంలో దుబారా చేస్తున్నదనీ అత్త అనుమానపడుతుంది. భార్యపాత్రలోను, అత్తపాత్రలోను స్త్రీయే అనుమానం వ్యక్తం చేస్తున్నది.

**అలుక :-** అలగడం అనేది స్త్రీకి ఒక ఆయుధం లాటింది అంటే అతిశయోక్తి కాదు. భర్త తన కోర్కెలు తీర్చలేదనో, తనమాట నెగ్గలేదనో భర్తను సాధించడానికి స్త్రీ అలకపాన్పు వేస్తుంది. అవి తీరేవరకు అన్నం నీళ్ళు మాని పనిపాటలు చేయకుండా పడుకుంటుంది.

**అవమానం :-** సాధారణంగా స్త్రీ అవమానాన్ని భరించలేదు. అందునా సాటి స్త్రీల ఎదురుగా జరిగే అవమానాన్ని సహించలేదు. భర్తగానీ, అత్త మామలుగానీ ఇంట్లో గుట్టుగా దండించినా ఓర్పుతో సహిస్తుంది. అయితే తోటి కోడళ్ళ ఎదుటగాని, ఇతర స్త్రీల ఎదుటగాని దండించడం జరిగితే చాలా అవమానంగా భావించి దాన్ని భరించలేదు. అలాంటి సమయాల్లో స్త్రీలు ఓర్పును కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు.

**ఆడంబరం :-** తమ ఇరుగు పొరుగు వారికి, బంధువులకు ఉన్నవి లేనివి కల్పించి గోరింతలు కొండంతలుగా చెప్పుకోవడం ఆడంబరం అనవచ్చు. ఇతరుల మెప్పుకోసం అదనంగా ఖర్చు చేయడం, పుట్టింటి

వారిని గురించి గొప్పగా పొగడడం ఇవన్నీ స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తాయి.

ఆవేదన :- కుటుంబంలో భర్త సంసారాన్ని సక్రమంగా నడపక దుబారా చేస్తున్నప్పుడు, పిల్లలు క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించినప్పుడు, వారికి విద్యాబుద్ధులు సరిగా రానప్పుడు, ప్రకృతి బీభత్సాల వల్ల పంటలు నష్టపోయినప్పుడు స్త్రీ ఎంతో ఆవేదన చెందుతుంది.

ఆశ :- సిరిసంపదల కన్నా స్త్రీ సంతానం పైన ఎక్కువ మక్కువ చూపుతుంది. స్త్రీ సంతానం కోసం పట్టనినోము, చెయ్యని వ్రతం ఉండదు. బట్టలు, నగలు, ఇతర వస్తువుల పైన కూడ స్త్రీకి ఆశ ఎక్కువే. సంపద ఎంత ఉన్నా కంటికి ఇంపుగా కనబడిన ప్రతిది తమకు ఉండాలనే ఆశ కలిగి ఉంటుంది. పుట్టింటిపై తీరని మమకారం కలిగి ఉంటుంది.

ఈర్ష్య :- ఈ గుణం స్త్రీకి ఉండకూడని దుర్గుణంగా చెప్పవచ్చు. సాధారణంగా స్త్రీలకు తోడికోడళ్ళ మధ్య ఈర్ష్య ఉండడం సహజం. సవతుల మధ్య కూడా అసూయ కలిగి వుంటారు. కొందరు స్త్రీలు పొరుగువారు బాగుపడితే ఓర్వలేరు. భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటే ఈర్ష్య పడుతుంటారు. తమకు మించిన సంపద ఇతరులకు వచ్చినా, తమకు లేని అందచందాలు ఇతరులకు ఉన్నా చూచి ఓర్వలేక పచ్చని సంసారాల మధ్య కలహాల నిప్పులు పెడుతుంటారు.

ఓర్పు :- సమాజంలో కానీ, కుటుంబంలో కానీ కొన్ని కొన్ని విషయాలలో స్త్రీలో చాల ఓర్పు కనిపిస్తుంది. అందుకే స్త్రీని

'క్షమయాధరిత్రీ' అని అంటారు. 'సాధువులా జీవించు గుర్రంలా శ్రమించు' అన్నట్లు అత్త ఎంత కఠినంగా ప్రవర్తించినా, పనులెన్ని చెప్పినా చేస్తూ వేధింపులను, సాధింపులను భరిస్తూ బంగారు భవిష్యత్తు కోసం స్త్రీ ఓర్పు చూపుతుంది. ఇంటి పెద్దలపై ఎదురు తిరిగితే తన సంసారం బుగ్గిపాలవుతుందనే తలంపుతో భూదేవిని పోలిన ఓర్పును ప్రదర్శిస్తుంది. పిల్లల లాలన పాలన చూస్తూ ఇంటిల్లిపాదికీ అన్ని పనులు చేసి పెట్టుతూ స్త్రీ చాలా ఓర్పు కలిగి ఉంటుంది.

**కోపం :-** తన కోర్కెలు నెరవేర్చని భర్తపైన, సూటిపోటి మాటలతో హింసించే అత్తపైన, ఆడపడుచుల పైన, మరుదులపైన, స్త్రీకి కోపం రావడం సహజం. అయితే వారిమీద కోపం ఉన్నా ఏమీ చేయలేని స్థితి తనది. వారిమీది కోపంతో ఇతరమైన వాటిపై తీర్చుకోవడం జగమెరిగిన సత్యం. అత్తమీది కోపం దుత్తమీద చూపినట్లు అన్నసామెత ఆవిధంగా పుట్టి ఉంటుంది. ఈ కోపం వచ్చినప్పుడు వివేకాన్ని కోల్పోతుంటారు. కోపించిన స్త్రీలు భర్తకు, అత్తకు ప్రతిఘటనగా చిన్న పిల్లల్ని కొట్టుతుంటారు.

**చపలత్వం :-** ఈ అధునాతనమైన యాంత్రిక నాగరికతవల్ల సమాజంలో చాలా మార్పులు వచ్చాయి. ఆ మార్పుల కనుగుణంగా స్త్రీల భూషణాలలోను, కట్టుబొట్టులలోను, సంసార జీవితంలోను, స్త్రీ పురుషుల సమానత్వమనే మిషతో మార్పులు సంభవించాయి. వాటివల్ల శారీరకంగానే గాక మానసికంగా స్త్రీలలో చపలత్వం చోటు చేసుకుంటుంది. దానికి ప్రేరకాలుగా సినిమాలు పత్రికలు, విదేశీనాగరికతా ప్రభావం, అశ్లీల సాహిత్యం స్త్రీని చపలచిత్తగా మార్చి నైతికంగా దిగజార్చుతాయి.

**త్యాగం :-** కుటుంబ గౌరవం కోసం, భర్త, పిల్లల సంక్షేమం కోసం స్త్రీ తన సుఖ సంతోషాల్ని త్యాగం చేస్తుంది. భర్తపోతే ఇహలోక సుఖాలను వదలి ఆత్మాహుతికి సిద్ధమవుతుంది. భర్త చనిపోతే ముత్తైదుతనాన్ని విడనాడుతుంది. అల్లారుముద్దుగా పెరిగిన పుట్టింటిని వదలి మెట్టినింట కష్టాలకోర్చి స్థిరపడుతుంది.

**దానం :-** స్త్రీకున్న గుణాలన్నిటికన్నా దానగుణం శ్రేష్ఠమయింది. సహజంగా ప్రతి స్త్రీ దానగుణాన్ని కలిగి ఉంటుంది. క్షుధార్తులకింత అన్నం, దాహమన్నవారికి నీరు ఇవ్వని స్త్రీ అంటూ ఉండదు. గడపతొక్కి భిక్షమడిగిన వాని జోలెలో ఇంత కవళమో, ధాన్యమో, పాతబట్టో వేయకమానదు. దానంచేసే చెయ్యి దాగదనేది సామెత.

**దుఃఖం :-** మనిషి పుట్టుకే దుఃఖపూరితమయింది. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు, కష్టనష్టాలు, కడగండ్లు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితిలో స్త్రీకి దుఃఖం రాకమానదు. ఆప్తులు, సన్నిహితులు మరణించినా, సాటి ప్రజలు దయనీయ స్థితిలో ఉన్నా స్త్రీ హృదయం ద్రవిస్తుంది. దాని పర్యవసానమే దుఃఖం.

**పరిహాసం :-** ఈ గుణాన్నే ఎగతాళి, ఎక్కిరింత అనవచ్చు. ఎదుటివారిని చూసినవ్వడం, పరోక్షంగా సూటిపోటి మాటలనడం తమకన్నా అధికులు లేరని ఎదుటి వ్యక్తుల్ని చులకన చేసి మాట్లాడడం- ఇవన్ని పరిహాస గుణం క్రిందకు వస్తాయి. పరిహాస గుణానికి ఈర్ష్య, అసూయలు కూడ కారణమవుతాయి. ఇది స్త్రీ లో ఉన్న ఒక అవలక్షణం. వీరు ఒక్కొక్కసారి పెద్దలనూ, దేవతలను కూడా పరిహాసం చేయడం కద్దు.

**పశ్చాత్తాపం :-** ఈ గుణం స్త్రీలలో అరుదుగా కనబడుతుంది. తన తొందరపాటువల్లను, ఆవేశంలోను, కోపంలోను ఉచితజ్ఞత మరచి ప్రవర్తించడం వల్ల జరిగిన పొరపాట్లు, తప్పులను గుర్తించి జరిగినదానికి ఆ తరువాత తనలో తాను బాధ పడుతూ ఎదుటి వ్యక్తులకు క్షమాపణ చెప్పడం, జరిగిన దానికి చింతించడం ఇవి పశ్చాత్తాప గుణాలు,

**భయం :-** సంఘంలోను, సంసారంలోను స్త్రీ భయ భక్తులు కలిగి ఉంటుంది. జీవితంలో జరిగే ప్రతి చిన్న సంఘటనకు చలించి భీతావహులాలు అవుతుంది. భయభక్తులతో మెలిగే స్త్రీ సంఘంలో గౌరవ మర్యాదలు, మన్ననలు పొందుతోంది. అత్తదగ్గర తన కోరికలు వెల్లడించాలన్న భయం, వంటావార్పుల్లో అత్త పెత్తనం చేయడం వల్ల కోడళ్ళు భయపడుతారు.

**వైరాగ్యం -** ఆప్తులు, బంధువులు దూరమైనప్పుడు, నిరాశనిస్పృహలు ఎదురైనప్పుడు స్త్రీకి వైరాగ్యమే ఓదార్పుగా నిలుస్తుంది. పతిప్రాణాలు పోయినప్పుడు, కన్నబిడ్డలు చనిపోయినప్పుడు ఇంక తనకెందుకీ జీవితం అని వైరాగ్యంతో చావుకు సిద్ధమవుతుంది స్త్రీ కుటుంబంలో తీరని అగాధ బాధలు కలిగినప్పుడు సంసార వైరాగ్యం పురిటినొప్పులు భరించ లేక ప్రసూతి వైరాగ్యం. ఎవరైనా ఆత్మీయులు చనిపోయినప్పుడు శ్మశాన వైరాగ్యం స్త్రీకి సంభవిస్తుంటాయి.

**సంతోషం :-** ప్రతి విషయానికి స్త్రీ అధికంగా స్పందిస్తుంది. భర్త ఆదరణతో చూసి ఆమె కోర్కెలు తీర్చినప్పుడు భార్యగా సంతోషిస్తుంది. తన పిల్లలు గొప్పవాళ్ళయ్యి తల్లిదండ్రులకు కీర్తి

తెచ్చినప్పుడు మాతృమూర్తిగా సంతోషిస్తుంది. తన మంచి తనాన్ని ఉన్నతిని నలుగురు పొగడినప్పుడు ఆదర్శస్త్రీగా సంతోషిస్తుంది. సుమతి శతక కారుడన్నట్లు—

"తనకోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!"

కాబట్టి సంతోషమనేది స్వర్గంతో సమానం.

పై విధంగా స్త్రీ గుణగణాలు స్థూలంగా చెప్పుకోవచ్చు సూక్ష్మంగా పరిశీలిస్తే అంతర్యాలు కనబడతాయి ఈ విభాగంలో సూక్ష్మ పరిశీలనకు తావులేదు.

**2. 1. స్త్రీ ప్రవర్తన :-** స్త్రీ ప్రవర్తన అనేది సంఘం లోని ఆచారవ్యవహారాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు మొదలైన వాటిమీద ఆధారపడి ఉంటుంది. స్థూలంగా చెప్పాలంటే సంఘంలో ఎవరికి అభ్యంతరం లేకుండా, అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా, ఇతరవ్యక్తులకు ఆటంకాలు కల్గించకుండా తమ జీవితాన్ని సాగించడాన్ని సత్ప్రవర్తనగా చెప్పుకోవచ్చు. అవేకాకుండా ముఖ్యంగా స్త్రీ భక్తిభావన కలిగి ఉండడం, పతినే ప్రత్యక్ష దైవంగా పూజించడం, పెద్దలను గౌరవించడం, అత్తమామలను సేవించడం, శీలవతిగా ఉండడం, పరపురుషులను కన్నెత్తి చూడకుండా ఉండడం, మంచి వారితో స్నేహం చెయ్యడం, సత్యాన్నే పల్కడం, ఆడంబరాలు లేకుండా ఉండడం. దురాశ లేకుండా ఉండడం, సహనం, శాంతం కలిగి సాంఘిక అచరాలు, కట్టుబాట్లు పాటించే స్త్రీ ఇంటా బయట మంచి కీర్తి పొందుతుంది.

పైన పేర్కొన్న లక్షణాలన్నీ సత్ప్రవర్తన కలిగిన గుణవతి, శీలవతి అయిన స్త్రీ పాటించే ధర్మాలు. ప్రతి స్త్రీ మంచి చెడులు ఆమె ప్రవర్తనమీద ఆధారపడి ఉంటాయి.

# 3. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు

## 3.1. వినయ విధేయతలలో చెలికత్తె హితవు

అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ప్రవర్తన, భార్య భర్త పట్ల వినయ విధేయతలు కలిగి, అనుకూలవతిగా పరిచర్యలు చేయాలని, సరసాలలో కోపాన్ని, మంకుతనాన్ని ప్రదర్శించ కూడదని, స్త్రీకి సిగ్గే సింగారం కాబట్టి తదను గుణంగా ఉండాలని, ఇల్లాలుగా కొన్ని హద్దులు కలిగి ఉండాలని, భర్తను ఎగతాళి చెయ్యక, భర్తమెచ్చే విధంగా మెలగాలని, స్త్రీ లోకానికంతటికి ఆదర్శవంతురాలుగా, ఉత్తమురాలుగా ఉండాలని, భర్తతోను, సాటి స్త్రీలతోను సత్ప్రవర్తనతో మెలగాలని చెలికత్తె నాయికకు నీతి చెప్పడం ఈ విభాగంలోని సారాంశం.

ఈ విభాగానికి సంబంధించిన కీర్తనలను వాటి వివరణను క్రింద పొందుపరచడం జరిగింది.

### శ్రీరాగం

కాక సేయఁదగవా కలయఁగఁదగుఁగాక
మూఁక లాయఁబులకలు యొకమియ్యరాదా ॥పల్లవి॥

రమణుని ఆడనీడ రవ్వసేయఁదగవా
తమినట్టే బుద్ధిచెప్పఁదగుఁగాక
నెమకి యీతఁడు వేరో నీవు వింతదానవో
చెమరించె మీ మేనులు చిత్తగించరాదా ॥కాఁక॥

చేసుకొన్న మగనినిఁ జిమ్మ రేఁచఁదగవా
త్రాసులై సరసమాడఁదగుఁగాక
మోసము నీకుఁగలదో మోహమా మాతనికి లేదో
సేసకొప్పులవె వీడెఁ జేకొనఁగరాదా ॥కాఁక॥

యేలిన శ్రీవేంకటేశు కెదురాడఁదగవా
తాలిమి నిట్ల గూడఁదగుఁగాక
నీలాగునే నెఱఁగనో నీవే ఆతఁడవుగావో
కాలుగాలఁ దొక్కితిరి కరుణించరాదా ॥కాఁక॥

[26–92]

చెలికత్తె నాయికతో-భర్తకు తాపం కలిగించడం మంచిది కాదు. పతికి కోర్కెలతో పులకలు అతిశయించాయి, కాబట్టి మోమందివ్వు. ప్రియుని అక్కడ ఇక్కడ చులకన చేయడం మంచిది కాదు. మీరొకరి కొకరు వేరుకాదు. మీ ఇరువురి శరీరాలు చమర్చుతున్నాయి. ప్రియుని అనుగ్రహించు. పెళ్ళాడిన పతిని బాధపెట్టకూడదు. మీరిద్దరు సమానమై సరసాలాడుకోవడం సబబు. మీ ఇద్దరికి ఒకరిపై ఒకరికి మోహం ఉంది. అందుకే కొప్పువీడింది. పతిని చేకొనుము. నిన్నేలిన ప్రియుడు శ్రీనివాసుడు. ఎదురాడ తగదు. ఒద్దిక కలిగి ఉండు అని చెలికత్తె నాయికకు చెంతనుండి హితవు చెబుతోంది.

# శ్రీరాగం

నిలువుల మేడలో నిలుచున్నాఁడి దె
పిలువవే రమణుని ప్రేమముతోడ ॥పల్లవి॥

చలిసేఁడి చెమటల జలకమార్చవే
అలసివచ్చెఁబతి యందుండి
పలుకుల కపురపు బాగా లీవే
తలఁపుల తమకపు దాహము గొనెను ॥నిలు॥

తనుపులక విరులఁదగఁబూజించవే
తనకఁదనకెనిచుఁదగిలీని
కనఁగొన నవ్వుల గంధము పూయవే
వెనుకటి విరహపు వేదనదీర ॥నిలు॥

పొరి మోవి తేనె బువ్వము వొడుకవే
గరిమరతుల నాఁకలి గొనెను
మరిగి యితనితో మంతన మాడవే
యిరువుగ శ్రీవేంకటేశుఁడు గూడె ॥నిలు॥

[26—321]

చెలికత్తె నాయికతో 'నీ విభుడు వచ్చి మేడలో నిలుచుకొని ఉన్నాడు ప్రేమతో తో పలుకు పిలువు. పతి వేరొక నాయిక చెంత నుండి అలసివచ్చాడు. అతనికి స్నానం చేయించు. నిన్ను తలచే తమకంతో దాహంగొన్నాడు. నీ పలుకులనే కర్పూరపు తాంబుం మివ్వు. నిన్ను తాకుతున్నాడు, నీతనువులోని పులకరింపులనే పుష్పాలతో అతన్ని పూజించు. ఇంతకు ముందటి విరహవేదన తీరటానికి కనుగొనలతో నవ్వులనే గంధం పూయుము. అధికమైన రతులతో

ఆకలిగొన్నాడు. నీమోవి తేనె అనే బువ్వ అందించు. అతనితో కలసి మంతనాలాడు. అని భర్తపట్ల శృంగార పరంగా మెలగవలసిన తీరును గూర్చి హెచ్చరిస్తోంది.

## ముఖారి

ఎంతపని కెంతపని యేలపదరేవే నీవు
కాంతుఁడు చెలరేఁగితే కందువలు ముట్టవా ॥పల్లవి॥

తగునా నీకింతమాట తరుణి యాతనితోడ
చిగురుఁబెదవివంచి 'ఛీ' యంటివి
మొగము చూచి యతఁడు ముంచి నవ్వేనింత తేకాని
తగవులఁబెట్టఁబోతే తప్పునీదే కాదా ॥ఎంత॥

చెల్లునా నీకింతసేఁత చెలువుని తోడను
మెల్లనే సేమంతి చెండు మీఁద వేసితి
వల్లగానా తఁడందుకు సరసము లాడేఁగాని
వొల్లి నేమారు వేసితే నోరుచుకోఁగలవా ॥ఎంత॥

అమరునా శ్రీవేంకటాధీశ్వరుని తోడ
తమకించ గలిగితి వింటాఁకానీవు
రమణనాతఁడే నిన్ను రతుల గలసెఁగాని
సమముగాఁ బెనఁగితే చాలునవచ్చునా ॥ఎంత॥

[26–431]

నాయికతో చెలికత్తె - భర్తపై ఎందుకు పదురుతావు? నీ లేతపెదవి వంచి ఛీత్కారంచేయ తగదు. నీ ప్రియుడు నీమోము చూచి నవ్వాడు. అంతమాత్రానికే తగవు పెట్టుకుంటే తప్పు నీదే

అవుతుంది. చెలువునితో నీవు ఇలా చెయ్యడం తగదు. అతని పై మెల్లగా చేమంతి చెండు వేశావు. అతడు అందుకు సరసాలాడాడు. కాని అతడు కూడా వెంటనే నీపై విసిరితే ఓర్చుకుంటావా? కాబట్టి అలుక, కోపం మాని నాయకునితో ఒద్దికగా ఉండవలసిందని చెలికత్తె హితబోధ చేయడం ఇందులో కనిపిస్తుంది.

## గుండ క్రియ

మానఁగదె ఇంతట నీమంకు విద్యలు
యీనెపాన నాతఁడన్ని నియ్యకొనఁడా ॥పల్లవి॥

నవ్వులకు నొకమాట నాయకుఁడాడినందుకు
ఇవ్వల సతుల తోడ నేమి చెప్పేవే
జవ్వని వేకతమున సాధించితే నాతఁడు
చివ్వన నీ చెప్పినట్టు సేయకుండీనా ॥మాన॥

చేరినిన్ను రమణుఁడు చేయిపట్టినందుకు
తేరకొన నీవేల తిట్టఁజూచేవే
యీరీతి పానుపు మీఁద నేమిచేసినా నతఁడు
గారవించి నీకు లోనుఁగాక వుండీనా ॥మాన॥

శ్రీవేంకటేశుఁడు నిన్ను చెనకి కూడినందుకు
చేవదేర నీవేల సిగ్గువడేవే
నీవేమి అతనికి నేరిపిన యాతఁడు
కావించి నిన్నంతలోనే కడుమెచ్చకుండీనా ॥మాన॥

[26-434]

చెలికత్తె నాయికతో మొండి బుద్ధిమానుమని చెబుతూ. 'హాస్యానికి నీ ప్రియుడు నిన్నొకమాటంటే ప్రక్కనున్న సతులతో

ఎందుకు చెప్పుతావు. యౌవనవతివైన నీవు సమయంచూసి సాధిస్తే నీపతి నువ్వు చెప్పినట్టు చేయకపోతాడా,' నీప్రియుడు దరిచేరి చేయి పట్టుకున్నందుకు ఊరకే ఎందుకు తిట్టజూస్తావు? పానుపుమీద ఏమి చేసినా అతడు నిన్ను గౌరవించి నీకు లొంగే ఉంటాడు. నిన్ను బల వంతంగా కూడినందుకు నీవు సిగ్గుపడవలసిన పనిలేదు. నీవు ఏమి నేర్పించినా అది తప్పక ఆచరిస్తాడు'- అని అనునయ పూర్వకంగా హితబోధ చేస్తోంది.

## బౌళి

నన్నేల యిస పెట్టేవు నాయకుని మీఁదను
చిన్నదాన ఆతనికిఁ బ్రియమాడేదానను ॥పల్లవి॥

పెలుచు మాటదానవు పెద్దాలవు
అలరి నీవే యతని ననవమ్మా
వలచినదాననేను వద్ద నుండేదానను
పిలువనేరుతుఁగాని బిగియ నేరను ॥నన్నే॥

చనవరిదానవు చలమరిదానవు
చెనకి నీవేమైనాఁ జేయవమ్మా
వనిచినదాననేను నయగారిదానను
వినయమే నేరుతుఁగాని వేసరించనేరను ॥నన్నే॥

తగవరిదానవు తమకపుదానవు
సొగసినీవే దయఁజూడవమ్మా
మొగమాటదానను మంచి శ్రీవేంకటేశుఁడు
జిగిఁగూడెబొంకనేర చెంగలించనేర్తును ॥నన్నే॥

[26-541]

నాయకునిపై తనకుగల అభిమానాన్ని, గౌరవాన్ని తెలుపుతూ ఒక నాయిక వేరొక నాయికతో-నేను చిన్నదానను. అతనికి ఇష్టమయినదానను, అతని దగ్గర ఉండే దానను. అతనిని పిలువగలనే కాని బిగియలేను, నీవైతే పిలుచుమాట అనగలవు, పెద్దభార్యవు, అనదలచుకున్నదేదో నీవే అను, నీవైతే చనవుగలదానవు, నీవే అతన్ని బలవంతంగా ఏమైనా చెయ్యి, నేను అణకువ గలదానను, వినయం చూపడమే చేతనవుతుంది. కాని బాధ పెట్టడం తెలియదు. నీవు మోహం గలదానవు, తగవు పెట్టుకోగలదానవు, నీవే దయ చూడు. నేను మొగమాటపడేదానను - అని తన సుగుణాలను, వినయాన్ని గూర్చి వివరిస్తుంది. ఇందులో భార్య భర్త పట్ల ఎలా మెలగాలనే ధర్మం వ్యక్తమవుతోంది.

## పాట

నిన్నరాని కోపము నేఁడేఁటికే
పన్ని నీచేఁతలచే భ్రమయింనరాదా ॥పల్లవి॥

మొగముచూచినీపై మోహామాతఁడు చల్లగా
నగరాదా కొంతైనా నాలి యేఁటికే
బిగువు చూపకుండితే పిలిదీసినట్లుండు
తెగువతో దీమసము తెచ్చుకోరాదా ॥నిన్న॥

దగ్గరవచ్చి విభుఁడు తమకము రేఁచఁగాను
సిగ్గులు విడువరాదా చింతలేఁటికే
కగ్గుదేరి యంటకున్న కైకోని యట్లుండు
వెగ్గళించి మచ్చికలు వెదచల్లరాదా ॥నిన్న॥

శ్రీ వేంకటేశుఁడు నిన్నుఁ జిత్తగించికూడఁగాను
భావించి మెచ్చఁగరాదా పంతమేటికే
మోవితేనె లియ్యఁగున్న మొరఁగిన యట్లనుండు
సావధానాన నన్నిటా చనవియ్యరాదా ॥నిన్న॥

[26–549]

నాయకునిపై కోపగించిన నాయికను అనునయిస్తూ చెలి కత్తె- "ప్రియునిపై నిన్న రానికోపం నేడెందుకు వచ్చింది. నీచేష్టలతో భ్రాంతి కలిగించరాదా! అతడు నీముఖం చూచి నీపై ప్రేమచల్లగా కొంతైనా నవ్వవచ్చు కదా! కోపమెందుకు? అతడు నీదగ్గరకు వచ్చి మోహాన్ని రెచ్చగొట్టితే సిగ్గు విడవవచ్చు కదా! దిగులెందుకు? అతన్ని అంటకుండావుంటే సమ్మతించని విధంగా ఉంటుంది. కాబట్టి మంచితనం వెదజల్లవచ్చుకదా! శ్రీవేంకటేశ్వరుడు ఇష్టపడి నిన్ను కూడితే మెచ్చవచ్చుకదా! పంతమెందుకు? మోవితేనెలివ్వకుంటే వంచించినట్లుంటుంది. మంచి మనస్సుతో అతనికి అన్నింటిలోను చనువు ఇవ్వవచ్చుకదా!" అని భర్తపట్ల అనురాగవతిగా మెలగుమని నీతి బోధచేస్తోంది.

## రీతి గౌళ

విచ్చి చెప్పరాదు వింతలు యీబావాలు
రచ్చల కెక్కేను అంత రవ్వసేయనేటికి ॥పల్లవి॥

వలపుల లోనివే వడిగొన్న యాసలెల్ల
సెలవుల లోనివే సిగ్గు లెల్లాను
పిలుపుల లోనివే ప్రియములు గలవెల్లా
కులికి కులికి యేలే కొనరేవుపతిని ॥విచ్చి॥

చనుపుల లోనివే సరసము లెల్లాను
ననుపుల లోనివే నయము లెల్లా
మనసుల లోనివే మచ్చికలు గలవెల్లా
ఘనరనింకా నేలే ఘోరసేవుపతిని ॥విచ్చి॥

నమ్మికల లోనివే నానాఁటి ఘోడఁబాటు (ట్లు)
వుమ్మడి వయసులోనే వొద్దిక లెల్లా
నెమ్మదిఁగూడెనతఁడు నిన్ను నిట్టె బుజ్జగించి
చిమ్మకువే గోళ్ళను శ్రీవేంకటపతిని ॥విచ్చి॥

[27-103]

చెలికత్తె నాయికతో - "నీ అంతరంగిక భావాలను నాయకునితో వివమరచి తెలియ జేయమంటూ సవ్వడెందుకు చేస్తావు అదినలుగురికి తెలుస్తుంది. ఆశలన్నీ వలపునుండి పుట్టినవే. పెదవుల లోనివే సిగ్గులు. పిలుపుల లోనివే ప్రియములు. కాబట్టి కలుకుతూనే పతినెందుకు కసరుతావు? మీ ఇద్దరి చనుపుల లోనివే సరసాలు. మనస్సు లోనివే మచ్చికలు. ఇంకా ఎందుకు పెనగులాడతావు? మంచి మనసులోనివే ఒద్దికలు. నిండు మనస్సుతో నిన్ను ఎంతో బుజ్జగించి కలశాడు. కాబట్టి భర్త అయిన శ్రీవేంకటపతి పట్ల అను కూలత వహించు" మని నీతిబోధ చేస్తోంది.

## పాడి

ఏఁటి మాట లాడీని యెందాఁకా వేఁడు
నీటున నేఁడనకంత నేరు పేటిదానా ॥పల్లవి॥

కలయని కాఁకలను కడునెంతపొరలినా
వలపు లెంచవచ్చునా వనితలకు
నిలువునఁదమకము నిండుక యెంత వుండినా
వెలినున్న సిగ్గులెల్లా విడువఁగ వచ్చునా ॥ఏటి॥

రాయడి సవతి యంత రాణి వాసమైవుండినా
పాయముదాఁచవచ్చునా పడఁతులకు
యేయడఁదనకు వాసులెంత గలిగివుండినా
కాయముపైఁగళలెల్లాఁగప్పఁగవచ్చునా ॥ఏటి॥

అనిశము నీఁద మీఁద నతి రాజసమై వుండినా
మనసీ కుఁడ వచ్చునా మగువలకు
యెనసె శ్రీ వేంకటేశుఁడింతలోనె నన్నునేఁడు
వెనక ముందులు మరి వేరే యెంచ వచ్చునా ॥ఏటి॥

[27-106]

నాయికతో చెలికత్తె- నాయకుడు నటనా చాతుర్యం కల వాడు. అతనికి మనం నేర్పే అంతటి వాళ్ళం కాము. కలుసుకోనని తాపంతో ఎంతగా పొరలినా వనితలైనవారు వలపులెంచ కూడదు. మోహమెంత ఉన్నా సిగ్గులు విడువకూడదు. ఎంతగా రాణివాసమైనప్పటికి పడతులు ప్రాయందాచకూడదు. తనకు కీర్తి ఎంత ఉన్నా శరీరంపైనున్న కళలను దాచకూడదు. భర్త ఎల్లవేళల రజోగుణ పూరితుడై ఉన్నా మగువ అతనికి మనసు ఇవ్వకుండా ఉండకూడదు. అని శృంగార విషయంలో భర్తపట్ల మెలగవలసిన తీరు తెన్నులను గూర్చి హెచ్చరిస్తోంది.

# చా (ఛా) యానాట

ఏఁటికి ఆఁటదానికి నింతగర్వమువలెనా
మేఁటిరతుల చేతనే మెప్పించుటగాక ॥పల్లవి॥

మాటలాడే పతితోడ మరిపరాకేఁటికే
కాటుక కన్నులఁజూచి కైకొంటగాక
కూటమికిఁబెనఁగఁగా గుట్టుచూపనేఁటికే
చాటించి మోవి విందులు చవిసేఁచుటగాక ॥ఏఁటి॥

నవ్వు నవ్వే పతియెడనాలి తనమేఁటికే
రవ్వగాఁ జన్నులనొత్తి రాయుట గాక
పువ్వులు ముసూవఁగాను బొమ్మ జంకెనేఁటికే
జవ్వనపాయము పొందు జరపుటగాక ॥ఏఁటి॥

కూడే శ్రీవేంకటపతిఁ గొసరఁగనేఁటికే
జాడతో వలపుపైపైఁ జల్లుటగాక
వేడుక నెనసితివి వేగిరము ఏఁటికే
పాడి పంతము మెరసి పనిగొంటగాక ॥ఏఁటి॥

[27-213]

భర్తపట్ల భార్యమెలగ వలసిన తీరును గూర్చి చెలికత్తె తన చెలితో — శృంగార పరవశత్వంతో భర్త మనస్సును మెప్పించాలిగానీ స్త్రీకి ఇంత గర్వం ఉండవచ్చా? ప్రేమతో మాట్లాడే పతిని నీ అందమైన కాటుక కన్నులతో చూచి మెప్పించాలి కానీ, పరాకెందుకు! సరసానికి పెనగులాడుతుండగా నీమోవి అందించి విందులు చేయాలిగాని గుట్టుగా ఉండకూడదు. నీతో నవ్వుతున్న పతిని గట్టిగా కౌగిలించుకోవాలిగానీ సిగ్గెందుకు? నిన్ను కలిసే నీ

భర్త అయిన శ్రీ వేంకటేశ్వరునిపై ప్రేమ చల్లాలి కానీ కసరి మాట్లాడటం ఎందుకు? వేడుకతో ప్రేమించావు. న్యాయాన్యాయాలు తెలుసుకొని విచారించాలిగానీ తొందరపాటెందుకని సముచిత సలహాల నిస్తోంది.

## ల లి త

ఏఁటి మాటలాడేవు యెంతాఁకానైనా
వాఁటమై నిన్నుఁ గాదనేవారు లేరంటావా ॥పల్లవి॥

చెలుల కెందరికిని సిగ్గేమూలధనము
తలవంచు కొనరాదా తరుణికిని
చలివాసినవాఁడవు సారె నీవు నవ్వితేను
మలసి యిల్లాలికి మారు నవ్వఁదగునా ॥ఏటి॥

కొమ్మలకు నెల్లాను కోపమే సింగారము
బొమ్మల జంకించరాదా పొలఁతికిని
దిమ్మరి వాఁడవునీవు దీకొని సన్న సేసితే
అమ్మరో గరితలకు నాగడాలుదగునా ॥ఏటి॥

కోమలుల కెల్లాను గుట్టే చక్కఁదనము
నేమము తోనుండరాదా నెలఁతకును
ఆముక శ్రీ వేంకటేశ అట్టెనీవు గూడితివి
ప్రేమపు పెండ్లి కూఁతుకు పెనఁగఁగఁదగునా ॥ఏటి॥

[27—238]

విభుని పట్ల ఇల్లాలు ఎలా మెలగాలన్నది చెలికత్తె నాయికతో—

స్త్రీలకు సిగ్గే మూలధనమని, తలవంచి తిరగాలని, పురుషుడు నవ్వితే ఇల్లాలు మారునవ్వరాదని, కోపమే సింగారమని, గుట్టుగా వుండడం చక్కదనమని, కూరిమి గలిగి ఉండాలని వివరించి చెబుతోంది.

## లలిత

మొక్కవే యీతనికి మున్నింటి నేరముదీర
మొక్కితేడాతఁడునీమోవెంగి లేచాలు ॥పల్లవి॥

వేసటే సేనీకు వేగినంతా నాతఁడు
ఆసలు రేఁచి రేఁచి ఆయాలంటఁగా
వేసములఁదిట్టకువే విభునినేమనినాను
దోసములందరు కాలు దొక్కినదే చాలును ॥మొక్కవే॥

జంకెన శేశేనీకు సమ్మతించి నీ మగఁడు
వుంకువగా విడెమిచ్చి పూరశించఁగా
మంకుఁదనాలు చూపకు మగనాలి మీరితేను
అంకెగాదు నీ చెమట నద్దినదే చాలును ॥మొక్క॥

సిగ్గులు వడగనేల శ్రీ వేంకటేశ్వరుఁడు
అగ్గమై నిన్నుఁగలసి ఆదరించఁగా
వెగ్గళించకితనికి వెక్కసాలు చూపితేను
సగ్గపు కోరికలెల్లా సరసమే చాలును ॥మొక్క॥

[27–309]

ముందు చేసిన అపరాధం తీరునట్లుగా విభునికి మొక్కమని, ముద్దిను కుంటే మోవిఎంగిలి నీ నేరాన్ని తొలగిస్తుందని, నీ పతి పట్ల అనురక్తి కలిగి ఉండుమని, భర్త్రసేవతో విడెమిస్తే మంకు

దనాలు చూపవద్దని, మగనాలు పతికి మీరి ఉండడం మంచిదికాదని, ఎగ్గులు చూపవద్దని చెలికత్తె నాయికకు హితవచనాలు చెబుతోంది.

## రీతి గౌళ

ఎంతకు నంతేకాక యెక్కుడేటికే
పొంతనుండే యీతని బుజ్జగించఁగదవే ॥పల్లవి॥

పయ్యెదకొంగు వట్టితేపతిని జంకించితివి
తియ్యని మోవిపై మరితిట్లూనేలే
వొయ్యనే వలపుచింది వొకటి ఇనుమడాయ
చయ్యాటలు మాని ఇఁకసరసము లాడవే ॥ఎంత॥

కోరి చన్నులంటి నేను కొనగోరనూఁదితివి
వూరకే మీఁద మిక్కిలి వొల్లేటికే
పోరచి వయసు వండి పోఁకకుఁబుట్టెడాయ
కొరడాలు మాని ఇట్టేకే లెత్తిమొక్కవే ॥ఎంత॥

పక్కనఁగాఁగిలించితే పాదముపైఁ వేసితివి
చెక్కుంటి చేతితోడి సిగ్గు లేటికే
యెక్కువైన శ్రీవేంకటేశుఁడిట్టెని న్నుగూడె
పెక్కులెల్లామాని యిట్టె ప్రియములు చెప్పవే ॥ఎంత॥

[27-319]

పతితో పంతాలు పెట్టుకోవద్దని చెంతచేరి బుజ్జగింపుమని, పతిపయ్యెద కొంగుపట్టితేనే భయభ్రాంతుని చేశావు. అది తగదని, చేతకొట్టడంమాని సరసలాడుమని, కోపతాపాలు మానుమని పక్కన కౌగిలించితే పాదం పైన వేశావు! ఆలాంటప్పుడు చెక్కిలిపై చేయి

వేసుకొని ఎందుకు సిగ్గుపడతావు? అవన్నీ మాని అతనికి ప్రియము చెప్పుమని చెలికత్తె నాయికకు హితబోధ చేస్తోంది.

### అహిరి

ఎందాఁకానట్టి జాగులేలసేసేవే
సందడించి వలపులు జాఱుకొనఁగాను ॥పల్లవి॥

సిగ్గులు వీడుదురా శిరసువంచుదురా
దగ్గరి కూచుండి పతి తలఁపించఁగా
వొగ్గి అందుకొకుందురా వూరకే వుందుదురా
వెగ్గళించి యాతఁడు విడెమియ్యఁగాను ॥ఎందా॥

కన్నెపడుచవా నీవు కడుముద్దరాలవా
మిన్నక లోఁగేవుపతి మేలమాడఁగా
మన్నన నెఱఁగవా మనసు సోదించేవా
విన్నంతనే పలుకవు వేడుఁకొఁగాను ॥ఎందా॥

కప్పురమియ్యఁగవద్దా కాఁగిలించుకొనవద్దా
యిప్పుడే శ్రీవేంకటేశుఁడేనసెనిన్ను
చెప్పినట్టు సేయవద్దా సేవల మెప్పించవద్దా
తప్ప కాతఁడిప్పటిని తమకించఁగాను ॥ఎందా॥

[27-345]

పతిని మెప్పించి నీవాడిని చేసుకోడానికి అతనితో పంతాలు పెట్టుకోకుండా చెంతచేరి బుజ్జగింపుమని చెలికత్తె నాయికకు హితవు చెప్పడం ఇందులో కనిపిస్తుంది. విభుని చెంత సిగ్గుపడరాదని, తల వంచుకోకుండా అతనివద్ద కూర్చొని మురిపించాలని, చేతులొగ్గిపతిని

అందుకోవాలని, పతి ఎగతాళి చేస్తుంటే మిన్నక లొంగి వున్నావు నీవేమైనా కన్నెపడుచువా, కడుముద్దరాలివా, అనినాయికకు చెలికత్తె ధైర్యం చెబుతూ, అతడు చెప్పినట్లుగా నడుచుకొని అతన్ని మెప్పించాలని బోధ చేస్తోంది.

## శుద్ధ వసంతం

ఎంతైనా నెక్కినవాని కేమఁగు గుజ్జెకాదా
వంతమున మొగవానిఁబచ్చి సేతురటవే ॥పల్లవి॥

మనసు మర్మమెఱఁగి మాటలాడవలెఁగాక
చనవు గద్దంటాఁబతి జంకింతురటే
చెనకితే ప్రియములు చెప్పి లాలింతురుగాక
కినిసిమారుకు మారు గేలిసేతురటవే ॥ఎంతైనా॥

వేళచూచుకొనఁనీవే వేఁడుకొనవలెఁగాక
మేలుగద్దంటా నట్టెమీరుదురటే
చేలకొంగువట్టితేను సిగ్గుపడుదురుగాక
కేలరివై యింతేసి పెనగుదురటవే ॥ఎంత॥

కావించి నీవే యిచ్చకము లాడుదురుగాక
శ్రీవేంకటేశ్వరునింత సేతురటే
యీవిభుఁడు నిన్నుగూడె నిందుకు మొక్కటకుగాక
భావించి యలమేల్మంగ పదరుదురటవే ॥ఎంత॥

[27–406]

ఎక్కిన వారికి ఏనుగు పొట్టిది అయినట్లు నీ చేత చిక్కిన చిక్కిన మగవానిని ఇంతగా బట్టబయలు చేయవచ్చా? పతితో నీ మనసులోని మార్మాన్నీ తెలిపి మాట్లాడు. చనవుగలదని శంకించ

రాదు. పతి చీరకొంగు పట్టుకొంటే స్త్రీ సిగ్గుపడుతుందిగాని తుంటరిగా పెనగదు. విభుని పట్ల భక్తి, శ్రద్ధ కలిగి ఉండమని చెలికత్తె నాయికకు హితబోధ చేస్తోంది.

## కాంబోది

మంచి తనముఁ సేయఁగ మంకుఁదనా లేఁటికే
అంచెల విభునితోడనంత చలమేఁటికే ॥పల్లవి॥

గక్కననాతఁడు నిన్నుఁగప్పురాన వేసితేను
ఇక్కువలు దాఁకెనంటా యేల తిట్టేవే
చెక్కులు నొక్కెనని చేరి వేఁడుకొనరాఁగా
పెక్కుగోళ్లుదాఁకీనంటా పెనఁగనేమిటికే ॥మంచి॥

ఘనుఁడు వల్లెగానీపై కలువదండవేసితే
చనుఁగవదాఁకెనంటా సాదించేవేమే
యనసి యందుకె యాతఁడిట్టె కాఁగిలించుకొంటే
తనువంటెఁజెమటఁటా తప్పవేయనేఁటికే ॥మంచి॥

శ్రీవేంకటేశుఁడు నిన్ను చెందామరలవేసితే
యీవేళనేల జంకించే విందరిలోన
చేవదేరనీతఁడే చేకొని రతిఁగలిసె
బావించలయించెనంటా పంతమాడనేఁటికే ॥మంచి॥

[27-418]

భర్తను మంచిచేసుకోవడానికి మంకుదనం పనికిరాదు. చెంతనున్న విభునితో పంతం వలదని చెలికత్తె నాయికకు తెలుపుతూ - ప్రేమకొద్దీ వకిగా కర్పూరం వేస్తే ఇక్కడ తగిలిందని తిట్టడం ఎందుకు? చెక్కులు నొక్కనోరి దగ్గరకొస్తే గోళ్ళుతగిలెనని పెనగ

డం ఎందుకు? కలువదండ వేస్తే చనుగవదాకెనంటూ సాధించడం ఎందుకు? అవన్నీ వదలి పతితో ఒద్దిక కలిగి ఉండమని చెలికత్తె హితవు చెబుతోంది.

## శ్రీరాగం

ఇందాఁకాఁబొరలితివి యేద లేనివిరహాన
కందువనీ పాల: జిక్కెఁ గాంతుఁడు నేఁడిదివో ॥పల్లవి॥

చెలువుఁడు వీడె వచ్చెఁ జిత్తగించవే నీవు
కలికి కన్నులఁ జూచి కరఁగించవే
పలుకుఁదేనెలు మోవి పై కొసరిమాటాడవే
పిలుచుకవచ్చితిమి ప్రియములు చెప్పవే ॥ఇందా॥

ఆగఁడు విడెమిచ్చీని అందుకొనవె ఇప్పుడు
చేతులెత్తి మనసారా సేసవెట్టవే
బూతలసనుసనుండి ఇట్టె సరసమాడవే
నీతో నొక గూర్చితిమి నిండాఁగాఁగిలించవే ॥ఇందా॥

శ్రీవేంకటేశుఁడే లేఁజిరునవ్వు నవ్వవే
మోవితీపు చూపి కేలు మొగిడించవే
యీవేళ నలమేలె మంగ వెనసితి వితనితో
సేవసేసీ నీరతులఁ జేకొని మెప్పించవే ॥ఇందా॥

[28_157]

ఇంతవరకు నీవు విరహంతో బాధపడ్డావు ఇప్పుడు ప్రియుడు నీ చేత జిక్కాడు. అతన్ని కన్నులతో చూచి కరగించు. తేనెజాలు వారునట్లుగా తియ్యగా మాట్లాడు. అతడు విడెమిస్తున్నాడు అందుకొని మనసారా చేతులెత్తి సేసపెట్టు. సరస శృంగారంగా అతనిపట్ల

మెలగు. చిరునవ్వునవ్వు తియ్యని మోవిచూపి చేతులు ముకళించు. అతనికి సేవచేసి రతులతో మెప్పించు అని చెలికత్తె నాయికకు హిత బోధచేస్తోంది.

## సాళంగం

ఎన్నిజాణతనాలాడే వేమిసేసె నిన్నాతఁడు
నిన్న నే పొంతెఁడునాకు నేరిపినాఁడనేవు ॥పల్లవి॥

మొనసినీపతివద్ద మోమేలవంచేవంటే
వెనుకొన్న సిగ్గొప్ప వేఁగనేవు
మనసిచ్చి యాతనితో మాటలాడుమంటేను
తనరినమోవి మెత్తని చిగురనేవు ॥ఎన్ని॥

సూటిగా నాతని దిక్కుచూడరాదాయంటేను
వాఁటపుఁగనుఁగొనలు వాండ్లనేవు
నాఁటుకొన్న సెలవుల నవ్వయినాఁజూపుమంటే
యీటునఁజెక్కుల కాంతు లెండగాసీననేవు ॥ఎన్ని॥

యేలిన శ్రీ వేంకటేశు కెదిరి కాఁగిలిమ్మంటే
రాలవంటి చన్నులొరసీననేవు
యీలీల నలమేల్మంగ యితఁడు గూడె(డు) నిమ్మంటే
వోలి బెడ్డాడిన నాఁడే వొద్దికైతి మనేవు ॥ఎన్ని॥

[28–214]

నాయిక జాణతనాన్ని చెలికత్తె తెల్పుతూ- మనసిచ్చి అతనితో మాట్లాడమంటే నీమోవి మెత్తని చిగురనేవు. సూటిగా నాతని చూడమంటే కనుగొనలువాడిగా ఉన్నాయంటావు. చిరు నవ్వయినా చూపమంటే చెక్కుల కాంతులనే ఎండకాసీననేవు

వలిన (శ్రీ) వేంకటేశ్వరుడు కౌగిలిమ్మంటే - రాళ్ళవంటి చన్నులు పొత్తుకపోతాయ నేపు- ఇలా ప్రియునికి మనసిచ్చి, మాట్లాడి, మెప్పించి కలసి ఉండాలని చెలికత్తె ద్వారా నాయికకు వ్యంగ్య పూర్వకమైన హెచ్చరిక చెప్పబడింది

## నాద రామక్రియ

తగనైన పనులివి తరుణుల కెల్లాను
వెగటుగాకుండనీకు విన్నవించేఁ పుడు ||పల్లవి||

కొచ్చి కొచ్చి చూడవచ్చు కోపగించుకోనరాదు
పచ్చిగాఁజెనకవచ్చు పదరరాదు.
మచ్చికసొలయవచ్చు మాఁటలుమీఱఁగరాదు
యిచక మెఱఁగి నట్టి యిల్లాండ్లకును ||తగ||

మనసు సోదించవచ్చు మంకులు నెరపరాదు
పెనఁగు లాడఁగవచ్చు బిగియరాదు
కొనగోరనూఁదవచ్చు కుచ్చితముసేయరాదు
యెనసి వుండిన యట్టి యిల్లాండ్లకును ||తగ||

బొమ్మల జంకించవచ్చు పొంచియెగ్గుపట్టరాదు
కుమ్మరించవచ్చు సిగ్గు గునియరాదు
నెమ్మి నలమేల్ మంగను నేను శ్రీ వేంకటేశుఁడ
యెమ్మెఁగూడవచ్చు నావంటిల్లాండ్లకును ||తగ||

[28-261]

ఇల్లాండ్రు భర్తలపట్ల మెలగవలసిన తీరునాయికకు వెగటు కాకుండా కొన్ని హితవులు చెబుతానని చెలికత్తె ఈ విధంగా చెబుతోంది.

ప్రియుని కొచ్చి కొచ్చి చూడవచ్చు కాని, పదరరాదని మచ్చిక చేసుకొనవచ్చు కాని, మాటమీరరాదని - మనసు శోధించవచ్చు కాని, మంకుతనం చూపరాదని కొనగోరుతో గిల్లవచ్చు కాని, దాగివుండి తప్పులు పట్టరాదని హితవు చెబుతోంది.

## సింధు రామక్రియ

కందువనప్పటనుండి కాచుకున్నాఁడాతఁడే
చెందివూడిగము లెల్లా చిత్తము రాఁజేయవే ||పల్లవి||

పవళించినాఁడు పతి పాదాలు పిసుకవే
ఇవలవాకిటనుండి యేమిసేసేవు
తివిరిపన్నరడిగీఁ దుచ్చానని పలుకవే
చివురు మోవినవ్వుల సిగ్గువడనేఁటికే ||కందు||

కదిసి నిద్దురవోఁడు కత చెప్పఁగదవే
యెదుట నిలువుటద్దమేమి చూచేవు
అదివో విసరుమనీ నందనే కూచుండవే
కొదికి వట్టి గుట్టున గుబ్బతిలనేఁటికే ||కందు||

యేకతాన బొఁద్దువోదు యెనసిమాటాడవే
కడ జెలితో జూజాలేమాడేవు
పైకొని యలమేలుమంగపతి శ్రీవేంకటేశుఁడు
నీకాఁగిట నిదె కూడె నివ్వెర నేమిటికే ||కందు||

[28—384]

ప్రియునికి ఒద్దిక కలిగి ఉండే విధంగా నాయికను మసలుకొమ్మని ఈ క్రింది హితవులు చెలికత్తె చెబుతోంది.

పతి పవళించాడు పాదాలు పిసకమని, వాకిట ఎందుకు నిలబడతావు? అతడు వన్నీరడగుతున్నాడు, తెచ్చానని పలకమని, లేతపెదవులమోముతో సిగ్గు పడడం ఎందుకు? నిద్దురబోకుండానీ నాయకుడున్నాడు. అతనికి మంచి కథ చెప్పమని, నిలువుటద్దం దగ్గర నిలుచోవడం ఎందుకు? ఆతడు విసరుమంటున్నాడు. దగ్గరనే కూర్చోమని, పతి ఇష్టపడే రీతిలో సేవలు చెయ్యమని, అతనికిపొద్దుపోవడం లేదు. కలసి, మాట్లాడమని, చెలితో జూదమాడటం ఎందుకు: అని చెలికత్తె హెచ్చరిస్తూ హితబోధ చేస్తోంది:

## ము ఖా రి

మగవానితో బలిమి మగువ లకమరునా
వెగటులేక యిట్టె వినయమే సేయవే ॥పల్లవి॥

కొంగువట్టి తీసితేను కొప్పుగడు వెడజారె
వుంగరాన గొడిసితే మార్పులు రేఁగే
చెంగటఁబెనఁగి తేను చెమటలు మేనఁజిందె
సంగడినాతని తోనుసాములెంతసేసేవే ॥మగ॥

కడుఁజెనకఁబో తేను కంకణాలు వాగఁజొచ్చె
తడవి తిట్టఁగఁబో తేఁదగదొట్టెను
తడవుగా నవ్వఁగాను తలకెక్కె వలపులు
యెడయక యిందుకోనీ వెందుకయ్యేవే ॥మగ॥

నాఁటఁగఁగాఁగిలించఁగా నడుమఁజన్నులు చిక్కె
మాటున రతిసేయఁగా మతి గరఁగె
యీటున శ్రీవేంకటేశుఁడితని పొందింతసేసె
చీకటి మాటికి నీకు సిగ్గులేల పెంచేవే ॥మగ॥

[28-511]

మగవానితో బలిమి మగువలకు అమరుతుందా! అమరదు కాబట్టి విసుగువదలి వినయాన్ని చూపమని, ప్రియునితో సాహసాలెందుకు చేస్తావు? నీవెన్ని ప్రయత్నాలు చేసినా నీవోటమి తథ్యం. కాబట్టి చీటికి మాటికి సిగ్గులు పెంచుకోక, ఆతనితో పోటీపడక బద్ధిక కలిగి ఉండమని చెలికత్తె నాయికకు హితవు చెబుతోంది.

## హిందోళం

సతి యిట్టిదై తేనే సంసార ఫలము
కతలిన్ని నీయందే కలవేవో చెలియా ॥పల్లవి॥

చెప్పిన బుద్దులు విని చిత్తములోన మెలఁగి
తప్పక సేవ చేసేది తరుణి
ముప్పిరి నితవు తోడ ముచ్చటలాడి
యెప్పుడూఁబాయకొండేది ఇల్లాలు ॥సతి॥

వోపిక గలిగి పతి కొడఁబడబత్తిచూపి
కాఁపురము సేసేదే గరితె
యేపునఁహించుకొని యింటిపను లేమరక
చేపట్టుగుంచమైనది సేసపాలమగువ ॥సతి॥

యిచ్చక మెఱిఁగి తన యిలుపరసనెరపి
నిచ్చఁబతిఁగూడినదే నెరవాది
హెచ్చినీవూ శ్రీవేంకటేశుఁడూ దొరసినట్టు
అచ్చపుగుణాల నెక్కుడైనదే వనిత ॥సతి॥

[28-524]

భర్త చెప్పినట్లు విని మనస్సులో మెలగి అవిధంగా సేవ చేసేది తరుణి. ప్రేమమీరపతితో అచ్చటముచ్చటలాడి పతినెడ

బాయకుండా ఉండేదే ఇల్లాలు. ఓపికతో పతితో కాపురం చేసేదే గరితె. ఇంటిపనులు ఏమరక చేసుకుంటున్నదే నెసపాల మగువ. ప్రియుని ఇష్టాయిష్టాన్ని తెలుసుకొని ఆ ప్రకారంగా పతితో కూడి సంసారం చేసేది నేర్పరి అని స్త్రీ ధర్మాలను చెలికత్తె నాయికకు తెల్పుతోంది.

## శంకరాభరణం

ఎంత గబ్బితనమే నీకింత లోననే
మంతనపు వినయాల మానినివి నీవు ॥పల్లవి॥

కొండవంటి దొరవచ్చి కోరివాకిటనుండగా
అండనున్న చెలులు ప్రియము చెప్పఁగా
నిండుకొన్న చలమున నిలుచున్న దానవునీ-
గుండె యెంత రాయోకడుఁగోమలివినీవు ॥ఎంత॥

చేరినీవిభుఁడు నిన్ను చెట్టవట్టివేఁడుకోఁగా
కోరికలు నీలోనె కొనసాగఁగా
మారుకొన్న యలుకతో మాటలాడే వనితతో
సారెనింత వెగటేలే జవ్వనివి నీవు ॥ఎంత॥

ఇంతటి శ్రీ వేంకటేశుఁ డెనసిబాసలియ్యగా
సంతమై మరుబలమే సాకిరిగాఁగా
వింత రతులనే చొక్కి వెరగుతో మందానపు
చింత ఇఁక నేలే మేలుచేకొన్నదానవు ॥ఎంత॥

[80-79]

గొప్పవ్యక్తి అయిన నీ భర్త వచ్చి వాకిట నిలుచున్నాడు నీవు చెలులమాటలు వింటూ జాగు చేస్తున్నావు నీవు సుకుమార

మైన దానవైవుండి కఠినహృదయంతో వుంటున్నావు. చెలరేగుతున్న కోర్కెలతో విభుడు వేడుకుంటుంటే అలుకతో ఎదురొడ్డి మాట్లాడు తావు అది తగదు. భర్తతో ప్రేమమీరగా మసలుకొమ్మని చెలి కత్తె నాయికకు తెల్పుతోంది.

## దేవ గాంధారి

అటుగాన బలిమిసేయఁగరాదు రమణుని
యెటువలెనైనాను యిచ్చకమే మేలు ॥పల్లవి॥

చనువుగల కొలఁదే సరసాలు
ననిచిన కొలఁదే నగవులు
వినయము కొలఁదే వేడుక లెల్లా పట్టి
పెనగఁ రాదింతులకు ప్రియునితోను ॥అటు॥

మన్నన కొలఁదివే మాటలు
సన్నల కొలఁదివే సంగాతాలు
అన్నిటా మెచ్చుకొలఁదే ఆదరింపులు: పతిని
మిన్నక కొసరరాదు మెలఁతలకు ॥అటు॥

చుట్టరికము కొలఁదే పొలపులు
పట్టిన కొలఁదివే పంతములు
అట్టె శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
అట్టుగా నన్నేలితివాజికి సేయరాదు ॥అటు॥

[30—259]

నాయకుని పట్ల సద్భావం కలిగి ఉండాలని, వినయంగా ప్రవర్తించాలని, చనువుగా ఉన్నప్పుడే సరసాలాడాలనీ, వినయం

కొలది వేడుకలుంటాయని, పెనగరాదని, పతిని మన్నక కొసరక మసలుకోవాలని నాయిక హితవచనం చెబుతోంది.

## ఆహిరి

వేగిరించి చూచితేను విరసమౌవలపెల్లా
బాగుగా నిచ్చకములే పచరించవలెను ॥పల్లవి॥

పతిచిత్తమెరిఁగిగొబ్బున మాటాడఁగవలె
హితవు చూచుకవిడెమియ్యవలెను
తతిదెలుసుకొని యత్తరి సేవసేయవలెను
చతురతతో మెలఁగేజవరాలికి ॥వేగి॥

చనవిచ్చినప్పుడే సరసమాడఁగవలె
వొనరఁజూఁచితే పాదాలొత్తవలెను
వినవింపు గలిగితే విన్నపము సేయవలె
పెనఁగిపైకొనరాదు ప్రియురాలికి ॥వేగి॥

నాటిన పొందులైతేను నవ్వులు నవ్వఁగవలె
చోటిచ్చితే పక్కనుండి చొక్కించవలె
యీటున శ్రీవేంకటేశుక యిట్టిదలమేలుమంగ
కూటము విట్టైచెల్లు గుణవంతురాలికి ॥వేగి॥

[30–276]

పతి మనస్సు తెలిసి మాట్లాడాలి. తాంబూలం ఇవ్వాలి. సమయం చూసి సేవలు చెయ్యాలి. చనవిచ్చినప్పుడే సరసాలాడాలి. ఇష్టంగా చూస్తే లౌకికంగా గుర్తించి పాదాలొత్తాలి. నీ మాటలు వినే తలంపుతో ఉంటేనే విన్నపాలు చెప్పుకోవాలి. అంతేగాని పెనగి పైకొనరాదు. పొందుగా ఉన్నప్పుడే నవ్వులు నవ్వాలి. చోటిచ్చి

-నప్పుడే పక్కనుండి మోహించాలి. గుణవంతురాలైన స్త్రీ ఇలా ప్రవర్తించాలని చెలికత్తె నాయికకు తెలుపుతోంది.

### గౌళ

కొమ్మలకు నిట్టివోజ కోటి సేసును
సమ్మతిగా నడచుటే సంసారఫలము ॥పల్లవి॥

ననుపెంత గలిగినా నాయకుని యెడాటాన
వినయము లే వన్నె వెలఁదికిని
చనవెంతయిచ్చినాను సరసమాడేటివేళ
పెన (ఁ?) గకుండుటే కడుఁ బెద్దరికము ॥కొమ్మ॥

యెగ్గులేక వలచి తానెంత పచ్చిమాఁటాడినా
సిగ్గునెరపుటే వన్నె చెలియకును
వెగ్గళించి యాతఁడెంత వేడుకకు వచ్చినాను
వొగ్గి గుట్టుతోనుండు టొరపరి తనము ॥కొమ్మ॥

వొలిసి శ్రీవేంకటేశుఁడురముపై నిడుకొన్నా
లలిమొక్కుటే మేలు యలమేల్ మంగకు
కలసి మెలసి యెంతకాఁపురము చేసినాను
తలఁపులో మెలఁగుటే తగవైన నేరుపు ॥కొమ్మ॥

[30-288]

పతికి అనుకూలంగా నడుచుకోవడమే సంసార ఫలం. భర్తపట్ల వినయమే స్త్రీకి వన్నె. సరసమాడే వేళ పతితో పెనగకుండే స్త్రీదే పెద్దరికం. వలపువల్ల భర్త ఎంత పచ్చిగా మాట్లాడినా సిగ్గు నెరపడమే స్త్రీకి వన్నె. గుట్టుగా ఉండడం భర్త తలపులలో

మెలగడం అనేవి స్త్రీకి ముఖ్యంగా ఉండవలసిన ధర్మాలవి చెలికత్తె నాయికకు చెబుతోంది.

## సాళంగ నాట

ఇన్నిటా నేర్పరి దానికిదే బుద్ధి
సన్నెఱిఁగి మెలఁగితే చవులౌను పొందులు ॥పల్లవి॥

మేలినవానితో సతి యెంతచనవంయైనా
వేళెఱిఁగి మాటాడితే వేడుకలౌను
వోలుచు నొక్కొక్కవేళ వేసరకొంటేఁదాను
తాలిమితోనుండితే దయ పుట్టును ॥ఇన్ని॥

కలసిన యడాటానఁగడుఁజక్కసిదైనాను
తల (ఁ?) పెరిఁగి నవ్వితేఁపలు కేఁగును
అలిఁగిన సమయాన నాతఁడే మన్నించి
పిలిచినఁ బలికితే ప్రియములగును ॥ఇన్ని॥

శ్రీ వేంకటేశ్వరుతోడజగినలమేల్ మంగవు
నీవైనానిచ్చకమైతే నిల్చుఁగాంక్షలు
ఆవటించి సమరతినాతఁడలయించితేను
కైవశమై కలసితే కరఁగును మనసు ॥ఇన్ని॥

[30-319]

ప్రియుడు ప్రియురాలితో ఎంత చనవుగా ప్రవర్తించినా సమయమెరిగి స్త్రీ మాట్లాడితే ప్రియంగా ఉంటుంది. ప్రియుని కోపానికి తాను కోపగించుకోక శాంతం వహించాలి. మీరు ఇద్దరు అలిగినవేళ ప్రియుడే తొలుత పిలిచి పలుకరిస్తే ప్రియంగా ఉంటుం దని. ఆ విధంగా మసలుకొమ్మని చెలికత్తె నాయికకు తెలుపుతోంది.

## సామంతం

మట్టుమీరి మెలఁగితే మరే మున్నది
చుట్టరిక మెరిఁగిన సూటికత్తెలకును ॥పల్లవి॥

ప్రియము చెప్పుటమేలు బిగియకుండుటమేలు
నయగారి సతికిని నింఘుని తోను
ప్రియంతో మాట్లాడవలె కినియకుండఁగవలె
నియతమైన యట్టినెలఁతలికు ॥మట్టు॥

చెప్పినట్టు సేయఁదగు పతికి లోనుగాఁదగు
తప్పని మగువకును తనపతితో
చొప్పెఱిఁగి నవ్వుటొప్పు సొలయకుండుటయొప్పు
ముప్పిరి గొనఁగఁగడు మోహించిన వారికి ॥మట్టు॥

[30-469]

ఎంత చుట్టరికం తెలిసిన జాణకత్తెలైనా హద్దులు మీరి ప్రవర్తించరాదని, బిగువుచూపకుండా అతని ఇష్టప్రకారం మెలగడం మంచిదని, చెప్పిన మాటవిని కూరిమితో విభుని కొలువు చేయడం ధర్మమని చెలికత్తె నాయికకు హితవు చెబుతోంది.

## పాడి

ఇతవే నెరపవలె యీరీతినవలె
మితిలేని నీగుణాలు మెచ్చితినే చెలియా ॥పల్లవి॥

నెపములు వేయరాదు నేరుపరి పతిమీద
వుపమించి యాడరాదు వొడ్డుకోరాదు
కవురులు చూపరాదు కాఁకవరించరాదు
యెపుడూ సాదించరాదు ఇల్లాలికి ॥ఇత॥

మనసునొప్పించరాదు మరిమారుకోరాదు
గునియరాదలయించి కొసరరాదు
చనవునమీరరాదు సవతులఁదిట్టరాదు
తనుఁబొగడుకోరాదుఁ ఉత్తమురాలికి ॥ఇత॥

తగవడుగఁగరాదు తారుకాణఁబెట్టరాదు
పగటు మెరయరాదు పదరరాదు
తగునలమేల్మంగ వాఁడు శ్రీవేంకటేశుఁడు
మగఁడాయ నీవంటి మంచి ప్రియురాలికి ॥ఇత॥

30-542

పతిపై నేరాలు వేయరాదు. మితిమీరి మాటాడరాదు. అడ్డుమాట చెప్పరాదు. ప్రతిదానికీ పతిని సాధించరాదు. చనవుమీరక, సవతులదిట్టక, తనను తాను పొగడుకోక, వాదులు పెట్టుకోవకుండా ఉండాలి. అలాంటిదే ఉత్తమురాలైన ఇల్లాలని హితబోధ చేస్తూ నీలాంటి మంచి ప్రియురాలికి శ్రీనివాసుడు పతి అయ్యాడని ప్రశంసిస్తోంది.

## హిజ్జిజి

ఆఁటదాని కిచ్చకమే యమరుఁగాక
చీటికి మాటికి అట్టుసేయఁగవలెనా ॥పల్లవి॥

రాయచించనేమిటికి రమణుని యెడమను
సేయఁగల విన్నపాలు చేసుకోరాదా
చాయగా నయము చూపిసొంది చుకొనేమేలు
ఆయాలు మోవనాడి తేనదిసంగతౌనా ॥ఆట॥

చనవుగలదంటాను జంకించనేమిటికి
మనసురాసేవ సేసి మనుపరాదా
నునుపుగా మోవియిచ్చి నాటించుకొని వేవలపు
పెనఁగి రచ్చఁబెట్టితే ప్రియములై వుండు ॥ఆట॥

బలిమి కత్తెనంటాను పదరఁగనేమిటికి
యెలమి నురమెక్కితి వెనయరాదా
అలమేల్మంగవునీవు ఆతఁడు శ్రీవేంకటేశుఁ
డలయించితే రతు లావటమై వుండునా ॥అఁట॥

30-573

స్త్రీకి ఇష్టమే ఉండాలికానీ చీటికి మాటికి రట్టుచేయరాదని, విన్నపాలు చేసుకోవాలని, మనసు మరిగేలా సేవచేసి భర్తను మురిపింపజేయాలని, బలవంతు రాలిననిపదరకూడదని, భర్తను నయంగా తనవైపు తిప్పుకోవాలని చెలికత్తె నాయికకు హితవు చెబుతోంది.

## ఆహిరినాట

ఈతఁడెట్టుంనానేమి యింతులాల
కాతరించి వెంగమాడిగయ్యాళించఁదగవా ॥పల్లవి॥

నగేవారివలెనే నాయకుని భావమెల్లా
నగడుగాఁ జేతురా అక్కలారా
మొగము చూడఁగదరే మోహము నాపైఁగురిసీ
తగనితని మీఁదట తప్పులెంచదగునా ॥ఈత॥

చుట్టాలవలెనేవుంది చొప్పులెత్తిమీరితిని
గుట్టు బాయటవేతురా కొమ్మలాల

యొట్టు చేసినా నేమి నాయింటనే తానున్న వాఁడు
నెట్టుకొని యీతని నేర మెంచఁదగవా ॥ఈత॥

మంచివారివలెనే మాటలు పలుచుకొని
పొంచి సిగ్గు పరతురా పొలఁతులాల
యెంచగ శ్రీవేంకటేశుఁడీతఁ దేనన్ను నేలె
అంచెలనీతవి నింకా అలయించఁదగవా ॥ఈత॥

[31—41]

శ్రీనివాసుడు దక్షిణనాయకుడు. అతనికి అనేకులు సతులున్నారు. వారిలో కొంతమంది అతన్ని ఆడిపోసుకుంటున్నారు. నాయకుని మనస్సును రంజింప జేసుకున్న ఒకనాయిక—

నాయకుడు ఎలాంటి వాడైనా అతనిని నవ్వులపాలు చేయరాదు. ఆతనిలోని ప్రేమను గుర్తించాలే గాని తప్పులు పట్టరాదు, పతినేరాలను లెక్కించరాదు. భర్తను మంచిమాటలతోనే ఎవరైనా సిగ్గుపరుస్తారా? అపహాస్యం చేస్తారా? కాబట్టి నాయకుని పట్ల గయ్యాళి తనంగాక మంచిగా ప్రవర్తించాలని సాటి నాయికలకు చెబుతోంది.

## నాదరామక్రియ

ఏలే యిందరిలోనా యెమ్మెలేఁటికే
నీలోని వలపులు నే మెఱఁగమా ॥పల్లవి॥

తలవంచు కొనకువే తరుణీ
చలములు పతితోడ జాలెలఁబోసేవా
బలిమిఁ బెఁనగకువే పలుమారును
వలవని బిగువులు వడ్డికిచ్చేవా ॥ఏలే॥

పంతము లాడకువే పడంతీ
సంతతపు మాటలసంత పెట్టేవా
యింతేసి నవ్వుల నలయించకువే
బంతినే యెగసక్కాల పైకువిత్తేవా ॥ఏ తే॥

వేసాలు చూపకువే వెలదీ
పాసిన కాంకల పొందు పచరించవా
యీసరి శ్రీ వేంకటేశుండే లెనినిన్నును
ఆసమోవి తేనెవిందు లడ్డమా దోసేవా ॥ఏ తే॥

[31-240]

ఓ తరుణీ! పతివద్ద తలవంచుకోవద్దు. బలంతో పలుమారు పెనగవద్దు. పంతము లాడవద్దు. మీ ఇద్దరి మధ్యవుండే సరసపు మాటలను అందరి ఎదుట సంతపట్టుతావా? పంతిలో ఎగతాళిగా మాట్లాడవద్దు. నీ వేషాలు ప్రదర్శించ వద్దు. అతనిపట్ల కూరిమితో వుండు. అని చెలికత్తె భర్తపట్ల స్త్రీ మెలగవలసిన తీరును తెల్పుతోంది.

## 3. 2. శాంతి: భక్తి భావాల్లో నాయిక హితవు

పతిపట్ల అణకువ అనురాగం, భక్తి కలిగి ఉండాలని నాయిక స్త్రీలందరికి సమానంగా వర్తించే విధంగా నీతిని తెలుపడం ఈ విభాగంలోని విషయం.

నాయిక తనకు తానుగా- నాయకుడు లేదా భర్తపట్ల మెలగవలసిన తీరు, ఆమె, గుణగణాలు, లోకం పోకడననుసరించి భర్తకు లొంగి వుండడం, భర్తకు సేవలు చేసుకొనే దాసిగా

అతని చెంతనే ఉండాలనే తత్త్వం వినయవిధేయతలు మొదలైన మంచి లక్షణాలు గలిగి చరించె దానని తెల్పడం ఇందులో వ్యక్తమవుతుంది. పతి చేసిన అల్లరికి సహించే స్త్రీగా, భర్తను అదుపుచేసే స్త్రీగా పతితో ప్రియమొప్పగా మాట్లాడే భార్యగా, భర్తపట్ల గౌరవాన్ని ప్రదర్శించే ఇల్లాలిగా నాయకునితో శృంగార పరంగా ఎలా బద్ధిక కలిగి ఉండవలసింది తెలియజేసే స్త్రీ ధర్మాలను నాయిక ద్వారా అన్నమయ్య స్త్రీ లోకానికంతటికిని హితవు చెప్పడం ఇందులోని విశేషం. ఈ భావాలను వ్యక్తం చేసే సంకీర్తనలను వివరణలతో క్రింద పొందుపరచడం జరిగింది.

## ధన్నాసి

నీవు మన్నించఁగా నేనింత యిటేఁగాక
కావరించి నీతో నవ్వఁగలనా నేను ॥పల్లవి॥

ఘనుఁడ విడెమియ్యఁగా కాదనరాదుగాని
చెనకి నీ సొమ్ము లంటఁజెల్లు నానాకు
చనవిచ్చి మాటాడగాఁ జాలుననరాదుగాని
తనర నీతో నేకతాల దాననా ॥నీవు॥

వరుస నీవు రాఁగా వద్దనఁగారాదుగాని
తరమెఱఁగి రప్పించఁదగునా నాకు
వొరసి చేయి వేయఁగా నోపననరాదుగాని
సరినింత దీమసపుసతినా నేను ॥నీవు॥

నీవు కాఁగిటఁగూడఁగానే మానరాదుగాని
యీవేళ మందెమేళా లెమ్మెలా నాకు

శ్రీ వేంకటేశ నీవు సేసినట్టె సేతుగాని
చేవదేర మెచ్చి సంతసించకుండఁగలనా ॥నీవు॥

[26-109]

ఈ సంకీర్తనలో భర్తకు అనుకూలవతియైన భార్యను గురించి వివరించడం జరిగింది.

పతి ఆదరణవల్లె తాను మనగలిగానని, పతిమాటకు ఎదురాడనని, భర్తసరసాలాడవస్తే వద్దన కూడదని, చేయివేస్తే ఓర్వలేననరాదని, కౌగిలించుకుంటే వద్దనరాదని భర్త చెప్పినట్లే చేస్తానని, భర్తకన్నా ఎక్కువైన దాననుకానని తనవినయాన్ని ప్రదర్శిస్తూ ఒక స్త్రీ తన స్త్రీ ధర్మాన్ని తెలుపుతోంది. ఇది స్త్రీ లందరికి యోగ్యమయింది. అచరణీయమయింది.

## రామక్రియ

అలిగితినా నీతో నలసినేనుంటినింతే
యెలమి నీవు రాఁగా నేనెదురురాకుందునా ॥పల్లవి॥

నీమోము చూచిచూచి నివ్వెరగందితినింతే
యేమాటకైనను త్తరమియ్యకుందునా
కావించి నీమేనుసోఁకి కళవట్టివుంటి వుంటిఁగాక
నామతి నీచేఁతలకు నగకుందునా ॥అలి॥

చేతికి వీడెమియ్యఁగాఁ జెమరించి వుంటిగాక
ఘాతలఁ గాఁగిలించక కడనుందునా
బూతులన్నఁ దిట్టఁగఁ బులకించివుంటి నింతే
కాతరాన మోవి ఇచ్చి కాఁకసేయకుందునా ॥అలి॥

సరుగ నీవు గూడఁగ సమ్మతించివుంటి నింతే
గరిమఁ జిత్తము రా మొక్కక వుందునా
ఇరవైన శ్రీ వేంకటేశ నీరతుల నేను
మరిగి మెచ్చితిఁ గాక మరి జోలి సేతునా ॥అలి॥

[26–214]

నాయిక తనకు భర్త సైగల అనురాగాన్ని తెలుపుతూ- అలసిన కారణంగా అలావున్నానే కానీ నీవు వస్తున్నట్లు తెలియగా ఎదురు రాకుండా ఉండగలనా నీ ముఖం చూడగా చూడగా నివ్వెరపోయానేగానీ ఏమాటకైనా బదులివ్వకుండా వుంటానా? నీ తనువు సోకినందుకు మోహపడి ఉంటినే కానీ నా మనస్సులో నీ చేష్టలకు నవ్వకుండా ఉంటానా! నీవు నా చేతికి తాంబూలం ఇవ్వడం వల్ల జలదరించి ఉంటినేగాని గట్టిగా కౌగిలించు కోకుండా దూరంగా ఉంటానా, నీవు బూతుమాటలతో తిట్టడం వల్ల సమ్మతిగా వుంటినే కానీ మనసారా మొక్కక ఉందునా- అని తన వినయస్వ భావాన్ని భర్తతో విన్నవించుకొంటోంది.

## సామంతం

ఆయ లేరా పంతమాడే యందుకేమిరా
యేయెడ నెంతోఱచినా నెఱఁగపుగాక ॥పల్లవి॥

అంటి ముట్టిచరము లాడలేనా నీమేను
వొంటిఁగాలు దాఁకు జేసువొద్దనికాక
వెంటవెంట ద్రిప్పినిన్ను వేగవలపించలేనా
నంటున నన్నిందరు నవ్వేరని కాక ॥అయ॥

ముంచునిన్నుఁ దమిరేఁచి మొక్కించుకొననేనా
అందరిలోనది దోసమని కాక
పంచెమాడినట్లు నీమైపచ్చిగాఁ జేయఁగలేనా
అందపునీమేను రేకలయ్యీనని కాక ||అయ||

మోవిఇచ్చి పుక్కిటఁ దమ్ములము నేనీఁచలేనా
భావించినాలోనె సిగ్గువడిగాక
శ్రీవేంకటేశ నీవె చేరి నన్నుఁ గూడితివి
యీవలనలమేల్మంగ నిరవైతిఁగాక ||అయ||

[26-277]

ఈ సంకీర్తనలో ధీరగుణం కలిగిన నాయిక- నాయకునితో- అన్నింటిలోను నేను ఎంత ఓర్చుకున్నా తెలుకోలేకున్నావు. నిన్ను తాకి అన్ని విధాల సరసమాడగలను కానీ నీశరీరానికి నా కాలు తగులుతుందని ఊరకున్నాను. నిన్ను నా వెంట త్రిప్పివలపించుకోగలను కానీ నిన్ను అందరూనవ్వుతారని ఊరకున్నాను. నిన్ను మోహింపజేసి మొక్కించుకోగలను కానీ అందరిలో ఇది దోసమవుతుందని భావించాను. నోటితో తాంబూలము అందించగలను కానీ నాలో సిగ్గుకలుగుతుందని ఊరకున్నాను అని తెలియజేసింది.

## సామంతం

ఏలలోఁగి నేలవీగేఁ నేల మొక్కేనే
తాలిము చేయివున్నది తనచేతఁగాదా పల్లవి||

కేలమరి దానఁగాను సరిదానఁగాను నాకు
వలెనాయింతేసి తనవన్నె ప్రియాలు
బలువుఁడు దనకు నేఁబడఁతినై వుందానను
యెలమిఁదాఁ జేసిన వేయిచ్చకముగాదా ||ఏల||

వేసాలదానఁగాను వెక్కసపుదానఁగాను
పోసరించి నన్ను నింత పొగడనేలే
దాసినై వుందాన నేను తానె నన్ను నేలినాఁడు
వాసితోఁదన తగవే వన్నెనాకుఁగాదా ॥ఏల॥

పంతమాడేదానఁగాను పాసివుండేదానఁగాను
పొంతనుండి తనునింత పొదుగనేలే
యింతలో శ్రీవేంకటేశుఁడిన్నిటా నన్నుఁ గూడె
సంతతము తనమాటే చవినాకుఁగాదా ॥ఏల॥

[26-408]

తనకు తానుగా గొప్పలు చెప్పుకోవడంగాని, తనను భర్త అధికంగా పొగడడం గాని ఇష్టపడని నాయిక ఈ సంకీర్తనలో కనిపిస్తుంది. తాను పంతగత్తెగానని. పతితో సమానమైనదానను కానని, తనపతి చేసినవే తన కిష్టమని, తానుమాయదారి దానను కానని, మితిమీరినదానను కానని, నన్ను ఇంతగా పొగడనక్కర లేదని, తాను పతిని ఎడబాసివుండేదానను కానని, ఎల్లప్పుడూ తనపతిమాటే తనకు ఇష్టమని నాయిక చెలికత్తెతో చెబుతోంది.

## ఆ హి రి

ఇదివో మావొళ్ళి నేఁడిఁక నేఁటిది
నిదుల నాజవ్వనము నీచేతి దిఁకను ॥పల్లవి॥

ననిచియప్పటినీతో నవ్వులు నేనవ్వితిఁగా
తనిసి యన్నింటానీపైఁదమకించుక
మనసు మెత్తని దానమటి యేమిచెప్పేనీకు
నినుపైనా భాగ్యమునీ చేతిదిఁకను ॥ఇది॥

సొలసి యప్పటినీతో సుద్దులు చెప్పితిఁగా
బలిమిపాడిపంతాలు పచరించక
అలరిన మేలుదావ అననేమున్నది నిన్ను
నెలవైనా ధైర్యము నీ చేతి దిఁకను ॥ఇది॥

గక్కున నప్పటినీతో కాఁగిటఁగూడితిఁగా
చొక్కులఁబెట్టుచునీతో సోదించక
వొక్కడై శ్రీవేంకటేశ్వరయ నేఁటికి నిన్ను
నిక్కపునా సిగ్గులెల్లా నీ చేతిదిఁకను ॥ఇది॥

[26–456]

నాయిక ప్రియునితో నేను అన్నిటా నీ చేతిక్రింది దానను. నా వల్ల నేరములేదు. సుకుమారమైన మనస్సుగలదానను. నీకు అణిగి మణగి ఉన్నదానను. నా సిగ్గులెల్లా నీచేతివే అని అంటూ తన వినమ్రతను నాయకునికి తెల్పుతోంది.

## దేసాళం

ఊరకున్న వారి తోడ వూరునోపదెఱఁగవా
చేరినాతో సుద్దులెల్లాఁ జెప్పేవుగాక ॥పల్లవి॥

వద్దని నీతో నేను వాదులడిచేనా
గద్దించి యప్పటినిన్నుఁ గాదనేనా
తిద్దినీగుణాలు నేఁడు తీఱుచవచ్చేనా
వొద్దనే నీవెట్టుందినా నుంటివిగాక ॥ఊర॥

చలపట్టినిను నేను సాదించవచ్చేనా
కలవి లేనివి తారుకాణించేనా
నిలువుకు నిలువే నిన్ను నేరాలెంచేనా
కలినెంతనవ్వినా నవ్వితివిగాక ॥ఊర॥

పంతమాడి సారెసారెఁ బంగించ దొరకొనీనా
వంతులకు నంతేసి వాసి వాసి పట్టేనా
యింలో శ్రీ వేంకటేశ యెనసితి విటునన్ను
యెంతచనవిచ్చినాను ఇచ్చేవుగాక ॥వ్రూర॥

[27-161]

నాయిక నాయకునితో తన అణకువను గూర్చి- నేను వాదులాడే దానను కాను. నీ గుణాలను చక్కబెట్టే ప్రయత్నం చేయను. చలపెట్టి సాధించను. నిలదీసి నిన్ను నేరాలు ఎంచను. పంతమాడే దానను కానని తెల్పుతోంది.

## భైరవి

ఏమివేగిరము నా కింతటిలోనె
దీమసాన నీ గుణము దిద్దలేని దానానా ॥పల్లవి॥

పల్లదపు నీమాటకు పదరేటిదాననా
వెల్లున నిన్నింతలోఁ గోపించే దానానా
చెల్లుబడి నీ చనువు చెల్లించని దానదా
చల్లఁగా మీవలపు రేఁచఁగ లేనిదానానా ॥ఏమి॥

అంతలోనవ్వితే న ర్తమఱిగేటి దానానా
కాంతుఁడనీయిచ్చయెఱఁగనిదానానా
పంతమా నిన్నింలో భ్రమనుమయించేదానానా
మంతనానసీమన్నన మఱచేటిదానానా ॥ఏమి॥

ప్రియము చెప్పఁగానీతో బిగిసేటిదానానా
క్రియ యెఱఁగక కరఁగించే దానానా

రయమున శ్రీ వేంకటరమణ నన్నుఁగూడితివి
నయమిచ్చి నీకాఁగిటనాటుకోనిదాననా ||ఏమి||

[27-240]

నాయిక నాయకునితో తనవినయ విధేయతలను గూర్చి- తాను అన్నివిధాల అణగి ఉండగల దాననని, ప్రియుని మాటకు పదిరేటి దానను కానని, కోపగించని దాననని, నీవు చెప్పినట్లు చేసే దాననని, నీ ఇష్టానిష్టాలు తెలిసిన దాననని, నీ నవ్వులకు అర్థమడిగే దానసుకానని తన వినమ్రతను తెలియ జేస్తోంది.

## దేశాక్షి

ఇదియెంత గర్వియని యెంచేవుగవక నన్ను
పెదవుల తుదలనే పిలిచితిఁ జుమ్మీ ||పల్లవి||

కన్నుల మొక్కితిఁ జుమ్మీ గక్కన నీకు నేను
కిన్నెర వాయించుకొంటా కెంగేలను
సన్నలు చేసితిఁ జుమ్మీ సముకాన నేయప్పుడు
చిన్ని చిన్ని నగవుల సిగ్గుతోడను ||ఇది||

అంది చోటిచ్చితిఁజుమ్మీ అండనే నీకు నేను
గందము పూసుకుంటా గద్దెమీఁదను
విందులాఁజెప్పితిఁజుమ్మీ వేడుకతోడ నిలిచి
మందలించి చెలికత్తె మాఁటుననే వుండి ||ఇది||

యెదురుకొంటిఁజుమ్మీ ఇంపుల చూపులనీకు
ముదమున నాతురము ముడుచుకుంటా
ఇదివో శ్రీ వేంకటేశ మేనలమేలుమంగను
కదిసితి విటునన్ను కడు సంతోసించితి ||ఇది||

[28-229]

ఈ సంకీర్తనలో నాయిక తనవినయ విధేయతలను సూచించే ప్రవర్తన తీరును గూర్చి నాయకునితో- నన్ను గర్విగా భావించు కుంటావని పెదవుల తుదలతోనే మెల్లగా పిలిచాను. కన్నులతోనె మొక్కాను. చేతితో వీణను వాయించుకొంటూ నీ సమీపంలోనే ముసిముసినవ్వుల సిగ్గుతో సైగలు చేశాను. గంధం పూసుకుంటూ గద్దెమీదనా ప్రక్కనే నీకు చోటిచ్చాను. చెలికత్తె ప్రక్కనే వేడుకతో నిలబడి మంచిమాటలు చెప్పావు. విలాసంగా నా జుట్టుముడుచుకొంటూ ప్రియమైన చూపులతో నన్ను ఎదుర్కొన్నాను శ్రీ వేంకటేశ! అలమేలు మంగనైన నన్ను కలశావు. నాకెంతో సంతోషమయింది- అని తన ప్రేమను వివరించి తెలిపింది.

## రామక్రియ

కానీవయ్యా సంతోసము కడుకదునీకైతేఁ జాలు
నే నీ చెప్పినట్టు సేసే నీ మాటలో దానను    పల్లవి॥

పషతి సుద్దులు నీవు పలుమారుఁజెప్పఁగాను
విడువకే పొద్దూ మాకు వినవలెఁగా
తడవి యాపే గుణాలు తలపోసిపొగడఁగా
జవియ కందులకు మెచ్చఁగ వలెఁగా    ॥కానీ॥

వెగటు లేకాపెనీవు వినోదములాడఁగాను
నగవురాకున్నా మాకు నగవలెఁగా
తగిలి నీ వింతేసి పెద్దరికము సేయఁగాను
మొగ మోటమున మేము మొక్కవలెఁగా    ॥కానీ॥

చెలఁగి యీపెనీవు సేసలు చల్లుకోఁగా
బలిమినేముసోబాన్య బాడవలెఁగా

అలమేలు మంగపతియైన శ్రీ వేంకటేశ్వర
యెలమిన న్నేలితివి యియ్యకొనవలెంగా ॥కానీ॥

[28—318]

భర్త సంతోషాన్నే తన సంతోషంగా భావించే విధేయురాలైన స్త్రీ భర్తతో- నీవు ఎలా చేస్తే ఏముంది? కానీలే నీవు సంతోషంగా ఉంటే చాలు. నేను నువ్వు చెప్పినట్లు సేదా చేసేను. నీ మాటకు లోబడిన దానను. నీకునచ్చిన పరస్త్రీ చేష్టలు, మాటలు గురించి నీవు ఎన్నిసార్లు చెప్పినా ప్రొద్దుకుంకులా వినవలసిందే కదా! ఆమె గుణగణాలను స్మరించుకొంటూ పొగడుతుంటే జడుసుకోకుండా మెచ్చాలికదా! తనివితీరక నీవు ఆమెసరసాలాడుతూఉంటే నాకు నవ్వురాకపోయినా నవ్వాలి కదా! నీవుఇలాంటి వాటితో దొరతనం చేస్తూవుంటే మోమాటం కోసమైన మొక్కాలికదా! నీవు ఆమె ఆనందంగా అక్షింతలు చల్లుకుంటూ వుంటే నేను బలవంతంగానైనా శోభనం పాటపాడాలి కదా! అంటూ తన సమానభావాన్ని వ్యక్తం చేస్తోంది.

ఈసంకీర్తనలో తన మనస్సులో ఇష్టం లేకపోయినా భర్త మీది గౌరవంకొలదీ పరస్త్రీ పై ఈర్ష లేకుండా భర్తపట్ల అనుకూలంగా ప్రవర్తిస్తున్న భార్య విధేయతను ఇందులో గమనింపవచ్చు

## దేవగాంధారి

అన్నిటా జాణవు నీయంత దాననా నేను
యిన్నేసి నేరుపుల నన్నెంత వొరసేవు ॥పల్లవి॥

ప్రేమతో నీవు నవ్వితే ప్రియమున నుందుగాని
యేమిటి కౌతానే నెట్టుగను

మోము దప్పక చూచితే ముంచి యూసగింతుఁగాని
కోమలమైన నీలోఁగుట్టు నేఁదెలియను ॥అన్ని॥

మాటలు నీవాడితేను మతిఁగరగుదుఁగాని
తేటలనీ మర్మములు తెలియ నేను
చోటిచ్చి లాలించితేను చొక్కుచుఁగూచుందుఁగాని
జూటరి నీ మరఁగులు సోదించ నేను ॥అన్ని॥

చెనకి కాఁగిలించితే వినయాననుందుగాని
తనివోని నీతమి దలఁచ నేను
మనసిచ్చి (చ్చే?) యలమేలు మంగను శ్రీవేంకటేశ
నను నేలితివి యింకఁ బెనఁగ నేను ॥అన్ని॥

[28-380]

విధేయురాలు, ముగ్ధ అయిన స్త్రీ భర్తతో- నీవు అన్నింటా నేర్పరివి. నేను నీ యంతటిదానను కాను ప్రేమతో నీవు నవ్వుతుంటే ఇష్టపడి వుంటాను కాని నువ్వు ఎందుకు నవ్వుతున్నావో తెలియదు విసువకుండా నా ముఖం చూస్తూంటే ఎంతో కోరికగా వుంటాను కానీ నీ మనసులోని సుకుమారమైన గుట్టు నాకు తెలియదు. నీవు మాట్లాడుతుంటే మనసు కరుగుతుంది కానీ నీ మాటల్లోని రహస్యం నాకు తెలియదు. నీ ప్రక్కన చోటిచ్చి నన్ను లాలిస్తే ఒద్దికగా కూర్చుంటాను కానీ నీలోని అంతరాంగాలను శోధించలేను. బలవంతంగా కౌగిలించుకున్నా వినయంగానే ఉంటాను కానీ తృప్తి తీరని నీ వలపును గూర్చి తలచుకోను"- అని అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటానని చెబుతోంది.

## సామంతం

రమణుఁడు దానైనా రవ్వే నాకుఁజాలు
భ్రమగాని తనవోని పంతమే చాలు ॥పల్లవి॥

ఆడుకోలు మాటలు తానాడనీ మాననీ నే-
నాడిన మాటలకోర్చె నంతేచాలు
వాడుచుఁ దానవ్వనీ నవ్వక మాననీ ఇఁక
యీడనా చేఁతలకోర్చెనిదియే చాలును ||రమ||

పెన్నిధిఁ బానుపునకుఁ బిలువనీ మాననీ నే
సన్న సేసితేఁ దెలిసేపరవే చాలు
మన్నించి మాట డనీ మాటాడకుండనీ లేనేఁ
గన్నులఁజూచిన మెచ్చే ఘనతే చాలును ||రమ||

ఆఁగి నాకు వలవనీ అటుగాక మానని
కాఁగిట నన్నుఁ గూడిన కతలే చాలు
ఆగతి శ్రీవేంకటేశుఁడల లమేలుమంగ నేను
యీగతి నేకమైతి మిదియే చాలును ||రమ||

[30—127]

నాయకుని పట్ల తనకున్న అభిమానాన్ని, ప్రేమను, తృప్తిని గూర్చి నాయిక- అతడు నాకు ప్రియుడైతే అన్నింటిలో నూ కొద్దిపాటి అయినా చాలు. ప్రియమైన మాటలు నాతో మాట్లాడనీ మాననీ, నా మాటలకు అతడు ఓర్చుకున్నాడు. అదే చాలు. తరచు తాను నాతో నవ్వనీ నవ్వకపోనీ నా చేష్టలకు ఓర్చుకున్నాడు. అదే చాలు. పాన్పుమీదికి తనను పిలువనీ పిలువకపోనీ నా సైగలను తెలుసుకోని ప్రవర్తిస్తాడు. అదే చాలు. గౌరవించి నాతో మాట్లాడనీ మాట్లాడకపోనీ కళ్ళతో చూడగానే మెచ్చుకోగల్గిన గొప్పతనమే చాలు. నన్ను ప్రేమించనీ ప్రేమించకపోనీ నన్ను కౌగిలించుకొన్న సంగతులే చాలు. ఈ విధంగా అలమేల్మంగ అయిన నేను శ్రీవేంకటేశ్వరుడు ఇద్దరం ఒకటయ్యాం అదే చాలు-అని చెలికత్తెతో

గానీ లేదా తన స్నేహితురాలైన మరో స్త్రీతో గాని చెబు తోంది.

## దేవగాంధారి

తానెరగఁడా యీ దగవులెల్లడలను
నేనేమైనా తనమీఁదనెపాలు వేసేనా ॥పల్లవి॥

రతివేళ మాఁటలు రచ్చలకు నెక్కవు
యితవైన వారికి నెగ్గు లేదు
పతికిని సతికిని పాయదు చుట్టరికము
అతిమోహములకును అడ్డాఁక లేదు ॥తానె॥

సిగ్గువడ్డయంతలోనే చేరదు తమకము
వెగ్గళించినా నవ్వులు వేసటగావు
వొగ్గి వేఁడు కొంటేనే వోదుగదు (ఁదు?) వీరము
కగ్గని పొందులలో నకపటములుఁడవు ॥తానె॥

చనవరి చేఁతలు సాదింపులుగావు
యెనసిన కూటమికి నెరవేడది
ఘనశ్రీవేంకటేశుఁడు కదిసెనన్నింతలోనె
వినయముగలచోట వెగ్గలై తోఁచదు ॥తానె॥

[30-383]

భార్యాభర్తల మధ్య వుండే బంధాన్ని గూర్చి ఒక నాయిక- ప్రియుడు తగవులు పడడం సహజం. కాని నేను అతనిపై నేరాలు వేయను. ప్రియ సమాగమ వేళలోని మాటలు రచ్చబండలకెక్కవు. ఒకరికొకరు ఇష్టమైన వారిమధ్య ఎగ్గులు వుండవు. సతిపతులకు చుట్టరికము పోదు. ప్రేమకు అడ్డులేదు. వారినవ్వులు వెగటు

గావని, పొందులలో మాయ మర్మాలుండవు. వారి తుంటరిపనులు సాధింపులు కావు- అని తన మిత్రురాలితో చెబుతోంది.

## సావేరి

ఎంతనన్నుఁ బొగడేవు యెలువలెబుజ్జగించి
వింతదాననా నీకు వినయపుటాలను ॥పల్లవి॥

కోరికతో మగఁడు యేకోమలితో నవ్వినాను
నేరము లెంచనిదే నెలఁత
ఆరజాన తనమేన జేరలు దీయించుకొంటే
గారవించి పచ్చడానఁ గప్పినదే మగువ ॥ఎంత॥

వేడుక యేసతిమీఁద విభునికిఁ గలిగినా
తోడుక వచ్చినదే తొయ్యలి
కూడేవేళ యెంతేసి యెక్కుడు ప్రియాలు చెప్పినా
ఆడుకోక వుండినదే అంగన ॥ఎంత॥

పచ్చిగారవమునాఁడు యేపడఁతి బెండ్లాడినాను
ఇచ్చకమై యుండినదే ఇంతి
ఇచ్చట శ్రీవేంకటేశ యేలివినన్నునిట్టె
నిచ్చట నా వంటిదే నీకు దేవులు ॥ఎంత॥

[31-119]

పతివ్రత వినయతి అయిన భార్య భర్తతో స్త్రీకుండవలసిన సద్గుణాలను గూర్చి- "ఎందుకు నన్ను ఇంతగా పొగడి బుజ్జగిస్తావు. నేను నీ భార్యనే కానీ వింతదానను కాను. భర్త ఇష్టపడి ఏ స్త్రీ తో నవ్వినా నేరాలు ఎంచకూడదు. భర్త శరీరంపై పరస్త్రీ సంగమగుర్తులు కనిపిస్తే గౌరవించి దుప్పటికప్పాలి. భర్తకు ఏస్త్రీపైన

అయినా ప్రేమ కలిగితే ఆ స్త్రీని దగ్గరకు తీసుకొనిరావాలి. భార్యభర్తల కలయిక సమయంలో భర్త అధికంగా ప్రియమైన మాటలు చెప్పినా తిట్టుకోకుండా ఉండాలి. తనభర్త ప్రేమతో

ఏ స్త్రీని పెండ్లి చేసుకొన్నా ఇష్టపడి ఉండాలి. అంటూ విశద పరుస్తోంది.

## 3. 3. ముంకుతనంలో చెలికత్తె మందలింపు

పతిగుణాలను తెలుసుకోకుండా అలిగిన నాయికకు ముంకు తనం మానవలసిందిగా చెలికత్తె హితబోధచేయడం ఈ విభాగంలోని సారాంశం.

వాదులు తగదని, ఒద్దికతో ఉండాలని పంతాలు పట్టింపులు ఉండకూడదని, భర్త స్నేహంతో చనువుకొద్దీసాధిస్తుంటాడనీ దానికి అలగకూడదని, ఇష్టురాలుగా మెలగాలని చెబుతోంది. ప్రియుని అనుమానించి తప్పులు పట్టకూడదు, పతిమన్నను శోధించవద్దు, ఎదిరించవద్దు. ప్రియుడు అనునయిస్తుంటే నాయిక మరింత బిగుసుకో కూడదు. అలుక, సిగ్గు స్త్రీకి సహజమైనవి ప్రతిచిన్న విషయానికి అలు గకూడదని, పతిపై కోపంతో అతిగా పదరకూడదని, నాయికుని వద్దసిగ్గు విడియమేకాక అతడు నీ యందు అనురాగం చూపేవిధంగా మెలగలని చెబుతుంది అంతేగాక ఒద్దికతో భర్తకు విన్నపాలు తెలుపుకోవాలని ప్రియుని హృదయాన్ని గాయపరచే విధంగా మాట్లాడకూడదని, పతిని లాలించ గలిగి ఉండాలని, ఓర్పుతో వినయంతో పతిపట్ల మెలగాలని చెలికత్తె నాయికకు హితవు చెప్పడం ఇందులోని వివరణ.

ఈ విభాగానికి సంబంధించిన సంకీర్తనలను వాటివివరణను పొందుపరచం జరిగింది.

## భైరవి

కటా కటా మామాట కాదందురా
కుటిల కుటిల కుంతలివి (లవు?) యీగుణమేటికే నీకు
॥పల్లవి॥

చాలు జాలు చలము నీకు పతినింత
నాలిఁబెట్టుట న్యాయమా
వాలుఁజూపులు వంచేఁగదవే ! అతనిపై
నేతే అలుకలు యింతలో నీకు ॥కటా॥

మానగదవె మంకులింకా ! పతిగుణము
కానకే కలఁగేఁదగునా
ఆనబెట్టినతఁడు నేఁడు తప్పదనె
మోనమున పతికింక మొక్కఁగదవేమగువా ॥కటా॥

యింకాఁదగదా యెరవులింతా కూడెనిదే
కొంకక (శ్రీ) వేంకటేశుఁడు
వంకలొత్తమాకు నేలవడి నీకుఁబోదు
కంకణములిద్దరికీఁ గలిగెఁగదె మగువా ॥కటా॥

[28-181]

భర్తపై అలుక చెందిన భార్యతో చెలికత్తె "నీవు కుటిల కుంతలవు. ఇలాంటి గుణం నీకెందుకు? నీ పంతం చాలించు. భర్తను ఇంతగా ఆరడి పట్టడం న్యాయమేనా? అతనిపై వాలుచూపులు ప్రసరించు. ఇంతలోనే నీకెందుకు అలుక? మొండితనం మాను. భర్త గుణాన్ని తెలుసుకోకుండానే కోపగించుకోవచ్చా? అతడు ఇక తప్పదని ఆజ్ఞాపించాడు. మౌనంగా భర్తకు మొక్కరాదా! మీఇద్దరికీ

మంచిసంబంధం కలిగిందికదా - అని సానునయంగా హితబోధచేయ డం వ్యక్తమవుతోంది.

## శ్రీరాగం

వలెనా ఆతనితో వాదులునీకు వో-
లలనా నీ మనసు లక్కవంటిది ॥పల్లవి॥

తగవా ఆతనితోఁదారు కాణలు వో-
మగువా అతఁడెంత మన్నించినాను
నగవు సేసుక నీవు నడచుటింతే కాక
బిగువు చెల్లదింత ప్రియునితో నీకు ॥వలె॥

అలుకలు యింక నేలే ఆతనితోను వో-
కలికీ పిలిచితేఁ గాదనరాదు
పలుకుఁదేనె చల్లిపై కొనుటింతే కాక
చిలుకుఁజలములు చెల్లవిఁక నీకు ॥వలె॥

కలయకుండఁగ నేలే కాంతునితో వో-
చెలియా ఆతఁడట్టె చేయి చాఁచఁగా
వెలయు వలపుల వేడుక శ్రీ వేంకటాద్రి
నిలయుఁడిదె కూడె నిట్టూర్పు లేనీకు ॥వలె॥

[26—270]

చెలికత్తెనాయికతో— అతనితో వాదులాడటం తగినప నేనా? నీ మనసు లక్కవంటిది. అతడు ఏమన్నా కూడా నీవు నవ్వుతూ నడచుకోవాలి కాని బిగువవనికిరాదు. అలుక చెందకూడదు. పిలిస్తే కాదనకూడదు. తేనెవంటి పలుకులతో ప్రేమించాలికాని పంతాలు సాధించకూడదు. నీభర్త అయిన శ్రీ వేంకటేశ్వరుడు చేయిచాస్తుండగా ఆతనితో కలవకుండా ఎందుకున్నావు? ఎందుకు ఈ నిట్టూర్పులు అని ఓదార్చుతూ హితబోధ చేస్తోంది.

## వరాళి

అందుకేమి దోసమా ఆతనికి నీకు వేరా
సందడి నాతని రతి సమ్మతించవే ‖పల్లవి‖

మోహము గలవారు ముందు వెనక లెంచరు
యీహల మొక్కెనంటా నీవేల లోఁగేవే
సాహసము లూఁజేతురు చనవులూఁజెల్లింతురు
పోహణించి వలపుల భోగించవే ‖అందు‖

తమిగలిగిన వారు దండనుండి పాయరు
కోమరె నంటానేల కొంకఁజూచేవే
జమళిఁ జొన్నుకుదురు ఇచ్చలనవ్వుదురు తాము
చెమట చిత్తడి తోడ చెలరేఁగవే ‖అందు‖

ఆయమెఱిఁగినవారు అట్టెకాఁగిలింతురు
చేయిపట్టెనంటానేల సిగ్గువడేలే
యీయెడ శ్రీ వేంకటేశుఁడితెనిన్నుఁగూడెనేఁడు
చాయలుచేసుక ఇట్టెచనవియ్యవే ‖అందు‖

[27-64]

చెలికత్తె నాయికతో- మీరిద్దరు వేరువేరు కారు. అతనితో రతికి సమ్మతించు. అందులో తప్పేమీ లేదు. ప్రేమకలిగిన వారు ముందు వెనుకలు చూడరు. పురుషులు సాహసం చేస్తారు. చనవూ ఇస్తారు. నీవెందుకు లోపలదాగుకొంటావు. ప్రేమకలిగిన వారు దగ్గరనే ఉంటారు. ఎందుకు కోసరి చూస్తావు! చెమట చిత్తడితో ముందుకురా. మర్మమెరిగిన వారు అట్టే కౌగలించుకొంటారు. చేయి పట్టుకున్నాడని ఎందుకు సిగ్గుపడతావు అతనికి చనువుఇచ్చి నీడగా ఉండు. అని హితవచనాలు పలుకుతోంది.

# శ్రీరాగం

ఏఁటికి అనుమానము లిద్దరును నిలుచుండి
కూటములు గూడితే మీగుణమేసుఖము ॥పల్లవి॥

నేరుపుగలితేను నెపము లెంచకుండితే
ఆరితేర కుండినా మోహము సుఖము
బీరములు నెరపక ప్రియములే అడితేను
వారించరానియట్టి వయసేసుఖము ॥ఏటి॥

యెరపులు లేక మరి యియ్యకోళ్లకలితేను
గొరబుగాని యట్టి సిగ్గులే సుఖము
కరఁగిన మనసులై కైవశము లయితేను
సిరుల మించిన యట్టి చెనకులే సుఖము ॥ఏటి॥

చనవుల మెరసితే జగడాలు దీరితేను
తనివోసి రతులేసంతత సుఖము
యెనసితిరి శ్రీవేంకటేశ మీరిద్దరును
వనుపులతోడి మీలోనగవులే సుఖము ॥ఏటి॥

[27-66]

నాయికతో- అనుమానయెందులకు? మీరిద్దరునిలిచుకొని కూటములు కూడుకుంటే మీ గుణములే సుఖమైనవి. నేరుపు కలిగినా నెపములు ఎంచరాదు. మీలో ప్రావీణ్యం లేకపోయినా ప్రేమ కల్గి ఉండడం సుఖము. ప్రగల్భాలు చూపకుండా ప్రియంగా మాట్లాడితే అడ్డుచెప్పని వయసే సుఖము. మీ ఇద్దరి మనసులు కరిగి ఒకరికొకరు చేజిక్కించుకుంటే సంపదలకు మించిన చేష్టలు సుఖమైనవి. చనువు అధికమై వాదులాట తీరితే తనివి తీరని రతులుఎల్లవేళలా

సుఖ మునిస్తాయి. అనురాగంతో మీారిద్దరు కూడారు. అనగవులే సుఖమైనవి. అని చెలికత్తె హితవు చెబుతోంది.

## గుండక్రియ

నేరుపరి వాదు వేనెలఁ తనీవిన్నిటాను
యీారీతుల రసుణుని నెంతసేసేవే ॥పల్లవి॥

పనిలేని మాటలను బయాలు పందిలి వెట్టి
మనసేమిసోదించేవే మగనిని
తనివోని చూపులను తగులు విరులువేసి
యెనసి పందేలాడేది యెందాఁకనే ॥నేరు॥

వాడిక నవ్వులు చల్లి వలపు వలువదీసి
యేడఁదాక మోసపుచ్చేవింత యేఁటికే
కోడేవయసు గరిడే గొంకుదీరసాముసేసి
మేడెపురతుల నెంతమీారేవే యిపుడు ॥నేరు॥

వాములైన ప్రియముల వడగండ్లగుళ్ళుగట్టి
గోమున శ్రీ వేంకటేశుఁగూడితివవునే
దోమటి చేఁతలనే దొమ్మిసేసి మొక్కలాడి
దీములాడ్డి వేఁటలాడి తిరమైతివే ॥నేరు॥

[27-104]

చెలికత్తె నాయికతో భర్తను ఆరడిపెట్ట వద్దని చెబుతూ-

పనికిరాని మాటలతో భర్త మనసును ఎందుకు శోధిస్తావు? తృప్తిలేని చూపుల విరులతో ఎంతసేపు పందెమాడుతావు? నవ్వులు నవ్వుతూనె ఎంతవరకు మోసం చేస్తావు? సాహసం చేసిఎందుకు హద్దులు మీారుతావు?" అని హెచ్చరిస్తోంది.

## దేసాళం

మానవే యెక్కడి పెద్దిమంకుఁదనాలు
తానే యాతఁడు నిన్నుఁదగులఁగాను ॥పల్లవి॥

చలపాది తనమేల సారెకుఁబిలువగాను
పలుకరాదా నీపతితోను
తలపోత లింత యేల తమకించి యాతఁడు
వెలయ నీపైఁజేయివేయగాను ॥మాన॥

పంతము లింతేఁటేలే బలిమిఁబెనఁగఁగాను
మంతనము లాడరాదా మగనితోను
రంతుతోడ వాడు లేలే రతినాతఁడలముక
వింతలుగాని నిన్ను నిట్టె వేఁడుకోఁగాను ॥మాన॥

నివ్వెరగు లింక నేలే నిన్నుఁ బెండ్లాడఁగాను
నవ్వరాదా శ్రీవేంకటనాథుని తోను
రవ్వగా నమ్మిక లిచ్చి రమణుఁడు వేడుకతో
నివ్వటిల్లఁబొగడు తానిన్ను మెచ్చఁగాను ॥మాన॥

(27-402)

భర్తపై అలిగివున్న నాయికతో చెలికత్తె– అతడు తనకు తానుగా నిన్ను ఇష్టపడుతుంటే ఈ మంకు చేష్టలెందుకు? మానుకో మాటిమాటికి నిన్ను పిలుస్తుంటే పంతమెందుకు? అతడు నీపై ప్రేమగా చేయివేస్తే ఈ ఆలోచన లెందుకు? నీతో ముచ్చటపడుతున్నాడు మగనితో మంతన మాడవచ్చుకదా! నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుడు నిన్ను పెండ్లాడగా ఇక భయమెందుకు? అతనితో నవ్వవచ్చుకదా! అని చెప్పి భర్తపట్ల ఆమెను సుముఖురాలిని చేయటానికి ప్రయత్నిస్తోంది.

## సామంతం

ఏచేఁత కేచేఁత యిందు కేపో వెరగయ్యా
చేచేతఁ జెనఁగేవు చెక్కునొక్కఁగాను ॥పల్లవి॥

పెదవులనే గొణఁగిబెట్టి తిట్టేవిదియేమే
చెదరక నే నీకు చేత మొక్కఁగా
కదలఁగన్నులఁ జూచి కసరేవిదియేమే
యెదుట నీకాకుచట్టి యీరాఁగానో ॥ఏ చే॥

మచ్చరమే పచరించి మారుమోమయ్యేవేమే
విచ్చన విడిసురటి విసరఁగాను
కొచ్చికొచ్చిముక్కునసనే కోపగించేవిదియేమే
యిచ్చగానెరులఁ జిక్కు లిటుదిద్దఁగాను ॥ఏ చే॥

నవ్వినవ్వి జగడాలు నటియించేవిదియేమే
పువ్వుఁబానుపున నిన్నుఁ బొదుగఁగను
యివ్వలనే శ్రీవేంకటేశుఁడనేఁగూడితిని
అవ్వలమై మరచేవే అధరమీఁగాను ॥ఏ చే॥

(28-37)

ప్రియునిపై విముఖత్వం వహించిన ప్రియురాలిని చెలికత్తె -అతడు నీకు మొక్కుతూంటే పెదవుల తోనె గొణిగి తిడుతావెందుకు? నీకు తాంబూలం ఇవ్వడానికి వస్తే కసరు కుంటావెందుకు? హాయిగా నీకు విసరుతుంటే అటునైపు తిరిగి కోపగించుకొంటావెందుకు? కురుల చిక్కు తీస్తుంటే ముక్కు మీద కోపమెందుకు? పూలపాన్పుపై నిన్ను పొదివిపట్టుకుంటే నవ్వుతూనే జగడాలెందుకు నటిస్తావు? అని భర్త పట్ల అనుకూలవతిగా ఉండాలని హెచ్చరిస్తుంది.

## శ్రీరాగం

ప్రాణనాయకుఁ డాఁతడె ప్రాణేశ్వరివి నీవు
జాణవు నీ విన్నిటాను చలమేఁటికే ॥పల్లవి॥

మీఁదనాఁడ వచ్చుఁగాని వెనక వేఁడుకోరాదు
కూడేము మీకు పోదు కోపమింతేలే
నీడలు వేరై తోఁచు నిలువొక్కటే కాదా
యీడనాఁడ నుండే నంటా యేలనమ్మవే ॥ప్రాణ॥

అలుగఁగవచ్చుఁగాని అట్టె కిందు పడరాదు
కలసేరు మీకె పోదు కపటమేలే
పలుకు లెన్నైనాఁదోఁచు బాస వొక్కటే కాదా
పులకలి వేడవఁటా పొర్లనేఁటికే ॥ప్రాణ॥

తప్పు లెంచ వచ్చుఁగాని తారుకాణించరాదు
యెప్పుడు మీకెపోదు యెరవేఁటికే
అప్పుఁడిదే శ్రీ వేంకటాధిపుఁడు నిన్నుఁగూడె
కుప్పళించి నవ్వే నంటాఁగోరఁజించ నేఁటికే ॥ప్రాణ॥

(28-41)

భర్తపై పంతగించి ఉన్న భార్యకు చెలికత్తె- అతడు నీకు ప్రాణనాయకుడు. నీవు ప్రాణేశ్వరివి. అన్నిటిలోను నేర్పరివి. మరి ఈ చలమెందుకు? ఎప్పటికైనా మీరు ఒకటి అవుతారు. మీకోపం కూడా అంతేలే, నీడలు వేరువేరుగా అనిపించినా నిలువు ఒక్కటే కదా! అతడు అక్కడ ఇక్కడ ఉంటాడని ఎందుకు నమ్మతావు? అలగవచ్చుకాని మరీ క్రుంగిపోకూడదు. మీకు కలయిక తప్పదు. అంత మాంతానికి కపటం ఎందుకు? తప్పు లెంచవచ్చు కాని సరూ

పించకూడదు. మీ ఇద్దరి పొందు తప్పదు కాబట్టి ఎడబాటెందుకు? అని అనునయంగా నీతిబోధ చేస్తోంది.

## శ్రీరాగం

కోపమింతలో నేలే యెదురెదుర నేవుండి కొసరినాఁగొంతగాక
పైపైనేవున్నాడు చెయిపట్టి తియ్యఁగదే పంతగాడు గదెనీకంటెను
॥పల్లవి॥

మెత్తనిమాఁటలాడేవే అతనితో మేకులైనాఁగొంతగాక
పొత్తు లేకుండితేనే అతనికినీకుఁబండిపొల్లవోయునా వలపు
చిత్తమేల చిన్నఁబోయేవేపైపడి చెనకినఁగొంతఁగాక
హత్తియాడనుండేఁగాని తమియెల్లనీపైనే అతనికినీకంటెను
॥కోప॥

సారెసారె నేల మొక్కేవే యాతని సాదించినాఁగొంతగాక
తారిచూడకుండితే నిమిషములోననేతతివచ్చునా వయసు
నేరమేల యెంచుకొనేవే పతివద్దనిండుకున్నాఁగొంతగాక
కోరికోరినవ్వేఁగాని అతడు దగ్గరితే కిందుపడు నీకంటెను ॥కోప॥

సిగ్గువడీవేల కొంకేవేగోరికొనఁ జిమ్మినాఁగొంతగాక
వొగ్గి కాఁగిలించితేనే అతనినీ సందివుడివోయునా చలము
యెగ్గులేలయిఁకఁబట్టేనే (వే?) శ్రీ వేంకటేశ్వరుఁడిదెకూడెను
అగ్గవునీమోవిగంటిసేసెనింతేకానిగుట్టు అతనినీకంటెను ॥కోప॥

[28-76]

భార్యాభర్తలిద్దరూ ఒకరిమీదొకరు అలిగి ఉన్నప్పుడు చెలికత్తె భార్యకు ఉపదేశం చేస్తోంది. ఇంతలో నీకు కోపమెందుకు? అతడు నీకన్నా పంతగాడు కదా! అతని చెయ్యి పట్టుకొని తీసుకొని

రా! ప్రియుని మెత్తగా ఎందుకు మాట్లాడుతావు కొంత కటువుగా ఉండాలి మాటలు వలపుగొన్న వాడు పొత్తు కలిగి ఉండాలి. పైనబడి చెనకితే నీ చిత్తములో చిన్నపోవుటెందుకు? నీకు అతనిపై ఉన్న ప్రేమకన్నా అతనికి నీపైఉన్న ప్రేమే అధికం. సారెసారెకు ఎందుకు మొక్కుతావు? కొంతసాధించినా- మేలే. పతినేర మెందులకు ఎంచుతావు? సిగ్గుతో నీవేల గొణుగుతావు. యెగ్గులు చూపవద్దు. అతడు నీ కన్నా గుట్టు కలిగినవాడు" అని చెలికత్తె హితబోధ చేస్తోంది.

## ముఖారి

కందుగుందునందేకేఁ గలిగినదే
అందు లకే యలిగితే నంతలోనే మాయనే ||పల్లవి||

నెలత నీ మొగము వెన్నెలగాయఁబోరఁగున
అఁరుదురుము చీఁకటిదెచల్లిని
వలచిన రమణుఁడు వడినీతో నొకమాఁటు
అలిగి మాటాడకున్న నందుకే మాయనే ||కందు||

మిక్కిలి నీ మనసిది మెత్తనై తేబోఁరుగున
గక్కనఁజనుఁగొండలు గట్లాయను
చక్కన రమణుఁడు సరుసనినొక్కమాటు
ఇక్కువగోరవంటితే నిందుకేమాయనే ||కందు||

నడపుల నేనుగలు నటిఇంచఁబోరుగున
నడుమ సింహము నీకు నటించీనదె
అడరి శ్రీ వేంకటేశుఁడేటుగా దునీవుఁదాను
కొడిఁజంద్రుడుఁగల్వలై కూడిన మోమాయనే ||కందు||

[28-97]

అలిగిన నాయికకు చెలికత్తె- ఈవ్యసనం అందరికి ఉన్నదే, ఆ విషయానికే అలిగావెందుకు? నెలతా! నీ ముఖము వెన్నెలకాస్తుంటే నీ అందమైన కొవ్వు చీకటిని చల్లుతోంది. నిన్ను ప్రేమించిన ప్రియుడు అలిగి వెంటనే నీతో ఒకమాట మాట్లాడకపోతే అందుకు ఏమయ్యింది? నీ మనసు మిక్కిలి మెత్తనై ఉండగా చనుకొండలు అలా అయ్యాయి. సరసానికి నీ ప్రియుడు చెక్కిలిపై గోర గిల్లితే అందుకేమయ్యింది? నీ నడక ఏనుగు నడకను బోలియుండ నీ నడుము సింహమువలె నటిస్తోంది. శ్రీ వేంకటేశ్వరుడు నీతో కూడగా చంద్రుడు కలువలు కూడిన విధంగా ఉంది." అంటూ అలక మానమని హితవు చెబుతోంది.

## కాంబోది

మానవే మానవే నీ మంకుదనము
మానరాని విభునితో మరిచలమేంటికే ||పల్లవి||

సెలవుల లేంత నవ్వు చిందంగానే మాటలాడె-
చెలువునితో పలుక చెల్లునటవే
తెలివి వెన్నెలలోని తేటలుగా నిన్నుఁజూచి
పలచిన పతితోడ పట్టిమోనమేటికే ||మాన||

కన్నుల మొక్కులతోడఁ గట్టెదురనిలుచుండే-
పన్నిన జాణని తోడఁబంతమేటికే
సన్నలనే వినయము చల్లేటి రమణునితో
కిన్నెర మాటులతో నీకేరడము లేఁటికే ||మాన||

చేరికాఁగిలించుకొనే శ్రీవేంకటేశుతోడ
అరయ లేత్తసిగ్గులంత యేఁటికే

గారవాననిన్నుఁగూడి ఘనుఁడైన యతనితో
బీరమాడి పచ్చిసేసి పెనఁగఁగ నేటికే ॥మాన॥

[28-115]

భర్తపట్ల కినుక వహించి ఎంతకూ ప్రసన్నురాలు కాని భార్యకు చెలికత్తె నీతిబోధచేస్తూ- "నీ మొండితనరి వదలిపెట్టు. విడువరాని భర్తతో పంత మెందుకుఁ నీ పెదవుల చివరలో చిరునవ్వు కనిపించగానే చక్కగా మాట్లాడే ప్రియునిపై అలగవచ్చా! తెల్లని వెన్నెల తేటగా నిన్ను చూచి ప్రేమించిన భర్తవట్ల పనికిరాని మానం ఎందుకుఁ కన్నులతోనే మొక్కుతూ ఎదురుగా నిలబడిన నేర్పరియైన భర్తతో పంతమెందుకు? నీపట్ల వినయం చూపించే ప్రియునిపట్ల కిన్నెర మీటుకొంటూ ఉపేక్షఎందుకు? నీదగ్గరకువచ్చి నిన్ను కౌగిలించుకొనే -భర్త అయిన శ్రీవేంకటేశ్వరునితో ఇంతగా మనుసిగ్గు లెందుకు? గారవంతో నిన్ను కలసి గొప్పవాడైన అతని బట్టబయలు చేసి పెనగులాడటం ఎందుకు" అని వివరించి చెబుతోంది.

## కన్నడ గౌళ

చెలియరో యెన్నాళ్ళు రాఁజిన్న దానవా
కబికి తనాల మఱిఁగరఁగించవలదా ॥పల్లవి॥

సిగ్గువడేదాని చేతఁజిక్కనటే మగఁవాడు
యెగ్గు వట్టితే వలపు లింపవునటే
అగ్గమై యాతఁడొ సగ్గినందుకొ వెవిడెము
వొగ్గివొద్దఁగూచుండవే వొడిపట్టెనతడు ॥చెలి॥

నాలికత్తెన దానికినసమునా పొందులు
గోలతనాన నుండేను కూడుటయెట్టే

మేలములాడీనతఁడు మేకొని నవ్వఁగదవే
తాలిమిఁబిసుకవే పాదాలు చాఁచీనతఁడు ||చెలి||

యెనలేని అట్టడైతే నిచ్చకము పుట్టునా
పెనఁగితే ముచ్చటలు ప్రియము లేనా
అనిశము నిన్నుఁగూడె నలమేల్మంగవిభుఁడు
వినయాన మొక్కవే శ్రీ వేంకవేంకటేశుఁడతడు ||చెలి||

[28–290]

ముగ్ధ అయిన నాయికతో–చెలికత్తె "ఓచెలీ! నీవు ఎన్నాళ్లైనా చిన్నదానవేనా! శృంగారభావాలచేత పతి మనస్సును రంజింపచేయాలికదా! సిగ్గుపడే స్త్రీల చేత మగవాడు వశుడవుతాడా తప్పుపట్టితే ప్రేమ ఇంపవుతుందా! తాంబూలం ఇస్తున్నాడు అందుకో. ఒడిపట్టుకుంటున్నాడు అతని దగ్గర కూర్చో. మీరు కలుసుకొనేదెలా? అతను సరసాలాడుతున్నాడు. నీవు నవ్వరాదా! పాదాలు సాచాడు మెల్లగా పిసుకు. మితిమీరిన గట్టడిచేస్తే ప్రేమ పుడుతుందా! పెనగులాడితే ముచ్చటలు ప్రియమవుతాయా, కాబట్టి భర్తకు వినయంతో మొక్కు" అని పతిసేవా ధర్మాలను, అనురాగ విషయాలను తెలియ జేస్తోంది.

## బౌళి

ఏలలోఁగేవే పతినేమి సేసినా నేమాయ
మేలుగలదానవు మెరయఁగ వచ్చును ||పల్లవి||

పంతమాడరాదుగాని పలుమారుఁజెలులకు
చెంతనుండి విన్నపాలు సేయవచ్చును
వింతచూపరాదుగాని విభునితో సారెసారె
సంతోసానఁగూరిములు సాదించవచ్చును ||ఏల||

కక్కసించరాదుగాని కడుఁదమకము తోడ
చెక్కునొక్కికొనఁగోరఁ జిమ్మవచ్చును
వెక్కసాలు వద్దుగాని వెసనిమ్మపంటవేసి
నిక్కి చాచి రాకొట్టులు నెరపఁగవచ్చును. ॥ఏల॥

పెనఁగరాదు బీరముతోఁగాగిలించి
వొనరఁగ నీ చన్నుల నొత్తవచ్చును
మొనసి వేంకటేశుఁడిట్టె యలమేల్మంగవు
వనిచి యీతనితోడ నవ్వవచ్చును ॥ఏల॥

[28-409]

భర్తపట్ల భార్య ప్రవర్తించవలసిన తీరును చెలికత్తె నాయికతో- "భర్తనెందుకు లొంగదీసుకుంటావు? అతడు ఏమి చేసినా ఏమయింది. నీవు పంతమాడకూడదు కాని, దగ్గరుండి విన్నపాలు చేయవచ్చు. వింతలు చూపించకూడదు కాని, భర్తతో ప్రతిసారీ సంతోషంతో స్నేహం సాధించవచ్చు. కర్కశంగా ఉండకూడదు కాని, మిక్కిలి మోహంలో చెక్కునొక్కి వేడుకచేయవచ్చు. పెనగులాడుకోకూడదు. గట్టిగా కౌగిలించుకోవచ్చు. అలమేలు మంగవైన నీవు వేంకటేశ్వరుడైన అతనితో కలసినవ్వవచ్చు." అని ఆదేశించింది.

## ముఖారి

మట్టుతోను సొల యవే మగనితోను
దిట్టవై పదరితేను దిద్దుకొనరాదు ॥పల్లవి॥

మాటలాడ వచ్చుఁగాని మర్మములు నాటితేను
గీఁటించిమీఁదటఁ బెల్లగించంగరాదు

కాటుక కన్నులసన్న గావించవచ్చుఁగాని
పోటిపెట్టియడిగితే పోలబోంకరాదు ॥మట్టు॥

నవ్వనవ్వవచ్చుఁగానినడు మనెగ్గుపట్టితే
పువ్విళ్లూర మందువోసి వుడుపరాదు
పవ్వళించి వుండఁగాను పాదాలొత్తవచ్చుఁగాని
చివ్వనఁగాఁగిలించితే సిగ్గుపడరాదు ॥మట్టు॥

మొక్క మొక్కవచ్చుఁగాని మోములంటుకొంటేను
కక్కసించి నీరువోసి కడుగరాదు
అక్కన శ్రీవేంకటేశునలమేల్మంగవు నీవు
ఇక్కడ నన్నేలినాఁడు యెలయించరాదు ॥మట్టు॥

[30-320]

చెలికత్తె నాయికకు- నీవు భర్తతో గుట్టుగా ప్రవర్తించు. సాహసివై ప్రవర్తిస్తే ఉపయోగంలేదు. హాస్యానికి మాటడవచ్చు కాని, హృదయాన్ని గాయపరచేవిధంగా మాటాడకూడదు. ప్రియుడు పవళించి వున్నప్పుడు పాదాలు వొత్తవచ్చు కాని, అతను కౌగిలించుకొంటే సిగ్గుపడకూడదు. అతనికి మొక్క వచ్చు కాని, మొక్కినప్పుడు అతనికి మోముకు నీ మోము తాకితే అసహ్యించుకొని నీళ్ళతో కడుగకూడదు" అని హితబోధ చేస్తోంది.

## ఆహిరినాట

నా విన్నపము వినవే నలినాక్షి
చేవమీరనీకు బుద్ధి చెప్పితిఁజుమ్మీ ॥పల్లవి॥

చనవరి తనమున సాదించుకంటేను
వినయముతో విభుని వేఁడుటమేలు

కనుచూపునాటఁజూచి కాఁతాళించు కంటెను
మనసు రంజిల్లఁగ మాటాడుటే మేలు ॥నావి॥

పంతములు నెరపుచు బయలీఁదించుటకంటె
చెంతనుండి ప్రియములు చెప్పుట మేలు
వంతలనొట్లు వెట్టివల్లలఁబెట్టుటకంటె
చింతదీర నూడిగాలు సేయుట మేలు ॥నావి॥

పల్లదానఁ గాగిలించి పచ్చిగాఁజేయుటకంటె
చల్లఁగా వలపుసారెఁజల్లుట మేలు
కొల్లఁగానలమేల్ మంగకూడె వేంకటేశ్వరుఁడు
చిల్లర సిగ్గులకంటె చెనకుట మేలు ॥నావి॥

(30-338)

నలినాక్షీ!" నా విన్నపాన్ని విను. ఇదివరకే నీకు మిక్కిలిగా ఇంగితం నెరపియున్నాను. చనవుతో భర్తను సాధించడంకన్నా వినయంగా భర్తను వేడుకోవడం మేలు. కంటితో తీక్ష్ణంగా చూసి కోపగించుకోవడంకన్నా మనసు రంజిల్లే విధంగా మాట్లాడడం ఉత్తమం. పంతాలతో బట్టబయలు కావడంకన్నా దరిచేరి మంచిమాటలు చెప్పడం మంచిది. వంతులతో ఒట్లు పెట్టుకోవడం కన్నా కోరిక తీరేవిధంగా పతిసేవలు చేయడం మంచిది. పొగరు తనంతో కౌగిలించుకొని అసభ్యంగా ప్రవర్తించడం కంటే చల్లగా వలపు చల్లడం మేలు" అని చెలికత్తె నాయికకు భర్త పట్ల వుండవలసిన అనురాగాన్ని గౌరవాన్ని గూర్చి తెలియజేస్తోంది.

## ముఖారి

ప్రియములు చెప్పఁగాను బిగియనేల
రయమున లోనికి రమ్మనవేనేవు ॥పల్లవి॥

వలచినదానికి వాసులెంచుకోఁదగదు
చెలిమి గలదానికి చింతవలదు
కలసిన యిల్లాలికి కాదుగూడ దనరాదు
పిలువవే నీ మగనిఁ బేరుకొని యిపుడు ॥ప్రియ॥

పాయ లేనిదానికి వంతాలకుఁబని లేదు
పాయపుదానికి నెగ్గుపట్ట నేఁటికి
చాయకత్తైనదానికి సాదించి పోరఁగూడదు
చేయివట్టి తియ్యఁగదే చెనకి యీతనిని ॥ప్రియ॥

చుట్టమైన దానికి సోదించి చూడఁగరాదు
గుట్టెరిఁగినదానికి గుంపించనేల
ఇట్టె(శ్రీ) వేంకటేశుఁడే లెనిన్ను నింతలోనె
ముట్టి కాఁగిలించుకో వేముదమందీఁదాను ॥ప్రియ॥

(30-528)

ప్రియునిపై అలిగిన నాయికకు చెలికత్తె నీతిబోధ చేస్తూ- మంచి మాటలు చెబుతుంటే బిగుసుకు పోతావెందుకు? వెంటనే అతన్ని లోపలికి రమ్మని పిలువు. ప్రేమించిన స్త్రీ వాసులెంచుకో కూడదు. స్నేహంతో ఉన్న స్త్రీ చింతించకూడదు. కలసిన ఇల్లాలు కాదు కూడదు అనకూడదు. మగనిని పేరుపెట్టి పిలువు. ఎడబాటుగా ఉంటలేనిదే పంతాలకు పోకూడదు. వయసులో ఉన్న స్త్రీ తప్పు పట్టడం ఎందుకు సాధించి కయ్యానికిపోకూడదు. నీ భర్తను ప్రేమతో

చేయిపట్టి దగ్గరకు తీసుకో. బంధుస్త్రైన స్త్రీ శోధించి చూడకూడదు. గుట్టుతో ఉండే స్త్రీ బట్టబయలు చేయడం ఎందుకులని ఏయే గుణాలు కలిగిన స్త్రీ ఏయే విధంగా ఉండాలి అనే స్త్రీ ధర్మాలను వివరి స్తోంది.

## మాళవి గౌళ

ఇట్టుండ వద్దా పతికి నీడు జోడైన వనిత
మట్టుమీఱ కెంతైనా సమ్మతి నుండఁగాని ॥పల్లవి॥

వలచిన కామిని వాసివంతు లెంచదు
చెలరేఁగి చెప్పినట్టు సేసుఁగాని.
తలఁపులో మెలఁగేది తన గర్వము చూపదు
నెలకొన్న ప్రియము లేనించుగాని ॥ఇట్టు॥

మరిగిన దెప్పుడును మనసు విరుచుకోదు
తరితీపుదప్పకుండా తగులుఁగాని
సరిఁబొందు జరపేది సణఁగులు రాల్చదు
కరఁగ మాటాడి అలుకలు దీర్చుఁగాని ॥ఇట్టు॥

కలవుకోలైనది కడు వేసరించదు
పొలసి రతిఁజవ్వులు పుట్టించుఁగా
అలమేలు మంగనూ జైనదె శ్రీ వేంకటేశ్వరుఁ-
డెలిపి తెలివిరతిఁ దేలించుఁగాని ॥ఇట్టు॥

[30—541]

భర్తకు ఈడు జోడైన స్త్రీ ఇలా ఉండాలని చెలికత్తె ద్వారా నాయికకు హితవు-

మరి విరాళకుండా అనుకూలవతిగా ఉండాలి. ప్రేమించిన స్త్రీ వాని వంతులెంచదు. విజృంభించి చెప్పినట్లు చేస్తుంది. గర్వాన్ని చూపదు. తనలోని అనురాగాన్ని చూపుతుంది. ఆతని పొందు మరిగి నది మనసు విరుచుకోదు. మనసు కరిగే విధంగా మాట్లాడి అలుకలు తీర్చుతుంది. భర్త కలువకోలుగా ఉన్నా విసుగు చెందదని. ఈ సంకీర్తనలో స్త్రీ నీతులు చెప్పబడ్డాయి.

## రామక్రియ

ఇందాఁకా రాఁకటంటా నేల సాదించేవు
ముందుగా నీవితనికి మోవి ఇయ్యఁగదవే ॥పల్లవి॥

పిలువఁగఁ బిలువఁగ బిగిసేవు పతితోను
చలమరి తనమేలే సతికి
చెలపల చెమటలు చెక్కుల వడియఁగ
అలముచుఁ బెనఁగీ నతనిఁ జూడఁగదే ॥ఇందా॥

చూడఁగఁ జూడఁగ జునిగేవు తెరలోన
జాడదప్పఁగ నేలే సతికి
వాడుమోము తొడపలవులు చల్లుచు
యీడనేవున్నాఁడు ఇతనిఁ జూడఁగదే ॥ఇందా॥

చెనకఁగఁ జెనకఁగ శ్రీ వేంకటేశ్వరునెడ
చనవియ్యకుండనే లే సతికి
తనిసి నీ కాఁగిటఁ దగ నన్ను మెచ్చి మెచ్చి
యెనసి మన్నించె నితనిఁ జూడఁగదె ॥ఇందా॥

(31-88)

భర్త ఇంకా రాలేదని అతనిలో తప్పులు వెదకుతున్న భార్యతో చెలికత్తె-

నీవు అతనికి మోవి ఇవ్వు. పతి నిన్ను పిలిచే కొలది మరీ బిగుసుకు పోతున్నావు. చలమరితనం సతికెందుకు? చెమట బిందువులు చెక్కులమీద పడేలా అతనితో పెనగుతూ అతన్ని చూచాడు. అతడు నిన్ను చూసే కొలది తెరలో నక్కి ఉన్నావెందుకు? వాడిన మోముతో ప్రేమ చల్లుతూ ఇక్కడే ఉన్నాడు. అతని వంక చూడు అతడు ప్రార్థేయపడే కొలదీ చనవెందుకివ్వవు? అని భర్తపట్ల విధేయురాలై మెలగమని నీతిబోధ చేస్తోంది.

## వరాళి

ఎటువంటి దానవే యెన్నటికే మొగమాట
పటుగతి నీకతఁడు పంతమియ్యఁగాను ॥పల్లవి॥

తలవంచనేమిటికే తరుణినీ నాయఁకుఁడు
పిలిచి నీ చేయిపట్టి పెనఁగఁగాను
చలము లింకా మరియు సాదించనేమిటికే
వెలలేని వేడుకల వేఁడుకొనఁగాను ॥ఎటు॥

చింతించనేమిటికె చెక్కుచేతనుఁ జేర్చి
పొంతనాతఁడు నిన్నుఁ బొదుగఁగాను
ఇంతబిగువేమిటికే యెదుటనే నిలుచుండి
మంతనమున నిన్ను మన్నించఁగాను ॥ఎటు॥

సిగ్గులివి యేమిటికే శ్రీ వేంకటేశ్వరుఁడు
అగ్గమై కాఁగిటనే అలద్దఁగాను

యెగ్గు లేమిటికే నేడిచటనంతోసముతో
వెగ్గళవు రతులలో వెలయించఁగాను ॥ఎటు॥

[31-298]

భర్తపట్ల మొగమాటం చెందుతున్న భార్యతో చెలికత్తె-నీ నాయకుడు చేయిపట్టి పిలిచి పెనగులాడుతుంటే ఎందుకు తలవంచుకుంటావు ఎంతో వేడుకతో అతడు వేడుకుంటూవుంటే అతనిపట్ల వంతమెందుకు సాధిస్తావు? నీ ప్రక్క చేరి పాడ గుతుంటే చెక్కున చేయి చేర్చిచింతించడం ఎందుకు? ప్రేమతో నిన్ను మన్నించినా నిలుచుకోని బిగువెందుకు చూపుతావు? నీ భర్త అయిన శ్రీవేంకటేశ్వరుడు నిన్ను కౌగిటిలో చేర్చి అదుముతుంటే సిగ్గు పడతావెందుకు? మంచి రతులలో నిన్ను సంతోషపెడుతుండగా ఇంకా ఎగ్గులెందుకు? భర్తపట్ల అనురాగ విషయంతో సుఖంగా ఉండమని స్త్రీ ధర్మాన్ని బోధిస్తోంది.

## 3. 4. గుట్టుగోప్యం, శీలసంపదలో చెలికత్తె బోధ

దక్షిణ నాయకునిపట్ల స్త్రీ గుట్టుగా ఉండాలని, ఇల్లాలికి శీలమే మూలధనమని చెలికత్తె నాయికకు హితవు చెప్పడం ఈ భాగంలోని సారాంశం. ఈ విషయాన్ని బలపరిచే సంకీర్తనలను వివరణతో పాటు ఇవ్వడం జరిగింది.

అలాంటి స్త్రీధర్మాలలో ముఖ్యంగా కుటుంబ స్త్రీకి శీలం, సిగ్గు, గుట్టు అనేవి ప్రధానమైనవి. దక్షిణ నాయకుడైన భర్తను తూలనాడక కోపం మాని, అనురక్తురాలుగా ప్రవర్తించమని, నాయకుని నలుగురి ఎదుట రట్టడిచేయవద్దని, నాయకుడు గుణవంతుడని అనుమానం వదలి అనురాగం పెంచుకొమ్మని గుట్టు కాపాడుకోడానికి నాయికా నాయకుల శృంగార చేష్టల వల్ల ఏర్పాడిన శృంగార

చిహ్నాలను సరిదిద్దుకొమ్మని, భార్యాభర్తల ప్రణయ కలహం ఇతరులకు తెలియనీరాదని, పతితో ప్రత్యక్షంగా కలహానికి దిగరాదని చెలికత్తె నాయికకు హితవచనం చెబుతోంది.

ఈ అంశానికి సంబంధించిన సంకీర్తనలను వాటి వివరణ క్రిందపొందు పరచడం జరిగింది.

## దేసాళం

ఈపాటి ఉపచారమిది చాలదా
చేపట్టినేనిఁక నిన్నుఁజేసేదేమీ ॥పల్లవి॥

అందరితోనుఁ జెప్పక అట్టెమనపొందులెల్లా
అంది ఆకెంతోఁజెప్పితివదిచాలదా
చెందినాఁటదానికీ సిగ్గులే సింగారములు
నిందలమగవాఁడవునీకేమయ్యా ॥ఈపా॥

అంగపుమేనిగురుతులాపెకేచూపితిగాని
అంగడిబెట్టవైతి వదిచాలదా
ముంగిట నిల్లాలికి మించిన సొమ్మణఁకువ
చెంగటనీవు దొరవు చెప్పనేటికయ్యా ॥ఈపా॥

అంకెలమాతోసాటికి ఆకెనే యేలితిగాని
అంకించితరుల నేలవది చాలదా
మంకులేని నేర్పరికి మానమే మూలధనము
యింక శ్రీవేంకటేశ నిన్నేలితివి మేలయ్యా ॥ఈపా॥

(26-443)

దక్షిణ నాయకునితో ఒక నాయిక తన వేదనను గూర్చి-

సంసారంలోని పొందులన్ని రెండో నాయికకు చెప్పావు. స్త్రీకి సిగ్గే సింగారము. మన పొందులు రెండో నాయికకు తెల్పితే గుట్టుగా ఉండదు. నీవైతే మగవాడవు నీకేమీకాదని, మన సంగమంలో కలిగిన మేని గుర్తులు ఆమె కెందుకు చూపావు? ఇల్లాలు అణకువ కలిగి ఉండడమే గొప్ప ఆభరణం. చెంత నీవు ఉంటే ద్వార పక్కన ఉన్నట్లే, మంకుతనంలేని నేర్పు కలిగిన ఇల్లాలికి శీలమే మూలధనము అని నాయిక స్త్రీలందరికీ వర్తించే విధంగా నీతిని గూర్చి నాయకునితో తెలుపుతోంది.

## రామక్రియ

వద్దు వద్దమ్మా యింతవాడు లాతనితోడుత
పొద్దు వోని సుద్దులెల్లా పోగులై నిలిచేను ॥పల్లవి॥

కోరికలు దఱచైతే కోపములు దఱచౌను
మారుకొంటే మీఁద మీఁద మంకు వట్టును
సారెసారెఁబతినేల సాదించేవేనీమీఁది-
పేరడి వలపు పెక్కు ప్రియురాండ్రఁదెచ్చేను ॥వద్దు॥

చెనకులు గడునైతే చిమ్ముఁరేఁగుఁదిట్లెల్లా
పెనఁగబోతేనట్లే బిరుదెక్కును.
కినిసి యీతనినేల కెరలి తిట్టేవే నీపై
మనసే పిక్కటిల్లి యీమగఁవలెఁదెచ్చేను ॥వద్దు॥

నయములు మించితేను నగవులు జాలువారు
నియతినలమేల్మంగనిన్నుఁగూడఁగా
దయవెట్టె శ్రీవెంకటోత్తముఁడు యింతేలేసిగ్గు
ప్రియము నీమీఁదిదేయీ పేరంటాండ్లఁదెచ్చేను

[227-23]

అమ్మా! దక్షిణ నాయకుడైన ప్రియునితో ఇంతగా వాదులాటవద్దు. కోరికలు ఎక్కువైతే కోపాలు కూడ ఎక్కువవుతాయి. ఎదిరిస్తే అలగడం ఎక్కువ అవుతుంది. మాటిమాటికిభర్తను సాధించవద్దు. మితిమీరిన వలపు ఎక్కువ నుంది ప్రియురాండ్రను తెచ్చింది. పెనగులాటలు ఎక్కువైతే తిట్లు అనేకమవుతాయి. కోపంతో ఇతన్ని గట్టిగా తిట్టినందుకే నీపై మనసు ముక్కలైపోయి ఈ మగువలను తెచ్చాడు. మంచితనం చూపిస్తే నవ్వులు జాలువారుతాయని చెలికత్తె నాయికకు హితబోధ చేస్తోంది.

## దేశాళం

ఇక్కువైన నీ కనుఁగొం డెట్టుండినానేమి
పెక్కుసతులుఁ గలుగు ప్రియుఁడాతఁడు ॥పల్లవి॥

వేమారు నాతని వెంగెములాడకువే
కామించి యున్న సిగ్గరి యాతఁడు
చేముంచి కొనగోరఁ జిమ్ములు చిమ్మకువే
నేమముతో నుండేటి నిండువారయతఁడు ॥ఇక్కు॥

అట్టుసేసి యందరితో నంతులనాడకువే
గుట్టు తోడనుండేటి గుణియాతఁడు
చుట్టి చుట్టి యాతని మెయిసోదించి చూడకువే
నెట్టుకున్న తప్పులేని నిజమరి యాతఁడు ॥ఇక్కు॥

కొచ్చి కొచ్చి నీ వంతకొంత కొసరకువే
ఇచ్చకుఁడు మొదలనే హితుఁడాతఁడు
ఆచ్చపుటలమేల్మంగ నలయించకువే నిన్ను
విచ్చనవిఁగూడె శ్రీవేంకటేశుఁడతడు ॥ఇక్కు॥

[28-208]

నీ ప్రియుడెలా ఉంటేనేమి? అతడు అనేకసతులు కలిగిన ప్రియుడు. అతడు ఇష్టపడివున్న సిగ్గరి. నియమంతో ఉండే నిండు దొర. కాబట్టి అతనితో పలుమార్లు తమాషాలాడవద్దు. అతడు గుట్టుతో వుండే గుణవంతుడు. ఏమాత్రం తప్పలేని సత్యవంతుడు. కాబట్టి అతని శరీరాన్ని శోధించి చూడవద్దు నీవు అంతగా అతన్ని చిలిపిచిలిపిగా కసరవద్దు అతడు ప్రియమైనవాడు. మొదటినుండీ మంచి వాడు. కాబట్టి అతన్ని బాధపెట్టవద్దు అని చెలికత్తె నాయికకు హిత బోధ చేస్తోంది.

బౌళి

చెలినీవు మొదలనే సిగ్గరి పెండ్లికూఁతుర-
విలనింత పచ్చిదేరీ నిదివో నీ భావము ॥పల్లవి॥

చెక్కుల వెంటాఁ గారే చెమటదుడుచుకోవే
చక్కఁబెట్టుకొనవే నీ జాఱినకొప్పు
అక్కమీఁదఁ బెనగొన్న హారాలు
చిక్కుదియ్యవే యిక్కువలనీ కోరికవీడె కె(రె?)నిపుడు
॥చెలి॥

పెదవిమీఁది కెంపుల బేంట్లురాలుచుకోవే
చెదరిన ముంగురులు చేతదువ్వవే
వదలినపయ్యెద చివ్వన బిగించుకొనవే
పదిఁబదిగా నీనోము ఫలియించె నిపుడు ॥చెలి॥

తిలకము గరఁగెను దిద్దుకోవె నొసలను
కలసిన గురుతులు గప్పుకొనవే
యెలమి(శ్రీ)వేంకటేశుఁడే లెనల మేల్ మంగవు
తలఁచిన తలఁపులు తలకూడెనిపుడు ॥చెలి॥

(28-149)

చెలీ! నీవు ముందుగనే సిగ్గరి పెండ్లి- కూతురవు, నీ మనస్సు ఇంతస్పష్టంగా తెలుస్తోంది. చెక్కుల వెంటకారే చెమట తుడుచుకొని జారిన కొప్పు సరిదిద్దుకో. వక్షస్థలంపై పురులుగొన్న హారాలు చిక్కు తీసుకో. నీ కోరిక ఫలించింది. చెదిరిన ముంగురులు చేతితో దువ్వుకో. జారినపయ్యెదను గట్టిగా బిగించుకో. ఇప్పుడు నీ నోము ఫలించింది. తిలకం కరిగిపోయింది. నీ నొసటన తిలకం దిద్దుకో. నాయకునితో సంగమించినందువల్ల ఏర్పడిన గుర్తులను దాచుకో, అని ముగ్ధ అయిన నాయికకు చెలికత్తె సంగమ శృంగార విషయంలో మెలకువలు చెబుతోంది.

## కన్నడ గౌళ

ఇతర కాంతల చూచి యేమనినివ్వదురో
రతివేళ చేఁతలు మఱఁగు చేయఁగదవే ||పల్లవి||

సమరతి యాతనితో సలుపఁగాఁబొడమిన-
చెమటూర విసరవే చెలువునికి
తమలమప్పుడునీకు తమితోడఁబెట్టెనేమో
అమరవేరొక్క విడెమంది చేతికియ్యవే ||ఇత||

కప్పుకొన్న పచ్చడము కడునెరివిరిగెను
యెప్పటి వలెనే విచ్చియియ్యఁగదవే
లప్పలై గందమురాలీ లావునఁ బెనఁగెనేమో
చొప్పుఁగనకుండాఁగస్తూరి మీఁదఁబూయవే ||ఇత||

సరసమాడఁగనేమో తురుమువీడి వున్నది
విరులుముడుపవే వేవేగను

అరిది (శ్రీ) వేంకటేశుఁడలమేల్ మంగవిభుఁడు
నెరులచిక్కు. దిద్దవేనెట్టననన్న లేసు ॥ఇత॥

[28–476]

ప్రియునితో కలసిన సంగమగుర్తులు ఇతర కాంతలుచూచి నవ్వుకుంటారు. వాటిని మరగుపరచుకో. రతి సమయంలో పట్టిన చెమట ఆరిపోయేలాగా అతనికి గాలి విసురు. ప్రేమతో నీకు తాంబూలం అప్పుడు ఇస్తాడుకదా! ఇప్పుడు నీవే విడెము విభుని చేతికి అందించు. బలంగా పెనగులాడావేమో శరీరంపై నున్న గంధంరాలిపోయింది. కాబట్టి మళ్ళీ కస్తూరి పూయమని, సరసమాడడం వల్ల అతని కొప్పు వీడిపోయింది వెంటనే పూలు ముడువమని, నాయిక రతి వేళలో అలసిపోయివున్న తన విభునికి సేవలు చేయమని చెలికత్తెను ఆజ్ఞాపిస్తోంది.

## హిందోళం

ఇంతకంటె వేడుకలేమి చెప్పేది
కాంతల కెప్పుడునివి కలుగఁగవలయు ॥పల్లవి॥

పడతికినెంచి చూడపాయమమే సింగారము
జడియని వోరపే చక్కఁదనము
విడువని తనగుట్టె వింతవింత విలాస్త (స?) ము
చిదుముడి మురిపెమే చెలఁగు విభ్రమము ॥ఇంతా॥

మునుకొన్న పెనుసిగ్గే మోహనాకారము
తనలోని యణఁకువే తరితీపు
చెనకే వోయ్యారము చెప్పరాని చెలువము
వినయమే యెప్పుడూ వెలలేని గుణము ॥ఇంత॥

చిట్టకవుఁజేఁతే చిమ్మురేఁ చేటిసాబగు
నెట్టుకొన్న వోరుపే నేరు పెల్లాను
ఇట్టి శ్రీ వేంకటేశ ఇన్నిటానలమేలుమంగ
పట్టపుదేవి యాయనీ భావమే వొప్పిదము ॥ఇంత॥

[30-311]

స్త్రీలకు ఉండవలసిన లక్షణాలను గూర్చి చెలికత్తె వివరించడం ఇందులో కనిపిస్తుంది.

స్త్రీకి యుక్త వయస్సే సింగారం. బెదురులేని భావమే చక్కదనం. తవలోని గుట్టు విడువక కాపాడు కోవడమే వింతైన విలాపం. కమ్ముకొన్న సిగ్గే సుందరరూపం. అణకువే ఇంపు. ఒయ్యారమే అపురూపమైన అందం. వినయమే వెలలేని గుణం. ఓర్పుగలిగి ఉండడమే నేర్పు అని, వీటన్నిటిలోనూ నాయిక అయిన అలమేలుమంగ పట్టపుదేవి అయ్యిందని చెలికత్తె నాయకునికి తెలుపుతోంది.

## పాడి

కలగూరావలపేమి గనముగాఁగొసరఁగ
పలుకుఁబంతము నొకపాటిగావలదా ॥పల్లవి॥

చలమేప (ఫ)లమూ సారెసారె రమణుడు
పిలిచితే రారాదా బిగియనేల
కలయక మానేరా కాఁపిరాలు సేసేవారు
చెలికత్తియల చేతఁ జెప్పించుకొందురా ॥కల॥

చెక్కుచేయే సింగారమా చేరెతఁడుమాటాడఁగా
గక్కన మాటాడరాదా కమ్మటి నీవు

వొక్కటిగాక మానేరా వొడఁబాటుగలవారు
ప్రక్కటగా వట్టిరాఁపులుసేసఁకొందురా ॥కల॥

మంకుఁదనమే వుంకువా మతి శ్రీ వేంకటేశుఁడు
సంకెదీరనిన్నుఁగూడె చనవీగాదా
అంకెగాక మానేరా అలుమగఁడైనవారు
సుంకముగార తమలోన సాఁయించుకొందురా ॥కల

[31-226]

ప్రియునిపట్ల మౌనం వహించి వున్న నాయికను చెలికత్తె హెచ్చరించడం ఇందులో కనిపిస్తుంది. ప్రియుడు మాటిమాటికి పిలుస్తుంటే రావచ్చుకదా! కౌగిలించుకోవచ్చుకదా! కాపురాలు చేసే స్త్రీలు భర్తలను కలుసుకోకవుంటారా, చెలికత్తెల చేత చెప్పించుకుంటారా, నీకు చెక్కుమీది చేయేసింగారమా! నీ దగ్గర చేరిన అతడు మాట్లాడుతుంటే అతనితో వెంటనే మాట్లాడ వచ్చుకదా! ఒక్కటై కలసి మెలసివుండాలి కాని దూరంగా ఉంటారా? అని వినయంగా చెలికత్తె నాయికను మందలిస్తోంది.

## వరాళి

ఏఁటికి వేగిరించేరే యెఱఁగని దానవటే
కూటమి గలుగుదాఁకాఁగొసరరాదు ॥పల్లవి॥

బలువుఁడయిన యట్టిపతితోడ సతులకు
చలము సాదించరాదు జంకించరాదు
వలవక తొలుతనే వాడికగాఁ బేరుకొని
పిలువఁగరాదు మరి బిగియరాదు ॥ఏటి॥

వెక్కసమయినయట్టి వేడుక కానినంత
కక్కసించరాదు మతికరచరాదు
నిక్కమూడకుండగాను నేరుపులువచరించి
పెక్కుమాటలాడరాదు పెనగరాదు ॥ప్రతి॥

చేతికి లోనైన యట్టి (శ్రీ) వేంకటేశ్వరుని
కాతరించరాదు మరి కాదనారాదు
యీతడేవన్నిటుగూడి ఇచ్చకుడై వుండగాను
యేతులు నెరపరాదు యెలయించారాదు ॥ప్రతి॥

[31-306]

తన భర్తను పొగుడుతున్న చెలికత్తెలను నాయిక మందలించి భర్తపట్ల భార్య ఎలా మెలగాలో తనకు తెలుసు అంటూ ఆ గుణ గణాలను వివరిస్తోంది.

బలవంతుడైన పతితో సతులు పంతం సాధించకూడదు. బెదిరించకూడదు. పలచకముందే అలవాటుగా పిలువరాదు. బిగియకూడదు. గొప్ప విలాసవంతుడైన భర్తను కోపగించకూడదు. అతిగా మాట్లాడకూడదు. తనకు వశుడైన విభుని బాధపెట్టకూడదు. కాదని చెప్పకూడదు. హద్దు మీరకూడదు! అని నాయిక తెలుపుతోంది.

## కాంబోది

ఒక్క మొగనాండ్లకు వోరటు లెందాకానే
వెక్కసపుబొత్తుగూడి వేడుకతో నుందమే ॥పల్లవి॥

అప్పుడు నేనన్న మాటలన్నియు నోరుచుకోవే
చెప్పిన నా ప్రియములు చేకొనవే

యెప్పుడూ నక్కచెల్లెండ్ల మేఁటికి మనలోవాదు
కప్పిన పొందులతోడ కాఁపురాలుసేతమే ॥ఒక్క॥

మనలోనిఁక సవతిమచ్చరాలు మానుదమే
వొనర బాసలు సేసుకుందుదమే
ననుపుఁ జుట్టాలమై నవ్వుతాఁ జెలఁగుదమే
మనసు లొక్కటిగాఁగ మచ్చికలుసేతమే ॥ఒక్క॥

యెగ్గులునుఁ దప్పులును యెన్నఁగ నెంచవలదే
వొగ్గివరుసవంతుల నొద్దికొందమే
సిగ్గుదేరనిన్నాళ్ళనన్నాళ్ళ శ్రీవేంకటేశుఁడు గూడె
తగ్గని యానందాన తనివినొందుదమే ॥ఒక్క॥

[31—429]

సవతులైన నాయికల అన్యోన్యత ఈ సంకీర్తనలో చెప్పబడింది. మనం ఒక్క మగవానికి భార్యలం. మనలో కలతలెందుకు. ఐక్యమత్యంగా ఆనందంగా కలసి వుందాము. నేను ఇంతకు మునుపు అన్నమాటలకు బాధపడవద్దు, ఓర్చుకో. మనం అక్కా చెల్లెళ్ళం, కలసి మెలసి కాపురాలు చేద్దాము. సవతి మత్సరాలు మానుకుందాము. ఆ విధంగా ప్రమాణాలు చేసుకుందాము. ఇష్ట బంధువులై నవ్వుతూ ఉందాము. లోపాలు, తప్పులు లెక్కపెట్టవద్దు. వరుస వంతుల ప్రకారంగా ఒద్దికగా భర్తపట్ల మెలగుదాము. అని ఒక నాయిక ఇంకో నాయికతో హితవచనాలు పలుకుతోంది.

# 3. 5. అనురాగ విషయంలో చెలికత్తె హితవు

శృంగార విషయాలలో నాయిక నాయకుని పట్ల మెలగవలసిన తీరు, అతని పట్ల చూపే అభిమానం, ప్రేమ మొదలైన విషయాలను చెలికత్తె స్త్రీకి హితబోధ చెయ్యటం ఇందులో కనిపిస్తుంది. ప్రియుడు లేదా భర్తపై అనురాగం కలిగి సిగ్గువదలి ఆకుమడుపులందించటం లాంటి విషయాలలో నాయిక ఎలా మెలగవలసింది. నాయకుని లాలనగా [illegible] కల్పించుకోవడానికి నేర్పు, సరసత్వం, రసికత ప్రదర్శించవలసిన తీరు, నాయకుడు నవ్వినా, చెనకినా, పెనగులాడినా అటు[illegible]స్నేహితంగా మెలగాలనీ ప్రియుని ఇష్టానికి అనుకూలంగా ఉండాలని, మాటనేర్పరితనంతో ప్రియుని తూలనాడరాదని, ప్రణయకలహంలో కోపతాపలు ఉండరాదని, విరహంతో ఉన్న ప్రియుని మచ్చిక చేసుకోవాలని చెలికత్తె నాయికకు హితవు చెప్పడం ఈ భాగంలోని విశేషం.

ఈ విధమైన హితబోధలను తెలియజేసే సంకీర్తనలను, వాటి వవరణను ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

## దేసాళం

మెఱుఁగుఁజెక్కుల అలమేమంగా
తరి(తి?) తోడి రతులను నైవారవమ్మా ॥పల్లవి॥

చనవులు నీకిచ్చి చక్కని వదనమెత్తి
పెనఁగీ నాతఁడు నిన్నుఁ బ్రేమతోడను
కనువిచ్చి చూడవమ్మ కందువలనవ్వవమ్మ
మనసిచ్చి యాతనితో మాటలాడవమ్మా ॥మెఱు॥

పొందులు నీతో నెరపి పూఁచినీపై (జేయి వేసి
చిందినీపై నతఁడు చెఱుఁజెమట
విందుల మోవియ్యవమ్మ వేడుకలు చూపవమ్మ
అందుకొని ఆకుమడి చాతని కీవమ్మ ‖మెఱు‖

(26-463)

చెలికత్తె నాయిక అయిన అలమేలు మంగతో- లావణ్యాపు చెక్కులు కలిగిన అలమేలుమంగా! నీవు ప్రేమమీరగా రతులలో అతిశయించు. నీ ప్రియుడు నీకుచనవిచ్చి నీసుందరమైన ముఖాన్ని పైకెత్తి ప్రేమతో పెనగులాడుతున్నాడు. కన్నులు తెరచి చూడు. మృదువుగా నవ్వు. మనసారా అతనితో మాట్లాడు. నీప్రియుడు నీపై మచ్చికలు చూపి నీపై చేయివేశాడు. స్వేదబిందువులు నీపై చిందించాడు. కమ్మని నీ మోవి ఇవ్వు. ముచ్చట చూపు. ఆకుమడచి అందివ్వు. నీ ప్రియుడు నీపై కరుణచూపి నిన్ను కౌగిలించుకొని నీతో కలశాడు. అతని సంగతులు అడుగు. నీ ఒయ్యారాలన్నీచూపు. తతని వక్షస్థలంపై అమరి యుండు అని లాలనగా చెబుతోంది.

## శుద్ధవసంతం

మాపుదాఁకా యేమనిన మంకుదేరేవా
తీపులు చల్లుకనీలోఁ దెగడేదే నా పని ‖పల్లవి‖

చలము సాదించరాదు సణఁగులఁదిట్టరాదు
వలచిన దాననిన్ను వంచుకోరాదు
తెలివిదెచ్చుకనీతో తేటలుగానవ్వనవ్వి
కెలసి ఇచ్చకమాడిగెలిచేదే నా పని ‖మాపు‖

పెనఁగడగదు నీతో బిగువు చూపఁదగదు
వనిచిన దాననీతో నాలిదగదు
మనసు పట్టుకనీ మర్మములు సోఁకించి
చనవుసేసుకుండేది సంగతైననాపని ॥మాపు॥

పొందుసేయ కొఁకఁబోదు భోగించి మెచ్చకపోదు
విందువంటి దానమాట వినకపోదు
కందువతోడుత శ్రీవేంకటేశ నేఁగూడితి
యిందునే పాయకవుండి యెనసేదేనాపని ॥మాపు॥

(26-499)

నాయకుని ఏ విధంగా రంజింప చేయాలి. ఎలా ఆకట్టుకోవాలి అంటూ తన ధ్యేయాన్ని నాయిక నాయకునితో- ప్రియుని మంకు తీరునట్లుగా మచ్చికలతో తెగడేదేనాపని. ప్రియునితో పంతం సాధించరాదు. సణగులు తిట్టరాదు. వలచినదానను నిన్ను నా వైపువంచు కొనతగదు. తెలివిగా నవ్వుతూ కలసిమెలసి ఇష్టపూర్వకంగా గెలవడమే నా పని. పెనగరాదు. బిగువు చూపరాదు. మనసులోని మర్మాలు సోకించిచనువుగా మార్చుకొనేదే నాపని. అని చెబుతోంది.

ఈ సంకీర్తనలో ప్రేయసి ప్రియుని ఎలా ఆకట్టుకోవాలో తెలుపడం జరిగింది.

## సాళంగనాట

మీాటకెవి గదమ్మ మెచ్చితిమి నీ సుద్దలు
ఆటడిఁ బెట్టకువమ్మ అలమేలుమంగా ॥పల్లవి॥

పాయపు విభుఁడు తమ్ముఁబట్టి పెనఁగఁజూచితే
చాయకు వచ్చినదే సరసాలు
చేయిచాఁచిమీఁదమీఁద చెక్కునొక్కి వేఁడుకొంటే
రాయడికోర్చినదే రసికురాలు ॥పటి॥

సంగతిగా మాటలాడి సన్నలు సేసి తేను
అంగముఁ బంటినదే అధికురాలు
చెంగటఁగన్ను లెదుటఁ జేసిన చేఁతలకెల్లా
కంగువెట్టుకొనిదే ఘనురాలు ॥మాటి॥

యిత్తలఁజేతికి లోనై యెంతచనవిచ్చినాను
తత్తరించకుండినదే దారకురాలు
బత్తితో శ్రీవేంకటాద్రిపతినిన్ను నిదెకూడె
కొత్తగానీ వంటిదే కోవిదురాలు ॥మటి॥

[27-260]

చెలికత్తె నాయిక అయిన అలమేలు మంగతో - అమ్మా ! అలమేలుమంగ నీ ప్రియుని ఆరథి పెట్టవద్దు. భర్త పట్టి పెనగఁజూచితే దగ్గరకు వచ్చినదే సరసాలు. విభుని పెనగులాటకు ఓర్చేదే రసికురాలు. ప్రియంగా మాటలాడి సైగలు చేసి తనువునునిమిరినదే అధికురాలు. పతిచేసిన చేష్టలకు కంగారువడనిదే ఘనురాలు. భర్త ఎంతగా చనవిచ్చినా తత్తరపాటు పడనిదే భార్య. నీ లాంటి స్త్రీయే విదుషి అని నాయికను ప్రశంసిస్తూ స్త్రీధర్మాలను తెలియ జేస్తోంది.

## సామవరాళి

నిన్ను నీవెఱఁగలేవు నేరుపులేమిచూపేవే
చన్నులమీఁది పయ్యెద చక్కఁబెట్టుకోరాదా ॥పల్లవి॥

సారెనాతనితో నెంత సరసము లాడేవే
జారుఁగొప్పు ముడుచుకో చక్కఁగా నీవు
కేరి కేరి యెందాఁకా కిలకిల నవ్వేవే
కారేటి చెక్కు చెమట కడుగుకోరాదా ॥నిన్ను॥

డాకొని యాతని మోము తప్పకేమి చూచేవే
కోక చక్కఁగట్టుకో గుట్టుతో నీవు
కాకరితనముతోడ కతలేమి చెప్పేవే
తూకొని తమ్మ్య బెంట్లు తుడుచుకోరాదా ॥నిన్ను॥

బలిమి వొద్దఁగూచుండి పాదాలేమి గుద్దేవే
అలపుదీరుచుకో అంతలో నీవు
అలమేల్ మంగను నేను ఆతఁడు శ్రీవేంకటేశుఁ-
డలమె నన్నిఁక నీవు నండనే కూడరాదా ॥నిన్ను॥

[28-195]

మొదటి నాయిక అయిన అలమేలుమంగ ప్రియునితో కలసిన రెండో నాయిక వేషధారణస్థితిని గమనించి ఆమెతో- ప్రియునితో సరసాలాడావు నిన్ను నీ వెరుగ లేక నేర్పెందుకు చూపుతావు. పయ్యెదసర్దుకో. జాఱినకొప్పు చక్కదిద్దుకో. కేరింతలతో నవ్వుతున్నావు. చెక్కిళ్ళపై కారే చెమట కడుగుకో. కన్నార్పకుండా అతని మోము ఎందుకు చూస్తావు. గుట్టుగా కోకచక్కబెట్టుకో. ఇతరమైన మాటలెందుకు చెబుతావు. అలసట తీర్చుకో నేనుఅలమేలు మంగను ఆతడు వేంకటేశ్వరుడు. నీవుకూడ ఇక్కడే వుండవచ్చు అని చెబుతోంది.

## కాంబోది

చెలులము ముందుగానే చెప్పేము బుద్దులునీకు
చెలఁగి సేవ సేయవే చిత్తమురాఁబతికి ॥పల్లవి॥

పొంచి కొంగుపట్టితేను బొమ్మలజంకించకువే
కొంచక మోవడిగితే కుంచించకువే
అంచెల గుబ్బలంటితే నానలుపెట్టకువే
మించినీ మగఁడు కడు మేలువాఁడేనీకు ॥చెలు॥

చెనకితే నాతనితో సిగ్గులు వడకువే
పెనఁగ వచ్చితే నీవు బిగియకువే
యెనసి నవ్వితేనందు కెగ్గులు పట్టకువే
ఘనుఁడు నీపై బత్తిగలఁడే యెపుడు ॥చెలు॥

పలుమారుఁజూచితేను పదరి దూరకువే
అలమితే రతులను నలయకువే
అలమేలు మంగపతియైన (శ్రీ) వేంకటేశుడు
యిలనిన్నునేలెనీకు యిచ్చకపువాఁడే ॥చెలు॥

(28-411)

మనస్సుకు సంతోషం కలిగేలాపతికి సేవచెయ్యి. పొంచి వుండి నీ పతి కొంగు పట్టితే భయపడకు. పెదవి అడిగితే తప్పించుకోవద్దు. వక్షస్థలాన్ని తాకితే ఒట్టుపెట్టవద్దు. నీ పతి చాలామంచివాడు. అతని పట్ల సిగ్గుపడవద్దు. పెనగవచ్చితే బిడియపడవద్దు. అతను నవ్వితే తప్పులు పట్టవద్దు. నీపై అతడు భక్తి కలిగి వున్నాడు. మాటిమాటికి చూస్తే తిట్టవద్దు రతులతో అలసిపోవద్దు, అని-చెలికత్తె నాయికకు పతిపట్ల అనుకూల మనస్తత్వంతో మెలగమని హితవు చెబుతోంది

## రామక్రియ

మగువ యెంతటిదైనా మగవానికిఁ గిరుదే యీ-
తగవునీ వెఱిఁగి యీతనికి మొక్కఁగదే ॥పల్లవి॥

మంచిమాటాడితేఁ బతిమనసు గరఁగుఁగాక
ఇంచుకనిష్ఠూరమైన ఇయ్యకోలౌనా
వంచన కలిగితేనే వాడిక లింపవుఁ గాక
మంచినడవఁగఁ బోతే మెఱమెఱవుట్టదా ॥మగు॥

సరసము లాడితేను చవులెల్లాఁబొడముఁగాక
విరసానవుండితేను వేడుకలౌనా
మరుగఁజేసుకొంటేను మచ్చిక నిలుచుఁగాక
మొరవుసేసుకుండితే నెనయునా పొందులు ॥మగు॥

ముందరనే నవ్వితేను మొగమోటవుట్టుఁగాక
సందడిఁ దలవంచితె సమ్మతులౌనా
అంది యలమేల్ మంగవాతఁడు శ్రీవేంకటేశుఁ
డిందు నిన్నుఁగూడె నీకిఁ జిచ్చకమే మించదా ॥మగు॥

[30–449]

స్త్రీ ఎంతటిదైనా పురుషునికి క్రిందైనదే. ఆ విషయం తెలిసిపతికి మొక్కడం, లౌకికంగా మెలగడం మంచిది.

మంచిమాటలతో పతి మనస్సు కరగుతుందే కానీ నిష్ఠూరాలాడితే ఇష్టమవదు. పతికిమించినట్లుగా నడచుకుంటే కలతలువుడతాయి. పతితో సరసాలాడితె ప్రీతిగావుంటుంది. విరసంగా వుంటే వేడుక ఉండదు. నీ వైపు మరగజేసుకుంటే ప్రేమనిలుస్తుంది. కానీ వేరు చేసుకుంటే సఖ్యత నిలువదు.

ఈ విధంగా విభుని తన అధీనంలోకి తెచ్చుకోవాలని చెలికత్తె నాయికకు తెలుపుతోంది.

## సామంతం

ఔనే మంచిదానవు అతఁడటువంటివాఁడా
పూని వేఁడుకొనఁగదే పొందుగలవానిని ॥పల్లవి॥

కన్నులు గొప్పలంటాను కడుఁజంకింతురటవే
మన్నించే నిన్నేలిన మగవానిని
సన్నలు నేనేరుతు నంటాసాదింతురటవే
ఇన్నిటజాణఁడ ఇన ఇటువంటి వానిని ॥ఔనే॥

వాఁటములు చేతులంటావడిఁ బెనఁగుదురటే
మేటి తనాననుండేటి మేనవానిని
మాటలు నేరుతునంటా మీఁగుచ నాడుదురటే
కూటమికి గురుతైన కొండవంటివానిని ॥ఔనే॥

చన్నులు గట్టులంటాను జడియబిగింతురటే
విజ్ఞానపు నేర్పుల శ్రీ వేంకటేశుని
కిన్నెరకు నేర్తునంటాగీఁటి చూపుదురటే
పన్నినట్టి వలపుల పట్టమేలేవానిని ॥ఔనే॥

[30-448]

స్నేహ భావంతో ఉండే భర్తను వేడుకోవాలి. కన్నులు పెద్దవి అంటూ నీ భర్తను జకించవచ్చా. సైగలు నేర్తునని సాధించవచ్చా! అతడు నీ మేనమామ. మాటలు నేర్చినానని భర్తను తూలనాడవచ్చా? వీణవాయించగలనని మీటిచూపవచ్చా? అలా చేయ

కూడదు. అతడు నీ వలపుల పట్టం ఐతే శ్రీనివాసుడు ఒద్దికతో ఉండు అని చెలికత్తె నాయికకు హితబోధ చేస్తోంది.

## పాట

తనువుఁ దనువుసోఁకె తమకము దైవారె
చెనకఁగా వద్దనఁగ జెల్లునటే ఇఁకను ॥పల్లవి॥

పవ్వళించి యుండిన పతి పాదాలొత్తుమనఁగాను
నవ్వులు నవ్వేదురటే నాలికత్తెవై
యెవ్వరుఁ జూడకుండాను ఇట్టెసేఁ దెర వేసేను
చివ్వన సిగ్గులు వడఁజెల్లునటే ఇఁకను ॥తను॥

ఆసపడినిన్ను నిట్టె ఆకుమడిచిమ్మనఁగా
వేసాలు చేతురటవే వింతదాననై
వోసరించకిటు మీకునోడంబడఁ జెప్పేనేను
సేసవెట్టితలవంచఁజెల్లునటే ఇఁకను ॥తను॥

ముందెకాఁగిలించుకొని మోవితేనె ఇమ్మనగా
మందెమేలమాడురటే మంకుదాననై
గొందినలమేల్మంగవు కూడె శ్రీవేంకటేశుఁడు
చెందె మేలెల్లాజరయఁజెల్లునటే ఇఁకను ॥తను॥

[30-585]

పవళించిన పతిపాదాలు ఒత్తమంటే నవ్వుతావా? అతడు ఎవరూ చూడకుండా ఉండేలా తెర వేశాడు. ఇక సిగ్గులు పడడం ఎందుకు? ఆశతో నిన్ను ఆకుమడిచి ఇమ్మన్నాడు. దానికి వింత వేషాలు వేస్తారా! కౌగిలించి మోవితేనే ఇమ్మంటే మంకుదనాలాడుతావా! అలా చేయకు. పతికి అనురక్తురాలవై మెలగు అంటూ చెలికత్తె నాయికకు హితవు చెబుతోంది.

## గుజ్జరి

కోపగించి పతినేల కొసరేరే చెలులాల
మావుదాఁకా సొలసినా మతిగరఁగీనా ॥పల్లవి॥

నగుతానే మాడినాను నమ్మికమై తోఁచుఁగాక
యెగసక్కేలాడితేను ఇయ్యకోలౌనా
తగులమి గలిగితే తలఁపుగలుగుఁగాక
మొగము చూడకుండితేమోహమే దుండునే ॥కోప॥

సరవితోఁబిలిచితే సమ్మతించవచ్చుఁగాక
బిరుదున గద్దించితే ప్రియమయ్యీనా
సరిమేను సోఁకితేను చవులెల్లాఁబుట్టుఁగాక
విరసాన పీఁగితేను వేడుకేడనుండునే ॥కోప॥

ననుపై నడచితేను నాటుఁగాక మోహము
కొనగొనవనుండితేను కూటమబ్బునా
యెనసె శ్రీవేంకటేశుఁడేనలమేలు మంగను
ననుఁగూడెనలుక మానక యేలవుండునే ॥కోప॥

[31-28]

తన ప్రియుని కసరి మాట్లాడుతున్న చెలికత్తెలను నాయిక కోపగించి పతినెందుకు కొసరుతారు. మావుదాకా సోలసి ఉంటే మతి కరుగుతుందా! నవ్వుతూ పది చెప్పినా నమ్మకంగా ఉంటుంది. కాని ఎగసక్కేలాడితే ఇంపుగా ఉండదు. ఎదుటపడి వుంటే తలపుకొస్తారు. మొగము చాటు చేసుకుంటే మోహం ఉండదు. సరసంగా చెప్పితే సమ్మతించవచ్చు. గద్దించితే ప్రియంగా ఉండదు. మేనుకు మేను సోకితే వేడుకగా ఉంటుంది. ప్రేమలేకుంటే కలయిక కుదరదు. నా ప్రియుడు నన్ను కలిశాడు. ఇక అలుక ఎందుకుంటుంది అని మందలిస్తోంది.

## కేదారగౌళ

పురుష విరహమిదె పొలఁతి నీ గమనికి
గరిమతో నీడు కొనఁగాఁగిలించఁగదవే ॥పల్లవి॥

పెలుచుఁదనాన నీవు పెడచేత మొక్కినదే
తలఁచుక రమణుఁడు తమకించునే
కలకల నవ్వుతా కన్నులఁజూచినదే
చెలరేఁగి అండనున్న చెలులకుఁజెప్పునే ॥పురు॥

మందె మేళమున నీవుమాటలాడినవి యెల్ల
అందికలవరించేటి యప్పుడాడునే
ఇందమంటాఁగపువిడె మిచ్చిన యలవాటున
చెందియిట్టెసారెసారెఁ జేయిచాఁచునే ॥పురు॥

చెక్కునొక్కి. యేకతానఁజెనకి కూడినందుకే
చొక్కుచునానందాన సుముఖుఁడౌనె
ఇక్కడ శ్రీవేంకటేశు నెనసితి వింతలోనె
యెక్కువనిందాఁకాను యెదురులు చూచెనే ॥పురు॥

(31-197)

నీమగడు విరహంతో ఉన్నాడు ప్రేమతో కౌగిలించుకో నీవు పెంకితనంతో పెడచేత మొక్కితే పతి అలకిస్తాడా, కలకల నవ్వుతూ కన్నుల జూచితే చెంతనున్న చెలులకు చెప్పుతాడు. మందెమేళంతో మాట్లాడిన మాటలన్నీ కలవరంతో అంటుంటాడు. ఆ కలలో విడెము ఇచ్చిన అలవాటులో చేయి చాచుతాడు. భర్తను ఏకాంతంలో చెక్కునొక్కి చెనకి కూడితే ఆనందపారవశ్యంతో నీవశమవుతాడు అని చెలికత్తె నాయికకు హితబోధ చేస్తోంది.

## దేశాళం

ఓహో ఆదేడ సుద్ది వో శక్క
కోపగించు కొందురటె గొబ్బున నోశక్క ||పల్లవి||

చెల్లుబడిగలవాఁడు చేతికి విడె మియ్యఁగ
వొల్లనందురటవె వోశక్క
గొల్లదాన వంటాని కొంగువట్టి తియ్యఁగాను
మల్లాడుదురటవే మరియు నోశక్క ||ఓహో||

వుద్దండాన నాతఁడు వుబ్బుబ్బి పిలువఁగాను
వొద్దికి రాకుండుదురటె వోశక్క
ముద్దు ముద్దువలె నీపై మోహమెల్లాఁజల్లఁగాను
గద్దించి తిట్టుదురటె కమ్మటి వోశక్క ||ఓహో||

ఆరీతి చుట్టరికాలు అట్టైనీతోఁ జెప్పఁగాను
వూరకుండుదురటవె వోశక్క
ఆరయ శ్రీవేంకటేశుఁడట్టె నిన్నుఁగూడెను
గోరగీరుదురటవె కొసరి వోశక్క ||ఓహో||

[31-427]

స్నేహితురాలైన ఒక ఇల్లాలితో ఒక స్త్రీ ఓసీ! అక్కా! అదెక్కడిమాట? పతిని కోపగించుకుంటారా చెల్లుబడి కలవాడు చేతికి విడెమిస్తే వద్దంటారా? గొల్లదానవని నీకొంగు బట్టి తియ్యగా నీవు తిరిగి అతన్ని గొల్లవాడని సంబోధిస్తావా? అతడు పిలుస్తుంటే దగ్గరికి రాకుండా ఉంటావా? ముద్దుగా ప్రేమజల్లు చల్లితే గద్దించి తిట్టుతారా ఎవరైనా! పతినీకు చుట్టరికాలు చెబుతుంటే ఊరకుంటారా? అనురక్తురాలివై ఉండాలిగాని, అంటూ హితవు చెబుతోంది.

## 3. 6. నాయకవశీకరణలో చెలికత్తె ఉపాయోక్తులు

నాయకుని తనకుని తన కనుకూలంగా మార్చుకోవ-డానికి నాయికకు చెలికత్తె తెలిపే ఉపాయాలు ఇందులో చెప్పబడ్డాయి.

మాటలతో, మంతనాలతో ప్రియుని తనవైపు మరల్చుకొనడానికి నాయికకు చెలికత్తె చేసిన ఉపదేశం, నాయకుని చేష్టలకు ఇంకా అలగడం అధికం చేయకుండా అదను చూసి ప్రసన్నం చేసుకొమ్మని, ఇదే మంచి అదనని తెల్పడం. భార్యవినయవిధేయతలతో ఉంటే భర్త తప్పక తన ఆధీనంలో ఉండిపోతాడని, దక్షిణ నాయకుడనగానే నాయికలకు సవతి మాత్సర్యం ఉండడం సహజమే కాబట్టి నాయకుని నీవశం చేసుకో అని మొదటి నాయికకు హితవు, ఉపాయం తెల్పడం నాయకుని లాలనతో పరాకును తొలగించి ప్రసన్నం చేసుకొమ్మని, ఒద్దిక, అనురాగం, చనవు రీటితో నాయకుని నీవైపు తిప్పుకొమ్మని సమయం చూసి శృంగార పరంగానైనా భర్తను వశంచేసుకొమ్మని నాయికకు చెలికత్తె హితోపదేశం చేస్తోంది.

పై విషయాలను తెలిపే సంకీర్తనలను, వాటివివరణలను క్రింపొందుపరచడం జరిగింది.

### వరాళి

తరుణి నీతో వీడు తానే మనీనే
గెరసుదాటక మరి కిందు వడుటరుదా ॥పల్లవి॥

నేను పేవలెగాని నెలతకు విభుడు
మేకీతినీవు చెప్పినట్టెల్లాఁజేయఁడా

గారవించవలెఁగాని కనుసన్నలనె వారి
తీరుకు దిద్దుక లోనై తిరమవుటరుదా ॥తరు॥

అండనుండవలెఁగాని ఆఁడుజాతికి విభుఁడు
పుండనుండ యెందుకైనా వోడిఁగట్టఁడా
మెండుకొనవలెఁగాని మించివారివలలకు
తండు మోఁడై చిక్కికొని తలవంచుటరుదా ॥తరు॥

చేయిచాఁచవలెఁగాని శ్రీవేంకటేశుఁడు నాకు
పాయపురతులఁగూడి పంతమియ్యఁడా
యీయెడనన్నునేలేయింతేసికావలెఁగాని
దాయిదండైనా పాలిదైవ మాటరుదా ॥తరు॥

[27–71]

నీకు నేర్పు ఉండాలిగాని విభుడు నీవు చెప్పినట్లు చేయక పోతాడా కనుసైగలతో గారవించితే నీకు అనువుగా మారి స్థిరమై పోవడం అరుదేమీ కాదు. స్త్రీలు చెంతనే ఉండాలిగానీ భర్త ఏపనికైనా సాహసించకుండా ఉండడు. స్త్రీలు అతిశయించి ఉండాలిగాని వారి ప్రేమ బంధాలలో కొయ్యవలె, స్థాణువువలె చిక్కికొని ఉంటాడని చెలికత్తె నాయికకు సూచన విస్తోంది.

దేశాళం

మంచి తనములు సేసివంచుకోనేర వతని
పొంచి మోవి చూపితేనె పొందునీకునియ్యఁడా ॥పల్లవి॥

పచ్చిసేసి బలిమినేపతినేల పిలిచేవే
యిచ్చకమాడితే నాతఁడింటికి రాఁడా

బచ్చెన ఆసఁ బెట్టి బాసలేల అడిగేవే
చెచ్చెర నీవు మొక్కితే చెప్పినట్టు సేయఁడా ।మంచి।

తలుపు మూసుక తోసి తగఁ బతి నాఁగేవే
వలచి తినంటేనే వద్ద నుండఁడా
మలసి సొలసి యేల మనసు సోదించేవే
మొలకనవ్వు నవ్వితే ముచ్చటెల్లాఁ జెప్పఁడా ।మంచి।

చిప్పిల శ్రీవేంకటేశుఁ జెనకి యేల పట్టేవే
కప్పుర విడెమిచ్చితే కాఁగిలించఁడా
దప్పిదేర నప్పటిని తమకపడఁగ నేలే
చెప్పిన ప్రియములకే చేకొనిట్టే కూడఁడా ।మంచి।

[27-233]

మంచి తనంతో ప్రియుని వంచుకోవడం నేర్వకపోతివి అని చెలికత్తె నాయికతో అంటూ- అదను చూసిమోవి చూపితే పొందు నీకు పతి ఇస్తాడు. పచ్చిచేసి బలవంతంగా పతినెందుకు పిలుస్తావు? ఇష్టంగా మాట్లాడితే అతనే ఇంటికి వస్తాడు. ఆంక్షలు పెట్టిబాసలెందుకు అడుగుతావు? నీవు అతనికి మొక్కితే చెప్పినట్లు చేస్తాడు. తలుపులు మూసుకొని పతిని ఎందుకు అడ్డుకుంటావు? వలచానని తెలిపితే నీ వద్దనే ఉంటాడు. శ్రమతో అతని మనసెందుకు శోధిస్తావు? మొలకనవ్వు నవ్వితే ముచ్చటలన్నీ చెబుతాడు. శ్రీవేంకటేశ్వరుని చెనకిఎందుకు పట్టుకుంటావు? కప్పురవిడెమిస్తే నిన్ను చేరికౌగిలించుకుంటాడు. మోహాము పడడం దేనికి? ప్రియంగా మాటలు చెప్పితే నిన్ను చేకొని కూడుతాడు- అని పతిని ఆకట్టుకొనే నేర్పులు తెలియజేస్తోంది.

## గౌళ

నీవే నేరుతువమ్మ నేఁడాతనిదక్కఁగొన
యీవలనిందు కేపురమెక్కించె నిన్నతఁడు ॥పల్లవి॥

మచ్చరము విడిచినమానినికి అట్టెకదా
ముచ్చట తన విభుఁడు మోహించును
చెచ్చెరనుపచారము చెప్పిన యాపెకుఁగదా
అచ్చపు మన్ననలెల్లా నఱచేతిలోనివి ॥నీవే॥

పంతము లాడని యట్టిపడఁతికి నిట్టెకదా
సంతతముర మణుఁడు జంటవాయఁడు
చెంతలనెప్పుడు సేవలు చేసిన యాపెకుఁగదా
బంతినే ఆతఁడెప్పుడుఁ బంపుసేసును ॥నీవే॥

ఇచ్చకురాలై నయట్టి ఇంతికినీకిట్టెకదా
వచ్చి శ్రీవేంకటేశుఁడు వలచి కూడె
తచ్చివేసినీ వంటి తమిగలాపెకుఁగదా
కచ్చుపెట్టి ఇతఁడిట్టె కైవశమై వుండును. ॥నీవే॥

[27-234]

అతన్ని దక్కించుకోవడానికి నీవే నేర్తువు. అందుకేనిన్ను అతడు వక్షస్థలంపై ఎక్కించుకున్నాడు. మాత్సర్యం వదలిన స్త్రీని విభుడు మోహిస్తాడు. ఉపచారం చేసిన ఆమెకు విభుని ఆదరణ ఉంటుంది. పంతమాడని పడతికి ఎల్ల వేళల రమణుడు చెంతనే ఉంటాడు. దగ్గరుండి సేవలు చేసే స్త్రీకి పతి కలిసే ఉంటాడు అని చెలికత్తె నాయికవశీకరణ సూచనలను చెబుతోంది.

## సామంతం

రమణుఁడు నీకిదివో రాతిరి యిటనున్నాఁడు
సముఖాన నుండవే చలమువానీని ॥పల్లవి॥

మంతనమాడవే చాలు మనసునీకుఁగరఁగీ
చెంతలనేమెల్లా బుద్ధిచెప్పనేల
పంతములాడవే చాలు పతితోడననేమించి
యింతినీకుమచ్చు మందయ్యీనదేనేఁడు ॥రమ॥

కొంచి చూడవేచాలు కోపముతానెపోయీని
వచ్చివచ్చినేమునిన్ను వద్దననేల
పచ్చిగాఁదిట్టవే చాలు పైకోనియదేనీకు
తచ్చువలపులవల్లె తాళ్ళయ్యీనిపుడు ॥రమ॥

విడెమియ్యవేచాలు వేడుక తానెపుట్టీని
కూడుమనినేము నిన్నుఁగొసరనేల
యీడుగా శ్రీవేంకటేశుఁడెనసెనీకునిదె
వాడికరతులకనువాఁటమయ్యీనికను ॥రమ॥

[27-400]

నీ పతి రాత్రంతా ఇక్కడే ఉన్నాడు. నీవు ఆతని దగ్గరే ఉండు. ఆతనికి పంతంవదులుతుంది. మంతనమాడి పతిని ఆకట్టుకో. మేము నీకు బుద్ధి చెప్పనవసరంలేదు. నీవు అతనితో పంతాలాడితే చాలు అదేనీకు మత్తుమందు అవుతుంది. కొసరిచూడు కోపం అదే పోతుంది. పచ్చిగా తిట్టివేచాలు అదేవలపులవల్లె తాళ్ళవుతుంది. నువ్వు విడెయ్యి పతికి వేడుకలు అవే పుట్టుతాయి. అని చెలికత్తె నాయికకు సూచన లిస్తోంది.

# పూర్వగౌళ

మా ముందర నీవేల మఱఁగులు వెట్టేవు
యీ మతకము లెల్లా మీ యిక్కువలుగావా ॥పల్లవి॥

పీడెము చేతికియ్యవే విభుఁడు నీ మోముచూచి
యీడుజోడై కూడె యందు కెఱుకగాదా
వేడుకఁ బాదాలొత్తవే వెసఁ బవ్వళించినాఁడు
జాడతోడ నీకదే సన్నగాదా ॥మాముం॥

యేకతాన మాటాడవే యేమిటికో పిలిచని
లాకల నీరతులకు లాచుటగాదా
పైకానికి తెరవేయవే పచ్చడముగప్పుమనీ
నీకు నాతనికినివే నెపములుగావా ॥మాముం॥

చెలఁగి కాఁగిలించవే చేయి నీమీద వేసేని
కలయికలకు నదే కందువగాదా
అలమేలుమంగవు నీవతఁడు శ్రీవేంకటేశుఁ-
డలమె నిన్నుఁ జెల్లెలనందుకు నేలోఁగాదా ॥మాముం॥

(28-198)

చెలికత్తెలముందు మోహపు సంగతులను దాచుతున్న నాయికతో ఒక చెలికత్తె ఇలా అంటోంది. విభుడు నీ మోము చూస్తున్నాడు. తాంబూలం ఆతని చేతికివ్వు. అదిమీ కలయికకు సంకేతం. విభుడు పవళించి ఉన్నాడు వేడుకతో పాదాలు ఒత్తు అతన్ని ప్రసన్నం చేసుకోడానికి అదే నీకు అదను. అతను ఎందుకో పిలుస్తున్నాడు. మాట్లాడు. దుప్పటి కప్పమంటున్నాడు అతనిమీద కప్పు. మీ రిద్దరు కలుసుకోవడానికివే మార్గాలు. నీ మీద చేయి వేస్తున్నాడు

పైకాని కౌగలించుకో. అని చెలికత్తె నాయికకు భార్యాభర్తల శృంగారంలోని సూక్ష్మాలను తెలియజేస్తుంది.

## ఆహిరి

వెలఁది యిట్టుండితేను విభుని చిత్తమువచ్చు
బలవంతకోలైతే పలుకనేమున్నది- ॥పల్లవి॥

పతిపరాకై వుండితే పైపై నెచ్చరించవలె
మితితోసన్న యెఱిఁగి మెలఁగవలె
మితమైన మాటలాడి యింపుల మెప్పించవలె
తతితోఁగొలువు నేసిదండనుండవలెను ॥వెలఁ॥

మొగమెత్తి చూచితే మోహము చల్లఁగవలె
నగితేఁగమ్మటి మారునగవలె
బిగువుఁజన్నులంటితేఁ భయపడివుండవలె
బిగిఁజెనకితే గుట్టు చేసుకోవలెను ॥వెలఁ॥

వేడుకతో మన్నించితే వినయముచూపవలె
జోడైయేకతాన రతిఁజొక్కించవలె
యీడనే (శ్రీ) వేంకటేశుఁడే నలమేలుమంగను
కూడితిమిందరికివే సుఖాలుగావలెను ॥వెలఁ॥

[౩౦-౫౩౩]

పతిని లాలనతో మంతనాలతో తన వైపు ఎలా మార్చుకోవాలన్న విషయాన్ని చెలికత్తె నాయికకు చెబుతోంది.

పతి పరాకుగా ఉన్నప్పుడు హెచ్చరిస్తుండాలి. ప్రేమగా కనుసన్నలలో మెలగాలి. మంచిమాటలతో మెప్పించాలి. ప్రేమతో

అతనిరగ్గరే ఉండాలి. ముఖమెత్తి నీవైపు చూసితే మోహం చల్లాలి. అతను నవ్వితే వెంటనే తిరిగి నవ్వాలి. అతనిపట్ల ప్రేమదా, గుట్టుగా వినయంగా ఉండాలి.

ఈ విధంగా ఉంటేనే విభుని మనస్సు రంజిల్లుతుందని చెలికత్తె చెబుతోంది.

## సౌరాష్ట్రం

నీ పతి బత్తిగాఁడు నేనెఱుఁగుదా
దాపుగా నామాటలివి తలఁచుకోవె ॥పల్లవి॥

సరసములాడు లే జడిగొన్న మోహము
శిరసు వంచుకొను లే సిగ్గుఁబాట్లు
గరిమనవ్వు మిక్కిలి ఘనమైన తతిలిపు
సరిచూడవే వలపుజాడలివి ॥నీవ॥

చెప్పరాని వినయాలే చిత్తములో ఆసలు
తప్పక చూచు లే తగులాయము
వుప్పతిల్లుఁ జెనకులేవుడివోని తమకము
తిప్పరాని కాంక్షలివి తెలుసుకోవె ॥నీవ॥

మొగములు చూచు లే మించిన ఇచ్ఛకములు
బగివాయకఁడు లే చేపట్టినపొందు
అగవడినిన్నునేలె అదె శ్రీవేంకటేశుఁడు
మగనికి నీకు నీ మర్మము లెంచుకోవే ॥నీవ॥

[31-152]

సరసపు జాడలను గూర్చి చెలికత్తె నాయికకు-నీ భర్త అనురక్తి కలిగినవాడు. అదినాకు తెలుసు. నా మాటలు తలచుకో.

సరసమాడడమే గొప్ప మోహం. తలవంచుకోవడమే సిగ్గుబాటు. అంతులేని వినయాలే మనసులోని ఆశలు. వదలకుండా చూడడమే ప్రేమ. ఒకరికొకరు ముఖాలు చూసుకోవడమే ఇష్టమైనవి. కౌగిలి ఎడబడకుండడమే చేపట్టిన కలయిక అని తెలియజేస్తుంది.

## బౌళిరామ క్రియ

మగువరో యీ గతినే మగని వలపించవే
జిగిమఅవకుమీనేఁ జెప్పిన యీ బుద్ధులు ॥పల్లవి॥

మనసు లెనసితేను మాటలెల్లాఁజవులౌను
ననుపుగలిగితేను నవ్వులుఁవచ్చు
చనువుమెరసి తేనుసంగా తము లీడేరు
వినయము చూపితే వేడుకలౌఁబొందులు ॥మగు॥

అడియాసలుమించిగే ఆలయములుగరఁగును
యెడవాయకుండితేను హెచ్చులంకెలు
వుడివోని ప్రేమలైతే వొనరుఁదలపోఁతలు
అదరుఁజుట్టరికములైతే నింపులెనఁగు ॥మగు॥

విచ్చిన విళ్లైతేను వెలయుఁదమకములు
ముచ్చటలు నెరపితేమించుఁగళలు
ఇచ్చట శ్రీవేంకటేశుఁడేలె నిన్ను నింతలోన
పచ్చిదేరఁజెనకితేఁబరగునురతులు ॥మగు॥

[31-167]

చెలికత్తె నాయికకు భర్తను ఎలా ఆకట్టుకోవాలో చెబుతూ-

మనసులు కలిసితే మాటలింపవుతాయి. చనువు పెరిగిన

కొద్దీ కోర్కెలు తీరుతాయి. వినయం చూపినప్పుడేమీ కలయిక చక్కగా ఉంటుంది. ఎడబాటు లేకుండా వుంటే మీ బంధం బాగా పెరుగుతుంది. చుట్టరికం పెరిగితే మీ అనురాగం ఇంపుగా ఉంటుదని చెలికత్తె నాయికకు అనురాగ బంధాన్ని పెంచేసూచనఇస్తోంది.

## సాళంగం

ఇంచుకంత సిబ్బితి లేదేమేనీకు
కొంచక మెలయింతురా కొలువులో విభుని ॥పల్లవి॥

కలసే యప్పటివేళ కాఁగిలించుకొంటగాక
మలసి తమకింతురా మగవానితో
పిలిచినప్పటివేళ ప్రియాలు సేతురుగాక
బలుములు చూపుదురాపఁ (పం?) తగానితోను ॥ఇంచు॥

చేయిచాఁచినప్పుడే సేవలు సేతురుగాక
రాయడులు సేతురా రమణునితో
ఆయము లంటిన వేళే అంకెకు వత్తురుగాక
కాయమల ఇంతురా ఘనుండైన వానిని ॥ఇంచు॥

రతిసమయమమునే రచన చూపుటగాక
కతలు చెప్పుదురా కాంతునితో
ఇతవై శ్రీ వేంకటేశుఁడీ తఁడే నిన్నుఁగూడె
తతిఁగొసరుదురా తన ఇచ్చ వానిని ॥ఇంచు॥

[31-326]

భార్య భర్తపట్ల ఏ సమయంలో ఎలా ప్రవర్తించాలన్న విషయాన్ని గూర్చి—

భర్త పదిమందితో కలసి ఉన్నప్పుడు సిగ్గువదలి ప్రవర్తించవచ్చా? కలసేవేళ కౌగలించుకోవాలిగాని బిడ్డకించవచ్చా? అతడు పిలిచినపుడు ప్రేమ చూపాలికాని పెనగలాడవచ్చా? చేయిచాచినప్పుడే సేవలు చేయాలికాని, భర్తతో రచ్చచేయవచ్చా? రతివేళలో సమ్మతంగా ఉండాలికాని మాటలు చెప్పవచ్చా? అలా చేయకూడదు. అనుకూలవతిగా ఉండాలి. అని చెలికత్తె హితబోధ చేస్తోంది.

## 4. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు- వాటి ప్రయోజనం - పరామర్శ

భారతదేశం సంప్రదాయాలకు పుట్టినిల్లు. ఆచారాలు, ధర్మాలు, నీతులు, హితవులు అనేవి భారతీయులను ఒక తాటిపై నడిపింపజేయడానికి పూర్వీకులు వేసినబాటలు. ఆ బాటపై తిన్నగా నడవటానికి అనేక రకాల కట్టుబాట్లు, నియమాలు, విధులు రూపొందించారు. వాటిలో భాగంగా భయము, భక్తి, సత్యం, శాంతం, దయ మొదలైన ఉత్తమ గుణాలను కలిగి ఉండడానికి ఎన్నో హితోపదేశాలు చేశారు.

ఇందులో ఆర్యులు స్త్రీ పురుష తారతమ్యం చూపుతూ కొన్ని ప్రత్యేక ధర్మాలు స్త్రీలకు విధించారు. అలాంటివాటిలో పురుషునిపట్ల, పెద్దలపట్ల అణకువ, ఓర్పు, సిగ్గు, బిడియం, వినయం, విధేయత, పతిభక్తి, పాతివ్రత్యం, శాంతం మొదలైనవి కలిగిఉండాలి. వాటిని స్త్రీలు ఆచరించడానికి కావ్యాలు, పురాణాల ద్వారా పతివ్రతాకథలు, నీతికథలు, మహిమలు మొదలైనవాటిని వ్యక్తపరచారు.

స్త్రీని ఇంటికి దీపం అని, గృహలక్ష్మి అని, అతిథులను, అనాథులను ఆదుకొనే అన్నపూర్ణ అని, మాతృమూర్తి అని, ఇంటి గుట్టును కాపాడే యోగ్యురాలని, ఉన్నతస్థానాన్ని కల్పించారు. పెద్దలమాట జవదాటక పతిభక్తి పరాయణియై ఆచార వ్యవహారాలను పాటించే స్త్రీ ఇంట, బయటా సంఘం చేత కీర్తింపబడుతుంది. అంటూ మన పూర్వులు స్త్రీ ధర్మాలతో సత్సంప్రదాయానికి ఒక రాచబాట వేశారు. స్త్రీ అలాంటి ధర్మాలను ఆచరించడంవల్ల లోక కల్యాణం జరుగుతుందని వారినమ్మకం.

సంప్రదాయాలకు, ఆచారాలకు నిబద్ధమైన స్త్రీ పతిని అనుసరిస్తూ, అనునయిస్తూ, అత్తమామలకు ఇతర పెద్దలకు సేవలుచేస్తూ, పరిస్థితులను తనకనుకూలంగా మార్చుకోగలదు. కుటుంబంలోని సభ్యులందరికీ తలలోనాల్కవలె మెలగి కలతలు రానీయక చక్కదిద్దుకోగలదు. సంసారాన్ని క్రమ బద్ధంగా, ఆదర్శవంతగా నడుపుకోగలదు.

పురాణేతిహాసాలద్వారా పతివ్రతల కథలను, వారి మహిమలను, పుణ్యం పురుషార్థం తెలిపే నీతి కథలను విన్న స్త్రీలు తామూ ఆ మార్గంలో పయనించి కీర్తి ప్రతిష్ఠలను సంపాదించాలనే ధ్యేయాన్ని ఏర్పరచుకుంటారు. జీవితంలో ఎదురయ్యే ఒడుదుడుకులను, కష్టనష్టాలను ఓర్పుతో భరించి అంతిమ విజయానికై నిరీక్షిస్తారు.

లోక వ్యవహారంలో ఉన్న స్త్రీ ధర్మాలను ఆచరించే స్త్రీలు సంఘంలో గౌరవం, సాటి స్త్రీలలో గౌరవం పొందడమేగాక స్త్రీ జాతి కంతటికీ గౌరవం కూర్చుతారు. అలాంటి స్త్రీ ధర్మాల ఆచరణ తరువాతి తరాలవారికి కూడా ఆదర్శనీయంగా ఉంటుంది. స్త్రీకి వాటివల్ల సహనం చేకూరుతుంది. మమతను పెంచుతుంది.

అందరికీపంచుతుంది. కుటుంబవ్యవస్థను, సామాజిక నేపథ్యాన్ని చక్కగా అవగాహన చేసుకొని సత్సంప్రదాయాన్ని తెగిపోకుండా కాపాడుతుంది.

అన్నమయ్య ఈ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనే తన శృంగార సంకీర్తనలలో స్త్రీ జాతికి ఉపయుక్తమయ్యే హితబోధలను బహుముఖాలుగా ప్రవేశపెట్టాడు. పాశ్చాత్య నాగరికతవల్ల విద్యా, సాంస్కృతిక, కాలపరిస్థితులవల్ల మన స్త్రీ జాతిలో కొంత వరకు వినయ సౌశీల్యాలు నానాటికి తగ్గిపోతున్నాయని చెప్పవచ్చు. ఈ సుగుణాలను పెంపొందింపజేసుకొని జీవితాన్ని సుఖవంతం, కీర్తివంతం చేసుకోవడానికి అన్నమయ్య చెప్పిన స్త్రీ హితోక్తులు స్త్రీ జాతికి ఉపయుక్తంకాగలవని ఆశించవచ్చు. అన్నమయ్య స్త్రీలకే కాకుండా పురుషులకు కూడా-'గుట్టుతో నుండనీవయ్య గుణవంతుడవు నీవు.'

'కోపముపనికిరాదు కొమ్మల యెడలను'వంటి అనేక రకాలైన నీతులను, ధర్మాలను తన శృంగార సంకీర్తనలద్వారా బోధించాడు. వీటిపై కూడ పరిశోధనచేసి వాటిని పురుష ప్రపంచానికి బోధించవలసిన అవసరం నేడు ఎంతైనావుంది. అన్నమయ్య దృష్టిలో స్త్రీ పురుషులిద్దరూ సమానులే. ఎవరూ ఎవరికి బానిస కాదని- 'పొలంతులు జీవులే పురుషులు జీవులే' అని ఎలుగెత్తి చాటాడు. ఆధునిక కాలంలో సమాజాన్ని సంస్కరించి మహిళాభ్యుదయానికి మూలకారకులైన కందుకూరి, గురజాడ, చిలకమర్తి వంటి మహానుభావులవలె అన్నమయ్య ఆనాడే అంతటి హేతువాద దృష్టితో స్త్రీకి పురుషునితో సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం కొనియాడదగిన విషయం.

ఈ స్త్రీ ధర్మాలను చదివిన పురుషులు స్త్రీ లే అన్నిటా తగ్గివుండాలని అన్నమయ్య చెప్పినట్లుగా భావించడం పొరబాటు. అవి పురుషులకు కూడ వర్తిస్తాయి. అన్నమయ్య శృంగార కీర్తనల్లో స్త్రీ అంటే ప్రకృతి. పురుషుడంటే పరమాత్మ. ప్రకృతిలో స్త్రీలు పురుషులు, సర్వజీవులు అందరూ ఉన్నారు. కాబట్టి ప్రకృతి అంతా పరమాత్మకు లోబడే ఉంటుందని, ఆ ప్రకృతి పరమాత్మను సేవించి తరించాలని అన్నమయ్య ఆశయం. ఈ ప్రకృతి పరమాత్మల అను సంధానంలో అన్నమయ్య వ్యక్తంచేసిన ధర్మాలే స్త్రీ ధర్మాలైనా పురుష ధర్మాలైనా. వీటిలో నేడు ఆచరించవలసిన, ఆచరించదగిన ధర్మాలను మనం గ్రహించవచ్చు.

## 5. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో వేషాలంకరణాలు

అన్నమాచార్య శృంగార సంకీర్తనలు 26, 27, 28, 30, 31-సంపుటల్లో కనిపించే వేషభూషణాలు, మైపూతలు, పువ్వులు, కేశాలంకరణ, తాంబూలం మొదలైన వాటికి సంబంధించిన పదజాలం క్రింద పొందుపరచడం జరిగింది. వీటివల్ల అన్నమయ్య నాటి ప్రజల వేషధారణ, సంస్కృతిని గుర్తించవచ్చు.

**5. 1. వేషాలంకరణాలు-వస్త్రాలు :-** స్త్రీ పురుషుల సహజ సౌందర్యాలకు వేషభూషణాలంకరణాలు వన్నె తెస్తాయి. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ పురుషులకు సంబంధించిన అనేక రకాలైన వేషభూషణాదులకు సంబంధించిన పదాలు కనిపిస్తాయి. అన్నమయ్య వాడిన పదాలను, సంకీర్తనల సంఖ్యను క్రింద పొందు పరచడం జరిగింది.

మెరుగు పెయ్యెద 27-196

నీలిచీర 27-514

వల్లెవాటు 27-424

పట్టుచీర 28-168

బంగారు పువ్వుల చీర పెయ్యెది 28-212

చెంగావి చీర 30-590

చాయ పట్టుపరుపు 37-421

**5. 2.** ఆభరణాలు :- స్త్రీకి వస్త్రధారణ తరువాతి ఆభరణాలు ప్రీతి పాత్రమైనవి. నగలు సాధారణంగా బంగారుతో చేయబడి ఉంటాయి. అందులో రత్నాలు, ముత్యాలు, కెంపులు, పచ్చలు, పగడలు, పొదుగబడి ఉంటాయి. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోను ఆనాటి స్త్రీ పురుషుల అభరణాలు చోటు చేసుకున్నాయి. వాటిని ఆయా సంకీర్తనల సంఖ్యలతో క్రింద పొందుపరచడం జరిగింది.

హారము = 28-598, 26-61, 28-212; 249.

లంకెలహారము = 27-239

ముంజేతి కంకణము = 28-398

కంకణము = 26-181; 28-9; 166, 181, 187, 212; 223; 511, 30-563; 31-47; 443.

పచ్చడము = 27-273

చంద్రాభరణపు సొమ్ములు = 27-415

చంద్రకావిదట్టి = 28-502

చంద్రాభరణాలు = 30-144

పచ్చిపగడపుదండ = 28-18

మాణిక్యపుభుజకీర్తులు = 28-212

సరుల ముత్యాలు = 27-415; 28-193; 212

మాసినముత్తెము = 28-189; 323

ముత్యాలసేస = 27-417; 28-301; 365

ముత్యాలరాసులు = 28-202

ముత్తెపుసరము = 28-18

బంగారు = 28-191

ముక్కర = 28-190; 30-563

సందెలు = 28-190

ఉంగరాలు = 28-212; 286; 503; 511

వజ్రాల బిళ్ళలు = 28-212

మినుకు కమ్మలు = 28-212

కమ్మలు = 28-217

కస్తూరిబొట్టు = 26-160; 27-196; 239; 28-18; 339; 30-131; 599

కస్తూరి నామము = 28-131; 30-149; 320

చుక్కబొట్టు = 28-168

కాటుక = 26–160, 235; 28–168, 503;
31–178

కుంకుమ = 26–49; 2J–239; 28–181, 223,
301; 30–212, 563, 591

తిలకము = 27–249.

**5. 3.** మైపూతలు :– అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో నాయికానాయకులు వస్త్రాభరణాలే గాకుండా మైపూతలకు సంబంధించిన గంధం, కస్తూరి మొదలైన పరిమళ ద్రవ్యాలు వాడినట్లు తెలుస్తుంది. అన్నమయ్య "గంధ" అనే పదానికి "గంధం", 'గందం' అనే రెండు రూపాలు వాడినట్లు వారి ప్రయోగాల వల్ల తెలుస్తుంది. వాటిని క్రింద పేర్కొనడం జరిగింది.

చల్లని గందము = 27–424

గందము = 26–7, 61, 420, 537;
27–409, 415;
28–168, 191, 199;
28–200, 229, 301, 476
30–157; 31–170, 335, 403, 467;
26–321

చందనము = 31–4

గందాక్షతలు = 27–417; 28–96;

గంధాక్షతలు = 30–145

గందపు వసంతము = ?6–49

కస్తూరి 26–7; 28–163, 187, 191, 200, 335
476; 30–147, 563

పన్నీరు = 26–49, 213; 28–171; 217, 266, 365,
31–4, 467

పన్నీటిసోనలు = 26–7

సారపు పన్నీరు = 27–424

కప్పురాలు = 26–7, 17, 28–193

కప్పురము = 26–61; 27–211; 418; 23–199, 210,
234; 287, 502; 30–212, 239; 31-467
26–321; 28–187
27–114;
27-417

కప్పురపు ధూళి = 31–100

కప్పుర వసంతము = 26–49; 31–4

జవ్వాది వసంతము = 26–49

జవాది = 28–200, 210

లత్తుక = 28–200

మలయజము = 26–213

మృగమదము = 26–213

**5. 4. పువ్వులు :–** స్త్రీ వేష భూషణాలంకరణలో పూలకు సముచితస్థానం ఉంది. అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో నాయికా నాయకులు ధరించిన - ప్రస్తావించిన పువ్వులను క్రింద పేర్కొనడం జరిగింది.

మొల్లవిరులు = 28–310

సంపెంగలు = 26–213

కలువదండ = 37-418

జాజిదండ = 30-236

దవనము = 30-236

పువ్వులసేస = 28-387

తామర పువ్వు = 30-236

## 5. 5. కేశాలంకరణలు :–

స్త్రీ అలంకరణలో వెంట్రుకలకు సముచితస్థానం ఉంది. అన్నమయ్య కేశ సంబంధమైన స్త్రీల కొప్పు, తురుము, నీలాలు ముంగురులు మొదలైన పదాలను ప్రయోగించాడు. ఆనాటి ఆచారంలో ఉన్న కొప్పుకు సంబంధించిన పర్యాయపదాలను అన్నమయ్య శృంగార సంకీర్తనలనుంచి ఉదహరించడం జరిగింది.

కొప్పు = 26-30. 160; 27-75, 114. 211, 424; 27-415; 28-83, 167, 163, 174, 181, 183, 190, 200, 218, 234, 246, 266, 344, 355, 511; 30-131 157, 339, 361, 599; 31-4, 14. 29, 48, 200 170, 465.

వీడిన కొప్పు నీలాలు = 27-346

జారు కొప్పు = 28-195- 204, 249

వీడిన తురుము = 30-591

తురుము = 26-61; 28-476, 229

నిలువు తురుము = 28-232

నిలువు కొప్పు = 30-149

పెద్ద కొప్పు = 28-211, 212

ఉన్నత కొప్పు = 28-301

ముంగురులు = 28-212, 248

మూరడంత కొప్పు = 28-205

జడ = 28-177

## 5. 6. అద్దము :-

వస్త్రాలు. వేషభూషణాలు, అలంకరణ మొదలైనవి సరిగా అమరినవా లేదా అని తెలుసుకోడానికి మేనుకు మైపూతలు పూసుకోవడానికి, తమ ప్రతిబింబాన్ని చూసుకోవడానికి అద్దం తప్పనిసరి. అన్నమయ్య తన సంకీర్తనల్లో వాడిన అద్దాల రకాలను క్రింద పేర్కొనడం జరిగింది.

అద్దము = 26-17

నిలువుటద్దము = 26-7; 28-334; 37-346

తిరుటద్దాలు = 30-144

## తాంబూల విశేషాలు :-

అన్నమయ్య తాంబూలం అనే పదానికి విడెము, తమ్ములము, ఆకుమడుపు మొదలైన పర్యాయ పదాలను వాడినట్లు తెలుస్తుంది. స్త్రీ పురుష ప్రణయ శృంగార జీవితంలో తాంబూలానికి అగ్రస్థానం ఉంది. అన్ని శుభకార్యాలలో తాంబూలం ఉపయోగించడం మన సంప్రదాయం.

ప్రస్తుత అంశంలో నాయిక సరసంతో నాయకుని లేదా ప్రియుని లేదా భర్తను మెప్పించడానికి తన అణకువ, ఇష్టత, కూరిమిని తెల్పడానికి ఆకుమట్టి అందివ్వడం కనిపిస్తుంది. ప్రియుని లేదా నాయకుని ప్రసన్నం చేసుకోవడానికి తనకు తానుగా గానీ, చెలికత్తె సూచనల మేరకుగాని విడెమివ్వడం సంకీర్తనల్లో కనిపిస్తుంది. అలాగే నాయకుని రసికతకు తాంబూలం ప్రతీకగా కనిపిస్తుంది.

క్రింద ఆయా సంకీర్తనల్లో అన్నమయ్య ప్రయోగించిన తాంబూలానికి సంబంధించిన పదాలను ఇవ్వడం జరిగింది.

విడెము = 26–30, 109, 213, 214, 420, 546, 27–19 273; 28–96–; 117, 157, 174, 181, 183, 211, 234, 476; 30–157' 276; 31–66, 201, 335, 450, 463

ఆకుమడుపు = 26-335, 463; 28-181, 339

ఆకుచుట్టిఇచ్చు = 38-398

పుక్కిటదమ్ములము = 26-277

పుక్కిటవిడెము = 28-365

కప్పురవిడెము = 27-345, 424, 28-189; 30-149

తమ్ములము = 27-311; 28-168, 246, 286; 30-559; 31-354, 403

మదరాగముల విడెము = 30-145

# అనుబంధం - 1

ఈ అనుబంధంలో వేషభూషణాలంకరణలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన సంకీర్తనలను పొందుపరచడం జరిగింది.

## వేషాలంకరణ :

### శ్రీరాగం

అంగనకు విరహమే సింగారమాయ
చెంగటనీవేయిది చిత్తగించవయ్యా ॥పల్లవి॥

కలికినిమునుఁవలఁచిగన్నుల లోతోఁగరఁగి
జలజలఁజెమరించి జలకమాడె
బలుతమకాన నీకుఁ బక్కన నెదురువచ్చి
నిలువునఁగొప్పు వీడినీలిచీరగప్పెను ॥అంగ॥

సుదతినిన్నుఁజూచి సోయగపు సిగ్గులను
పొదలి చెక్కులదాఁకా బూసె గంధము
మదన మంత్రములైన మాటల మర్మము సోఁకి
ముదురుఁబులకలను ముత్యాలు గట్టెను ॥అంగ॥

గక్కనఁగాఁగిట నిన్నుఁగలసి యీ మానిని
చొక్కి చంద్రాభరణపు సొమ్ములు పెట్టె
అక్కున శ్రీవేంకటేశ అలమేలుమంగనీకు
దక్కిసరసములను తేఁటబాలు వోసెను ॥అంగ॥

[27-415]

## బౌళి

ఘనుడఁనీ వలననే కాంత కష్టాఁగాక ఇది
అనువుగాని చోటనంటునా గుణము ॥పల్లవి॥

అంకెలనీ మోవికెంపులటు చూచి చెలియకు
కింకలఁగనుఁగొనల కెంపులెక్కెను
పంకజము లేవ్వారు పచ్చిచిగురేవ్వారు
అంకెలనొక్కటొక్కటి కంటునాగుణము ॥ఘనుఁ॥

జాఱుఁజెమటల మెయిసరుల ముత్యాలుచూచి
చీఱుముత్యాలులోలికికె నీ చెలిచెక్కుల
తీఱుటద్దాలేవ్వారు తీగెసోగయేవ్వారు
ఆఱడినొక్కటొకటి కంటునా గుణము ॥ఘను॥

కదుఁజంద్రాభరణాలు కరముఁలఁజూచి నీకు
పదఁతి కుచాల చంద్రాభరణాలంటె
బడియుఁదూండ్లేవ్వారు పఁడికుంఢలేవ్వారు
అదరి శ్రీవేంకటేశ అంటు నాగుణము ॥ఘను॥

[30-144]

## బౌళి

ఆడనుండే లాగవే గాలాడవద్దు
యీడనే నీకాఁగిలి నాకిప్పుడేయిమ్మా ॥పల్లవి॥

చెలిగట్టిన చెంగావి చీరకొంగు గానవచ్చె
మలనీనీ పచ్చడము మాటునను

నెలఁత నీ వద్దలేదని నిజము నెరచేవు
తెలిసెనా పానుపు మీఁదికి నీవు రమ్మా ||ఆడ||

తరుణిసొమ్ముల కాంతితళుకున మెరచీని
సతినీ నిలువు మేని సందుసందుల
అరుదై యెవ్వతెదాఁచనని వాడఁబరచేవు
పరగనిప్పుడే నా పక్కకు రమ్మా ||ఆడ||

వనిత తనువు తింతవాసనలు పొలసీని
నినుపుఁజెమటగారే నీ చెక్కులను
మెనసితి వేంకటేశ నేనల మేల్మంగ
నొనరనాకెనుఁజూపెనొద్దికతో రమ్మా ||ఆడ||

[30-590]

## ఆభరణాలు

### బౌళి

ఇప్పుడునుఁగల్ల నిజమేరుపడదిది మాకు
కొప్పు పువ్వులు రాలెఁగొసరు పైననఁగా ||పల్లవి||

కాంత నీ వెన్నుదుటి కమ్మఁగస్తురి బొట్టు
పంతమునఁజేలుఁలనిటు భ్రమ ఇంచెనే
కంతు సమరము గెల్చి కడసారె బగదీర
ఇంత నెత్తురున బొట్టిడు కొనినగతిని ||ఇప్పు||

పడతి నీ పురముపై పచ్చి పగడపు దండ
బడిబడినే మమ్మునిటు భ్రమ ఇంచెనే

కఠవేని చలిగాలిఁగలని లోపల గాల్చి
వెడఁబేగుంజంధ్యములు వేసితివోయనఁగ ॥ఇప్పు॥

చెలియనీ మెయిఁబోడ చెపటముత్తేవు సరము
పలుమారు మమ్ము నిటు భ్రమయించెనే
వలచి శ్రీ వేంకటేశ్వరుఁగూడి చందురుని
బలిగొనుచు వెన్నెలలు పైఁగురిసితనఁగా ॥ఇప్పు॥

[28-18]

## ఆందోళి

పలవడ్డించు కొనేవుయిమ్మెకోరాదా
చెలుదిగనక నీతో మేలమాడీఁజెలియ ॥పల్లవి॥

ముంగురులఁగుచ్చిన ముత్యాలు గదలఁగా
బంగారు పువ్వుల చీరపయ్యెద జార
కంకంకణ మనుచును కంకణా లొరయఁగాను
వుంగరాల వేళ్ల నీ వొడివట్టీఁజెలియ ॥పల॥

పెనుఁగొప్పు పై వజ్రాల బిల్లలు మెరవఁగాను
మిసుకుఁగమ్మల కాంతి మించఁగాను
పెనగొన్న హారములు బెరసి వుయ్యాల లూగ
మునుకొని పలుమారు మొక్కీనీకుఁజెలియ ॥పల॥

పొలుపైన మాణికపు బుజకీర్తులు వెలయ
చలువాఁడి చన్నులు మోము కెగర

అలమేలు మంగ పతియైన శ్రీ వేంకటేశ్వర
కలయు మనుచు నిన్నుఁ గాఁగిలించీఁ జెలియ ॥ఏల॥

[8-212]

## వరాళి

ఏమిసేసితివో కాని ఇంతిని నీవు
చేముట్టక పువ్వుల చెండున వేసిని ॥పల్లవి॥

ముక్కరగదలఁగాను ముసిముసి నవ్వునవ్వి
చెక్కు-చేతితో చెలిసిగ్గువడీని
చుక్కబొట్టు వెట్టిన కస్తూరి బేంట్లురాలఁగా
చక్కని నిన్ను బొమ్మల జంకించీని ॥ఏమి॥

మించుల మొగపు తీగె, మెఱువఁగా మళ్లిచూచి
అంచె నిన్నుఁగని శిరసటు వంచీని
కంచపు మోవి తేనె కడునుట్టి పడఁగాను
పెంచి వలపుల నీతో బీరములాడీని ॥ఏమి॥

కంకణాలు గల్లనఁగా గక్కనఁబాదాలొత్తి
పొంతముగాఁగూడి గొబ్బున మెచ్చీని
అంకెల శ్రీ వేంకటేశ అలమేలుమంగయాకె
కుంకుమ చెమట లెల్లాఁగురిసీఁ పైసి ॥ఏమి॥

[30-563]

మైపూతలు :

## సామంతం

నీరువట్టుగొన్న వేళనేమి మందవునా
కూరిమి మమ్మెద్దరిసిఁగూరుచకే చెలులు ||పల్లవి||

నెలఁతచెక్కులే నాకు నిలువుటద్దములు
అలరుల తావివ్రాఁప్పల లాలవట్టాలు
సెలవులనగవులే చేతికిచ్చే కప్పురాలు
చలిమందు లింకనన్నిఁజాలునే నాకు ||నీరు||

వనితమాటలేనాకు వలరాచమంత్రాలు
నినుపుఁజెమటలే పన్నీటిసోనలు
ఘనమైన పరసాలేగంధపుఁగస్తూరిపూఁత
యెనలేని వుపచారాలివియే నాకు ||నీరు||

సతితోడి పానుపే చంద్రకాంతపువేది
యితవుగఁగూడిఁచితి రిందరూమమ్ము
రతుల శ్రీవేంకటాద్రిరాయఁడనేనిదివో
మితిమీఁరనూఁచకురే మేలాయఁబనులు ||నీరు||

[26-7]

## సాళంగం

సరిచేసు లవియివి సరిసరియే
తరుణి చెలువములు దైవారినట్లు ||పల్లవి||

కాంత కాటుకలకును మాఘలకును
శాంతపునవ్వులు సరిసరియే

వింతగఁగస్తూరి వీణెలలోపల
కాంతులగఁప్పురముగలసిన యట్లు ॥సరి॥

ముదిత చంద్రిక మోవికిఁ దెల్లని-
చదురుదంతములు సరిసరియే
కదిసినసంధ్యాకాలములోపల
వుదయచంద్రరుచివొలికినయట్లు ॥సరి॥

చెలికుచములకు వేంకటపతి-
చలువకాఁగిలిది సరిసరియే
మెలుపగుఁగొండలమీఁదట నల్లని-
బలువగు మేఘముపైకొన్నట్లు ॥సరి॥

[30-147]

## దేశాళం

అప్పుడుపరాకైపుఁడెనది యెఱుఁగవునీవు
ఇప్పుడాగనుఁగొని యేమనునో ఇఁకను ॥పల్లవి॥

కప్పురపు వసంతము కలికినీపై నాడగా
డప్పిదేరె నడ్డ-డిబడలికవాసె
కొప్పుముడుచుకో ఇఁకఁగొనగొంగు చెరువుకో
చొపలాపెగంటెను నూడువట్టీ నిన్నును ॥అప॥

గక్కన నీవురాఁగా నే తాంతప్పన్నీరు చల్లఁగా
చెక్కు-చెమటెల్లా జారెనేదలుదేరె
చక్క-దిద్దుకో-ామము చందనమలఁదుకో
వెక్కసాలిపెల్లఁగంటె వెంగెమాడినిన్ను ॥అప॥

దగ్గఁ నీవు కూచుండేతరి పూవుల సేఁగా
కగ్గిన యలత దేరె కాఁకలుమానె
యెగ్గులేక వేంకటేశ నన్ను నేలితివి
సిగ్గరి చూపెగంటేను చిమ్మి రేఁచీ నిన్నును ॥అప్ప॥

[31-4]

## శ్రీ రాగం

ఏమని విన్నవించేము యెందాఁకా నీతోను
కామిని సుద్దులు చెప్పఁగతలాయ నీకును ॥పల్లవి॥

చప్పరములోననుండి సారెసారె నుస్సురంటా
కప్పురముతే డగుఁగాంతలను
ముప్పిరినంతటిలోన ముంగిట వచ్చినిలిచి
రెప్పలు వేశచూచు వొప్పగు నీరాకకు ॥ఏమ॥

గందముపూసుకొని కడునుడు కెత్తేనంటా
అందుకొనఁబన్నిరు అప్పుడప్పుడే
విందుగాఁగ మోవి తేనె వెసనీకు మీఁదెత్తుక
చెంది ప్రియాలు చెప్పింపు చెలుల నీవద్దకి ॥ఏమ॥

పరగఁబర మీఁద పైకొనఁగా నిన్నుఁగూడె
సిరులు మీరఁగనిట్టె వేంకటేశ
సరసపు మాటలలో సన్నలు సేసిసేసి
పెర రేఁచుఁదముకము పెనంగుచు నీకు ॥ఏమ॥

[31-467]

## కేశాలంకరణ:

### సామంతం

సతి విధము నేర్పు వెద చల్లినటు లాయ
యితవు లిటమీఁది మేలెట్టు రాఁగలదో ॥పల్లవి॥

కనుచూపు పతిమీఁద కాయంబు చెలిమీఁద
మనసు కోర్కులమీఁద మగువకిపుడు
తన కొప్పె చట పీడె తలపువ్వు లెటురాలె
వినివినదు మనమాఁట వెసనెంత వలపో ॥సతి॥

నిట్టూర్పు తనువుపై నెరిఁజెక్కు చేతిపై
గుట్టు చన్నుల పయినె కొమ్మ కిపుడు
పట్టిన విడియమేడ బలుపరాకిది యేడ
తట్టినా నెఱంగదిదె తమక మెట్టిదియో ॥సతి॥

సిగ్గు దన పయసులో చిఱునవ్వు సెలవిలో
నిగ్గు రతి కళలలో నెలఁత కిపుడు
అగ్గలపు శ్రీ వేంకటాధిపతిఁగూడుమరి
యెగ్గు లెంచదు యీపె యెటువంటి గుణమో ॥సతి॥

[26-30]

### కన్నడగౌళ

ఎదురు చూచీనీకు నెప్పుడు వత్తువో నంటా
పదివేల గ విన్నపములు సేసితిమి ॥పల్లవి॥

చేరఁజేసి కన్నులఁజెలినిన్నుఁజూచెను
కోరి నీకు వలచి ఇక్కువనున్నది

నేరుపుతోఁగానుకగా నిమ్మపంపంపెనిదె
నేరు సేయక రావయ్య వేఁదికపకును ‖ఎదు‖

కొండలంతలేసి పెనుగుబ్బలు నీకు విందాఁవెత్తె
నిండు మన పెల్లాను నీకైఁజెట్టె
దండిగానే పొద్దూను తపము సేసీ నీకు
మెండుకొన్న కరుణతో మేలుఁదేఁజూడవయ్యా ‖ఎదు‖

ముంచి మూరెఁడంత కొప్పువంచినీకు మొక్కెను
అంచెలఁజెప్పరాని ప్రియముచెప్పెను
కొంచెకలమేలుమంగఁగూడితి శ్రీవెంకటేశ
యెంచక మన్నించవయ్య ఇట్టెకలకాలము ‖ఎదు‖

[28-205]

తాఁబూలం

## ముఖారి

నిచ్చఁబండుగలు సేసీనేఁత ఇదివో నేఁడు
తచ్చనపులక పూవు దండలతోను ‖పల్లవి‖

కన్నులపండుగసే సెఁగాఁత నిన్నుఁగనుఁగొని
సన్న పునుఁజెమట జలకాలతో
నిన్నసైన తరితీపువిందుల కజ్జాయముతో
కన్నలె (వె?)ల్లనీనవ్వుల కప్పురాలతోను ‖నిచ్చ‖

వీనులపండుగ సేసె వెలఁది నీ పేరువిని
ఆనకపుఁగూరిమిగంధాక్షతలతో
కానుకైన మదరాగముల విడేలతో
సేసల సిగ్గుల వింత చిలుపాలతోను ‖నిచ్చ‖

కాఁగిట పండుగ సేసె కామినీకూటముల
వాఁగేటివూర్పుల మోఁతవాద్యాలతో
రాఁగిన శ్రీ వేంకటేశరతుల భోగములతో
సాగిన సరసముల సంతసాలతోను ॥నిచ్చ॥

[30-145]

# అనుబంధం 2

## అన్నమయ్య స్త్రీ ధర్మాల సంకీర్తనలు అకారాది పట్టిక

| సంకీర్తన | రాగము | సంఖ్య |
|---|---|---|
| అందు కేమిదోసమా | వరాళి | 27-64 |
| అటుగానబలిమి | దేవగాంధారి | 30-259 |
| అన్నిటాజాణపు | దేవగాంధారి | 28-330 |
| ఆలిగితినానీతో | రామక్రియ | 26-214 |
| ఆఁటదానికిచ్చకమే | హిజ్జిజి | 30-578 |
| ఆయ తేరా | సామంతం | 26-277 |
| ఇంచుకంతసిబ్బితి | సాళంగం | 31-326 |
| ఇంతకంటె వేడుక | ముఖారి | 26-431 |
| ఇందాఁకఁబొంలితివి | శ్రీరాగం | 28-157 |
| ఇందాఁకా రాఁడంట | రామక్రియ | 31-38 |
| ఇక్కువైన | దేసాళం | 28-208 |
| ఇట్టుండవద్దాపటకి | మాళవిగౌళ | 30-541 |

| | | |
|---|---|---|
| ఇతరకాంతలుచూచి | కన్నడగౌళ | 28-476 |
| ఇతి నేనెరపవలె | పాడి | 30-542 |
| ఇదియెంతగర్వియని | దేశాక్షి | 28-229 |
| ఇదివో మావోళ్ళ | ఆహిరి | 26-456 |
| ఇన్నిటా నేర్పరి | సాళంగనాట | 30-319 |
| ఈతఁడెట్టుండినా | ఆహిరినాట | 31-41 |
| ఈపాటిఉపచారమిది | దేసాళం | 26-443 |
| ఊరకున్న వారితోడ | దేసాళం | 27-161 |
| ఎంతకుసఁతీకాక | రీతిగౌళ | 27-319 |
| ఎంతగబ్బితనమే | శంకరాభరణం | 30-79 |
| ఎంతనన్నుఁబోగడేవు | సావేరి | 31-117 |
| ఎంతపనికెంతపని | ముఖారి | 26-431 |
| ఎంతైనా నెక్కినవాని | శుద్ధవసంతం | 27-406 |
| ఎందాఁకా | ఆహిరి | 27-345 |
| ఎటువంటిదానివే | మాళి | 31-298 |
| ఎన్ని జాణతనాలాడే | సాళంగం | 28-314 |
| ఏ చేఁతకే చేఁత | సామంతం | 28-37 |
| ఏఁటికిఅనుమానం | శ్రీరాగం | 27-66 |
| ఏఁటికిఈఁటుదానికి | ఛా (ఛా?) యానాట | 27-213 |
| ఏఁటి మాఁటలాడీనె | పాడి | 27-106 |

| | | |
|---|---|---|
| ఏఁటిమాఁటలాడేవు | లలిత | 27-238 |
| ఏమి వేగిరము | భైరవి | 27-240 |
| ఏలతోఁగీనేలఁహీఁగీ | సామంతం | 26-408 |
| ఏలలోఁ నేవే | బౌళి | 28-409 |
| ఏలేయిందరిలోనా | నాదరామక్రియ | 31-340 |
| ఒక్క మొగనాఁడ్లకు | కాంబోడి | 31-439 |
| ఓహో అ దేశశుద్ధి | దేసాళం | 31-427 |
| ఓ నేమంచిదానవు | సామంతం | 30-484 |
| కందుగుందునందరికిఁ | ముఖారి | 28-97 |
| కందువనప్పటినుండి | సింధురామక్రియ | 28-384 |
| కటకటామామాఁట | భైరవి | 26-18 |
| కలగూరవలపేమి | పాడి | 31-226 |
| కాకసేయఁదగవా | శ్రీరాగం | 26-92 |
| కానీవయ్యా | రామక్రియ | 28-318 |
| కొమ్మలకునిట్టివోజ | గౌళ | 30-288 |
| కోపగించిపతినేల | గుజ్జరి | 31-28 |
| కోపమింతలోనైతే | శ్రీరాగం | 28-76 |
| చెలినీవు మొదలనే | బౌళి | 28-249 |
| చెలియరో | కన్నడగౌళ | 28-290 |
| చెలులముముందుగానే | కాంబోడి | 28-411 |

| | | |
|---|---|---|
| తగనైనపనులివి | నాదరామక్రియ | 28-251 |
| తనువుఁదనువుఁసోఁకె | పాడి | 30-585 |
| తరుణినీతో వీఁడు | వరాళి | 27-71 |
| తానెరఁగఁడా యీతగవు | దేవగాంధారి | 30-383 |
| నన్నేలయనపెట్టేవు | బౌళి | 26-591 |
| నావిన్నపము | ఆహిరినాట | 30-338 |
| నిన్నరానికోపము | పాడి | 26-549 |
| నిన్ను నీవెఱఁగలేవు | నామవరాళి | 28-195 |
| నిలువుల మేడలో | శ్రీరాగం | 26_321 |
| నీ పతి బక్తి గలఁడు | సౌరాష్ట్రం | 31-152 |
| నీవు మన్నించఁగా | ధన్నాసి | 26-109 |
| నీవే నేరుతువమ్మ | గౌళ | 27-234 |
| నేరుపరి వాదువే | గుండక్రియ | 27-104 |
| ప్రాణ నాయకుఁడు | శ్రీరాగం | 28-41 |
| ప్రియములు చెప్పఁగాను | ముఖారి | 30-528 |
| పురుష విరహమిదె | కేదార గౌళ | 31-197 |
| మంచి తనములు సేసి | దేసాళి | 27-233 |
| మంచి తనముఁసేయఁగ | కాంబోది | 27-418 |
| మగవానితో బలిమి | ముఖారి | 28-511 |

| | | |
|---|---|---|
| మగువ యెంతటిదైన | రామక్రియ | 30-449 |
| మగువరో యీగతిని | బౌళి రామక్రియ | 31-167 |
| మట్టుతోనే సొలయవే | ముఖారి | 30-328 |
| మట్టు మీరి మెలఁగితే | సామంతం | 30-469 |
| మానఁగదే ఇంతట | గుండక్రియ | 26-434 |
| మానవే మానవే | కాంబోది | 28-115 |
| మానవే యెక్కడి సుద్ది | దేసాళం | 27-402 |
| మాపు దాఁకా | శుద్ధ వసంతం | 26-499 |
| మాముందర నీవేల | పూర్వగౌళ | 28-198 |
| మీఁటితివి గదవమ్మా | సాళంగనాట | 27-260 |
| మెఱుఁగుఁజెక్కుల | దేసాళం | 26-463 |
| మొక్కవే యీతనికి | లలిత | 27-309 |
| రమణుఁడు దానైనా | సామంతం | 30-127 |
| వద్దు వద్దమ్మా యింతవాడు | రామక్రియ | 27-228 |
| వలెనా ఆతనితో వాదులు | శ్రీరాగం | 26-370 |
| విచ్చి చెప్పరాదు వింతలు | రీతి గౌళ | 27-103 |
| వేగిరించి చూచితేను | ఆహిరి | 30-276 |
| సతి యిట్టిదైతే | హిజ్జిజి | 28-524 |

# ఉపయుక్త గ్రంథ సూచిక


| గ్రంథ కర్త | గ్రంథ నామం |
|---|---|
| 1. డా॥ ఆనందమూర్తి-వేటూరి | తాళ్ళపాక కవుల కృతులు<br>వివిధ సాహితీ ప్రక్రియలు<br>ప్రథమ ముద్రణ 1994<br>శ్రీమతి వి. చంద్రకళ<br>'శ్రీనివాస్' 6/2 R. T. New<br>విజయనగర్ కాలనీ<br>హైదరాబాదు-28 |
| 2. డా॥ ఆనందమూర్తి-వేటూరి | తాళ్ళపాక కవుల పదకవితలు<br>భాషా ప్రయోగ విశేషాలు<br>1976 శ్రీమతి వి. చంద్రకళ<br>'శ్రీనివాస్' 6/2 R. T. New<br>విజయనగర్ కాలనీ<br>హైదరాబాదు-28, |
| 3. డా॥ నరసింహారెడ్డి-పాపిరెడ్డి | తెలుగు సామెతలు-జనజీవనం<br>ప్రథమ ముద్రణ 1983<br>శ్రీమతి పి. ప్రభావతమ్మ<br>శ్రీనివాసమురళి పబ్లికేషన్స్<br>యస్. వి. నగర్<br>తిరుపతి-517 502. |
| 4. గోపాలకృష్ణ-రెంటాల | సుభాషిత రత్నావళి<br>ముద్రణ 1980 |

కప్పగంతుల మురళీకృష్ణ
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరం వీధి
విజవాడ–2.

5. రామసుబ్బశర్మ-గౌరిపెద్ది పరిష్కర్త) శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటం–26
తిరుమలతిరుపతి దేవస్థానముల
ప్రచురణ–1979
తిరుపతి.

6. రామసుబ్బ శర్మ-గౌరి పెద్ది శృంగార సంకీర్తనలు అన్న
మాచార్య విరచితములు
సంపుటం - 27
తిరుమల తిరుపతి దేవస్థానములు
ప్రచురణ 1979
తిరుపతి.

7. రామసుబ్బశర్మ-గౌరిపెద్ది (పరిష్కర్త) శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటం - 28
తిరుమల తిరుపతి దేవస్థానంల
ప్రచురణ 1980
తిరుపతి

8. ామసుబ్బశర్మ-గౌరిపెద్ది (పరిష్కర్త) శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు

సంపుటం - 30
తిరుమల తిరుపతి దేవస్థానముల
ప్రచురణ - 1983
తిరుపతి

9. రామసుబ్బశర్మ గౌరిపెద్ది (పరిష్కర్త) శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటం - 31
తిరుమల తిరుపతి దేవస్థానముల
ప్రచురణ - 1984
తిరుపతి.

10. డా॥ లీలావతమ్మ - పొన్నా
అన్నమయ్య సంకీర్తనల్లో
జానపద గేయ ఫణితులు
ప్రథమ ముద్రణ 1986
డా॥ పొన్నా లీలావతమ్మ
పానకం గ్రామం
తిరుచానూరు (వయా)
చంద్రగిరి తాలూకా
చిత్తూరు జిల్లా - 517 503

11. డా॥ విజయలక్ష్మి - మూలె
జానపద గేయగాథల్లో స్త్రీ
ప్రథమ ముద్రణ 1983
డా॥ ఎం. విజయలక్ష్మి
తిమ్మాజిప్ప - 516 309
యర్రగుంట్ల (వయా)
కడప జిల్లా - 656 309

| | |
| --- | --- |
| 12. డా॥ విద్యావతి అద్దేపల్లి | తాళ్ళపాక కవుల సాహిత్య సేవ ప్రథమ ముద్రణ 1979<br>అద్దేపల్లి లక్ష్మణస్వామి<br>రిటైర్డ్ హెడ్ మాస్టర్<br>ఈడేపల్లి, మచిలీపట్నం. |
| 13. వీరభద్రశాస్త్రి - కల్లూరి | త్యాగరాజ కీర్తనలు<br>(ప్రథమ సంపుటం)<br>ప్రథమ ముద్రణ 1975<br>కల్లూరి వీరభద్రశాస్త్రి<br>3-10-19 గౌతమి నగర్,<br>కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా |
| 14. వెంకటేశ్వరరావు అట్లూరి | ఆలు మగలు తెలుగు విశ్వ విద్యాలయ ప్రచురణ 1988<br>తెలుగు విశ్వవిద్యాలయం<br>కళాభవన్, సైఫాబాద్,<br>హైదరాబాదు-4. |

—o—

# సవరణ పట్టిక

| ఒప్పు | పుట | ఒప్పు | పుట |
|---|---|---|---|
| సాంఘికంగా | 1 | ఆది | 21 |
| నాయిక | 1 | భ్రమయింపరాదా | 22 |
| విశేషాలు | 2 | చనువు | 24 |
| అనుసయించాలి | 2 | ఆనుకూల్యత | 24 |
| నరసింగరాయలు | 4 | పీందు | 24 |
| భగవత్పరంగా | 5 | చెలికత్తె | 25 |
| అన్నమయ్య | 6 | అతనికి | 28 |
| వృద్ధులకు | 7 | ఆహిరి | 30 |
| స్థితి | 13 | పున్నాపు | 31 |
| గుణాలు | 14 | చిక్కిన | 31 |
| పోయినప్పుడు | 14 | మర్మాన్ని | 31 |
| చావు | 14 | ఎందుకు ? | 33 |
| సిద్ధ | 14 | యేడ | 33 |
| సాంఘిక ఆచారాలు | 15 | పాల | 33 |
| పాటించే | 15 | సరుసనుండి | 33 |
| ఆధార | 16 | నోడ | 33 |
| మొకము | 16 | గాంగిలించవే | 33 |
| లోపలకు | 18 | నవ్వు | 33 |
| నింతేకాని | 19 | యిచ్చక | 35 |
| తప్పు | 19 | వ్రాతిగము | 36 |
| వాళ్లనే | 19 | పన్నీరడిగి | 36 |
| విసిరితే | 20 | దెచ్చెనని | 36 |

| ఒప్పు | పుట | ఒప్పు | పుట |
|---|---|---|---|
| జెలి | 36 | నీవలె | 44 |
| మసలు | 36 | కపురులు | 44 |
| ఎందుకు ? | 37 | చూపరాదు | 44 |
| కుండేది | 38 | ఉత్తమురాలికి | 45 |
| డానవు | 39 | ఆతఁడు | 45 |
| సతమై | 39 | బోధ | 45 |
| నుండానవు | 39 | ఈతఁడెట్టుండఁ నా | 46 |
| చనువు | 40 | కాతరించి | 46 |
| చనవిచ్చి | 41 | లాలా | 46 |
| సరసమాడగ | 41 | వుండి | 46 |
| వేంక దేశ | 41 | యెట్టు | 47 |
| లిట్టె | 41 | ఈతఁడే | 47 |
| రాలికి | 41 | ఈతని | 47 |
| తోంది | 42 | 340 | 48 |
| చనవరి | 43 | నిన్ను | 48 |
| నాకొక్కక్క | 43 | విందు | 48 |
| కరఁగును | 43 | పెట్టు | 48 |
| కోపానికి | 43 | పతితో | 48 |
| సూటికత్తె | 44 | ఆమె | 48 |
| చెప్పుట | 44 | పతి | 49 |
| నాథుని | 44 | నవ్వ | 49 |
| నెలఁతలకు | 44 | వుంటి | 50 |
| ప్రకారం | 44 | అలి | 50 |
| వలె | 44 | అలి | 50 |

| ఒప్పు | పుట | ఒప్పు | పుట |
|---|---|---|---|
| నీవు | 51 | సోబాన | 57 |
| ఎఱఁగవు | 51 | పతిపైన | 58 |
| సరసము | 51 | చేసేదాన | 58 |
| లోను | 52 | నీవు | 58 |
| తెలుసు | 52 | పుంటే | 58 |
| చలమరి | 52 | ఎఱఁగను | 58 |
| తనవింత | 53 | బెనఁగ | 59 |
| పొగడ | 53 | ముగ్ధ | 59 |
| సంకీర్తన | 53 | నీవు | 59 |
| నీకెట్లుండినా | 54 | మానినీ | 60 |
| వాసి | 55 | అలమేలు | 60 |
| పెల్లున | 55 | దుప్పటి | 62 |
| దాననా | 55 | ఆ(స్త్రీ) | 63 |
| నిన్నింతతో | 55 | మెలగాలని | 63 |
| చెప్ప | 55 | వంచ | 64 |
| పదరేటి | 56 | యెరవు | 64 |
| కొంటా | 56 | పెట్టడం | 64 |
| నేను | 56 | 28 | 64 |
| వని | 57 | నీవు | 65 |
| చెప్పావు | 57 | పని | 65 |
| రామక్రియ | 57 | దోసమా | 66 |
| కడు | 57 | గల | 66 |
| ఆపె | 57 | కొమరి | 66 |
| జకీయ | 57 | చొక్కుదురు | 66 |

| ఒప్పు | పుట | ఒప్పు | పుట |
|---|---|---|---|
| వడేవే | 66 | డప్పి | 72 |
| ఇయ్యవే | 66 | నీవేల | 72 |
| కొంటారు | 66 | పట్టుకొని | 72 |
| నీడగా | 66 | అతనికి | 72 |
| ఆడితేను | '67 | తావు | 73 |
| యెరవులు | 67 | చిత్తములో | 73 |
| తనివోని | 67 | నిన్నాక | 73 |
| ననుపుల | 67 | ఁబోరుగున | 73 |
| అనుమానపమెందులకు | 67 | వేంకటేశుఁడటు | 73 |
| నిలుచు | 67 | అలుఁక | 74 |
| కూడివుంటే | 97 | తనం | 75 |
| చనువు | 67 | యెన్నాళ్ళయినా | 75 |
| ఆనగవులే | 68 | కలికి | 75 |
| రమణుని | 68 | బసగీ | 75 |
| తనివోని | 68 | నాలికత్తైన | 75 |
| క్రోడె | 68 | ముగ్ధ | 76 |
| గుళ్ళు | 68 | చూచి | 77 |
| నాథుని | 69 | నవ్వు | 77 |
| వచ్చు | 69 | 328 | 77 |
| చెనఁగేవు | 70 | పువ్విళ్ళూర | 78 |
| పెదవులనే | 70 | వలల | 79 |
| నెరుల | 71 | వేంకటేశ్వరుఁడు | 79 |
| కాని | 71 | బిగియ | 80 |
| మాత్రానికి | 71 | యిపుడు | 80 |
| మెదురెమర | 72 | పంతాలకు | 80 |

| ఒప్పు | పుట | ఒప్పు | పుట |
|---|---|---|---|
| విలువు | 80 | వివరణ | 95 |
| ఉండలేనిది | 80 | అలమేలు | 96 |
| ఎందుకు ? | 80 | అతని | 96 |
| ధర్మాలను | 81 | సంగతే | 97 |
| మెలఁగేది | 81 | తమ్మ | 99 |
| గాని | 81 | నిచ్చళమే | 101 |
| జోడైన | 81 | మగుడ | 102 |
| చూపు | 82 | 484 | 102 |
| వేంకటేశ్వరు | 82 | ఏలే | 103 |
| శ్రీ వేంకటేశ్వరు | 83 | సొలస | 104 |
| సంతోసము | 84 | ఎది | 104 |
| ఆకేతో | 85 | మగనికి | 105 |
| మీాఁక | 85 | క్రప | 105 |
| 27-223 | 86 | ఆకల | 105 |
| దేసాళం | 87 | ఏకాంతం | 105 |
| అచ్చపు | 87 | (అనవసరం) | 107 |
| విచ్చన్నవిడి | 87 | చెలికత్తె | 107 |
| వుండే | 88 | అధీనం | 107 |
| నవ్వ | 89 | మాత్సర్యం | 107 |
| చొప్పెఅఁగ | 89 | వీటితో | 107 |
| నన్నేలెను | 90 | యేరీతి | 107 |
| ప్రాయమే | 90 | వుండనుండ | 108 |
| బాధపెట్ట | 93 | స్థాణువు | 108 |
| ఆనందాన | 94 | దేసాళం | 108 |
| అనురాగం | 95 | ఉంటాడు | 109 |
| నాయకుని | 95 | ఆపె | 110 |
| తాపాలు | 95 | స్థలం | 110 |